# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499
GST No:-37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 172 | శుక్రవారం 20-06-2025 | పేజీలు : 12 | వెల-3







## సందిగ్ధంలో ‘స్థానికం’

- స్థానిక సంస్థల ఎన్నికలపై స్పష్టత ఇవ్వని ప్రభుత్వం
- నెలాఖరులోగా నోటిఫికేషనంటూ మంత్రి పొంగులేటి ప్రకటన
- టీపీసీసీ చీఫ్ కౌంటర్‌తో అయోమయం
- ఎన్నికలకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తిచేసిన యంత్రాంగం
-బీసీ రిజర్వేషన్లు తేల్చాకే వెళ్లాలంటూ నిరసనలు



## ఏజెన్సీ.. జల్లెడ !

దేశవ్యాప్తంగా కగార్ ఆపరేషన్
వరుస ఎన్‌కౌంటర్లతో జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తం
కుక్కునూరు, వేలేరుపాడు, పోలవరం ప్రాంతాల్లో కూంబింగ్
పోలవరం ప్రాజెక్టు పరీవాహక ప్రాంతాల్లో గట్టి భద్రత



## నగరానికి చేరుకున్న గవర్నర్








## అభివృద్ధి వికేంద్రీకరణే లక్ష్యం

**వెనుకబడ్డ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే అదనపు ప్రోత్సాహకాలు**
**స్థానికులకే ఉద్యోగ అవకాశాలు దక్కాలి**
**ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు**
**28,546 కోట్ల పెట్టుబడులకు ఆమోదం**

రాష్ట్రమంతా సమానంగా అభివ ృద్ధి వికేంద్రీకరణే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ఆ దిశగా పారిశ్రామికాభివ ృద్ధిని సాధించేలా క ృషి చేయాలని అధికారులకు సూచించారు. వెలగపూడి సచివాలయంలో గురువారం ఆయన అధ్యక్షతన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశం జరిగింది. రూ. 28,546 కోట్ల విలువైన పెట్టుబడులకు సంబంధించిన ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. వీటితో 30,270 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఈ సందరరేగా ముఖ్యమంత్రి అధికారులకు

## కక్ష లేదు.. శిక్ష తప్పదు

**ప్రజలు మమ్మల్ని ఎన్నుకుంది ఎవరినో బొక్కలో వేసేందుకు కాదు**
**కానీ చట్టాన్ని ఉల్లంఘిస్తే వదిలిపెట్టం:లోకేశ్**
**జగన్‌ను జైలుకు పంపాలనుకుంటే చంద్రబాబుకు 2 నిమిషాల పని: లోకేశ్**

టీడీపీ కూటమి ప్రభుత్వానికి ఎవరిపైనా కక్ష సాధించాలనే ఉద్దేశం లేదని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖల మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. సాక్ష్యాధారాలు లభిస్తే ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదని.. తప్పు చేసి ఉంటే జగన్ అయినా.. ఎవరైనా జైలుకు వెళ్తారని తేల్చిచెప్పారు. తమకు హైకమాండ్ లేదని.. తమ ప్రభుత్వంలో అంతిమ నిర?యం తమ బాస్ చంద్రబాబుదేనని స్పష్టం చేశారు. గురువారం ఢిల్లీలో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠి‘గా మాట్లాడారు. ‘కక్ష సాధించాలంటే జగన్‌ను జైలుకు పంపడం చంద్రబాబుకు రెండు నిమిషాల పని. ఎవరిపైనా కక్ష సాధించే ఉద్దేశం తనకు లేదని ఆయనే చెప్పారు’ అని గుర్తుచేశారు. తాము చట్టపరమైన ప్రక్రియనే అనుసరిస్తామని చెప్పారు. జగన్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవడానికి తమకు ఎవ రి అనుమతీ అవసరం లేదన్నారు. చట్టాన్ని అమలు చేసేందుకు అనుమతులు అవసరమా అని ప్రశ్నించారు. మద్యం కేసును ప్రారంభించినప్పుడు కూడా రకరకాల ఆరోపణలు వచ్చాయని,

# ఏజెన్సీ.. జల్లెడ !

కగార్ ఆపరేషన్ దేశం మొత్తం నిర్వహిస్తున్నారు. 2026 నాటికి దేశంలో మావోయిస్టులను పూర్తి గా నిర్మూలించాలనే ?ధ్యేయంతోనే కగార్ ఆప రేషన్ కొనసాగిస్తున్నారు. దీనిలో భాగంగా అటవీ ప్రాంతాల్లో పోలీసు బలగాలు స్పెషల్ పార్టీ పోలీసులు, గ్రేహౌండ్స్ దళాలు విస్త ృ తంగా దేశం మొత్తం మీద కూంబింగ్ నిర్వహి స్తున్నారు. మన రాష్ట్రానికి సరిహద్దుగా ఉన్న చత్తీస్‌ఘడ్, ఒడిశా, తెలంగాణలలోని అటవీ ప్రాంతాలు సరిహద్దుగా ఉన్నాయి. ఈ ప్రాంతా ల్లో ఇటీవల ఎన్‌కౌంటర్‌లు చోటు చేసుకున్న నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమ త్తమైంది. ఎస్పీ కేపీఎస్ కిశోర్ పర్యవేక్షణలో కుక్కునూరు, వేలేరుపాడు, పోలవరం మండ లాల్లో కొద్దిరోజులుగా కూంబింగ్ నిర్వహిస్తు న్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జరుపుతు న్న ద ృష్ట్యా ఆ ప్రాంతానికి రక్షణ కల్పించే దిశ గా గోదావరికి ఇరువైపులా ప్రత్యేక కూంబింగ్ దళాలు తనిఖీలు నిర్వహిస్తూ గట్టి భద్రత కల్పిస్తున్నారు. గిరిజన గ్రామాల్లో ప్రతి ఇంటిని సోదా చేస్తున్నారు. కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చారా, ఎక్కడైనా తారస పడ్డారా అంటూ ఆరా తీస్తున్నారు. అటవీ ప్రాంతానికి వెళ్లి వచ్చే పశువుల కాపరుల నుంచి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. గ్రామాల్లో ఏ ఇంట్లోనైనా తమ సరిపడే ఆహారమే కాకుండా అదనంగా ఆహారాన్ని తయారు చేస్తున్నారా.. అన్న కోణం లోను ఆరా తీస్తున్నారు. పొలాలకు, అటవీ ప్రాంతానికి వెళ్లేవారిని క్షుణ?ంగా తనిఖీలు చేస్తు న్నారు. ఇంకోవైపు డ్రోన్లతో పరిశీలన జరుపుతు న్నారు. స్పెషల్ పార్టీ పోలీసులు, యాంటీ నక్సల్స్ స్క్వాడ్, ఆర్మ్‌డు రిజర్వు విభాగాలు, బాంబు డిస్పోజల్ స్క్వాడ్‌లు, స్నిపర్ డాగ్స్ (పేలుడు పదార్థాలను పసిగట్టే పోలీసు జాగి లాలు)లతో ఏజెన్సీ ప్రాంతంలో ముమ్మరంగా తనిఖీలు జరుపుతూనే ఉన్నారు. అల్లూరు సీతా రామరాజు జిల్లా మారేడుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కింటుకూరు అటవీ ప్రాంతంలో ఈనెల 18న జరిగిన ఎన్‌కౌంటర్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు, ఏవోబీ కార్యదర్శి గాజర్ల రవి అలియాస్ ఉదయ్, ఏవోబీ కమిటీ సీనియర్ సభ్యురాలు రావి వెంకటగిరి చైతన్య అలియాస్ అరుణ, మరో నక్సలైట్ మంజు ఎన్‌కౌంటర్ అయ్యారు. ఈ నేప?థ్యంలో గోదావరికి ఇటువైపు ఏలూరు జిల్లా ఉండడంతో షెల్టర్ జోన్‌గా ఈ జిల్లాకు మావోయిస్టులు వచ్చే అవకాశం ఉన్న ద ృష్ట్యా పోలవరం అటవీ ప్రాంతంలో పూర్తిస్థాయిలో తనిఖీలు చేపట్టారు. పోల రం పరివాహక ప్రాంతాల్లో లాంచీలను తనిఖీలు చేస్తున్నారు. లాంచీల్లో ప్రయాణిస్తున్న వారి వివరాలను తెలుసుకుని వారి గుర్తింపు కార్డులను పరిశీలిస్తున్నారు. మొత్తం మీద కగార్ ఆపరేషన్‌తో కొనసాగుతున్న ఎన్ కౌంటర్ల వల్ల జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తి అప్రమత్తమైంది. జిల్లాలో గతంలో నక్సల్స్, మావోయిస్టుల కదలికలు ఉండగా ఎన్‌కౌంటర్లు కూడా జరిగాయి. 1998 నవంబరులో ఏలూరు పెద్ద రైల్వే స్టేషన్‌లో రాత్రి 11 గంటల ప్రాంతంలో విజయవాడ నుంచి రాయగఢ్ వెళ్లే పాసింజర్ రైలు నుంచి ఇద్దరు మావో యిస్టులు దిగుతుండగా వారి చేతిలో ఉన్న టిఫిన్ బాక్స్ బాంబు పేలి ఒక ప్రయాణి కుడు మరణించగా నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులకు చిక్కిన ఇద్దరు మావోయిస్టులను విచారించి దెందులూరు మండలం కొవ్వలిలో, భీమడోలు మండలం గుండుగొలనులో వారు స్థావరాలు ఏర్పాటు చేసుకున్నట్లు గుర్తించారు. భారీగా ఆయు ధాలను, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. 2000, మార్చి 17న జలతారు వాగువద్ద జిల్లాలో మొట్ట మొదటి ఎన్‌కౌంటర్ జరిగింది. జిల్లాలో ఎనిమిది ఎన్‌కౌంటర్లు చోటు చేసుకున్నా యి. మావోయిస్టు కీలకనాయకుడైన టెక్ మధు తణుకు సమీపంలోని పైడిపర్రులో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని ట్రాన్స్‌పోర్టు ఆఫీస్ అనే పేరిట ఏకంగా గ్రేనేడ్స్, రాకెట్ లాంచర్ల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి అక్కడ వాటిని తయారు చేసి ట్రాన్స్‌పోర్టు పేరుతో మావోయిస్టులకు రవాణా చేసి అందించేవాడు. వరంగల్ పోలీసులకు అక్కడ చిక్కిన మావోయిస్టు ద్వారా మధు స్థావరాన్ని గుర్తించి పైడిపర్రులో దాడి చేసి ఉమ్మడి రాష్ట్రంలోనే సంచలనం కలిగించేలా ఆయుధాలను స్వాధీనం చేసుకుని మధును అరెస్టు చేశారు.

**ఏజెన్సీ మండలాల్లో కూంబింగ్** మారేడుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఎన్‌కౌంటర్ నేపథ్యంలో గోదావరి పరీవాహక ప్రాంతాలతో పాటు పోలవరం, వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో కూంబింగ్ నిర్వహి స్తున్నాం. డ్రోన్లతో తనిఖీలు చేస్తున్నాం. పోలవరం ప్రాజెక్టు ప్రాంతాల్లోను తనిఖీలు కొనసాగిస్తున్నాం. జిల్లా ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సి పనిలేదు

# సందిగ్ధంలో 'స్థానికం'

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహణపై సందిగ్ధ పరిస్థితులు నెలకొన్నాయి. కొంతకాలంగా తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తారంటూ జోరుగా ప్రచారం జరుగు తుండగా, ఈ విషయమై ప్రభుత్వం ఇంకా ఎలాంటి స్పష్టత ఇవ్వడం లేదు. ఈ నెలాఖరులోగా పరిషత్ ఎన్నికల నోటిఫి కేషన్ ఉంటుందని ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటనతో ఆశావహుల్లో ఉత్సాహం నిండింది. అయితే కోర్టులో ఉన్న అంశాన్ని తనకు సంబంధం లేని శాఖపై ప్రకటన ఎలా చేస్తారంటూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ మంత్రితి పొంగులేటి ప్రకటనపై కౌంటర్ ఇవ్వడంతో ఎన్నికల నిర్వహణ సందిగ్ధంలో పడింది. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతం ప్రకటిస్తూ చట్టబద్ధత కోసం కేంద్రానికి పంపింది. దీంతో బీసీ రిజర్వేషన్లు తేలాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలంటూ కొద్ది రోజులుగా నిరసన కార్యక్రమాలు ఊపందుకున్నాయి. దీంతో అసలు స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో తెలియక ఆశావహులు అయోమయానికి గురవుతున్నారు. రాష్ట్రంలో చివరిసారిగా 2019లో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగగా, 2024 ఫిబ్రవరి 1వ తేదీన సర్పంచ్‌ల పదవీకాలం ముగియగా, ఎంపీటీసీ, ఎంపీపీల పదవీకాలం జూలై 3న ముగిసింది. అలాగే జడ్పీటీసీలు, జిల్లా పరిషత్ చైర్మన్ల పదవీకాలం అదే సంవత్సరం జూలై 4న ముగిసింది. ఆగస్టులో మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్ల పదవీకాలం ముగియడంతో అప్పటి నుంచి ప్రభుత్వం స్థానికసంస్థల్లో ప్రత్యేకాధికారులను నియమించింది. రాష్ట్రంలో ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగిసి సంవత్సరం కావస్తున్నందున స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రభుత్వానికి అనివార్యంగా మారింది.

**పూర్తయిన ఏర్పాట్లు...** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా జిల్లా అధికార యంత్రాంగం పూర్తి సన్నద్ధతో ఉంది. ఆ దిశగా అవసరమైన ఏర్పాట్లను అధికారులు ఇప్పటికే పూర్తి చేశారు. జిల్లావ్యాప్తంగా ఓటరు జాబితాను కూడా సిద్ధం చేశారు. జిల్లాలో 16 మండలాలు ఉండగా, 306 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 16 జడ్పీటీసీ, 16 ఎంపీపీ స్థానాలు ఉన్నాయి. జిల్లాలో మొత్తం 130 ఎంపీటీసీ స్థానాలు ఉండగా మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్‌లో మూడు స్థానాలు విలీనం అయ్యాయి. దీంతో ఎంపీటీసీల సంఖ్య 127కు తగ్గింది. అయితే భీమారం, భీమిని మండలాల్లో ఒక్కొక్క స్థానం కొత్తగా పెరగడంతో ప్రస్తుతం ఎంపీటీసీల సంఖ్య 129కి చేరింది. అలాగే జిల్లాలోని గ్రామాల్లో మొత్తం 3,76,852 మంది ఓటర్లు ఉన్నారు. జిల్లాలో 2,680 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, రిటర్నింగ్ అధికారుల నియామకం కూడా పూర్తయింది. ఎన్నికల కోసం 4,620 మంది పోలింగ్ సిబ్బందిని నియమించగా, వారందరికీ అవసరమైన శిక్షణ కార్యక్రమం కూడా ముగిసింది.

– **రిజర్వేషన్ల టెన్షన్..** ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్, మునిసిపల్ చైర్మన్ పదవులపై ఆశతో ఉన్న నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రకటన కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. బీఆర్ఎస్ హయాంలో తీసుకొచ్చిన 2019 ప్రత్యేక చట్టం ప్రకారం అప్పటి నుంచి పదేళ్ల వరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు ఉండబోదు. అయితే రాష్ట్రంలో 2023లో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పాత చట్టానికి సవరణలు చేసింది. ప్రతీ ఐదేళ్లకోసారి రిజర్వేషన్లలో మార్పులు ఉంటాయని ప్రకటించింది. దీంతో 2019లో ఎన్నికైన ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్‌తోపాటు గ్రామాలు, మున్సిపాలిటీల్లో వార్డు సభ్యుల రిజర్వేషన్లు యథాతథంగా ఉంటాయనే భావనలో ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రకటనతో వారంతా అయోమయానికి గురవుతున్నారు. ప్రస్తుతం రిజర్వే షన్లలో మార్పులు జరిగే అవకాశాలు ఉండటంతో ఆశావ హుల్లో అందోళన నెలకొంది. మరోవైపు రేవంత్ సర్కారు బీసీలకు ప్రకటించిన ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన తరువాతనే ఎన్నికలకు వెళ్లాలనే డిమాండ్లు తెరపైకి వస్తున్నాయి. ఈ విషయమై బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు కూడా చేపడుతున్నారు. దీంతో ప్రభుత్వం కూడా బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇచ్చిన తరువాతనే ఎన్నికలకు వెళ్లాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

# అభివృద్ధి వికేంద్రీకరణే లక్ష్యం

పలు సూచనలు చేశారు. వెనుకబడ్డ ప్రాంతాల్లో పరిశ్రమలు పెడితే అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వాలని ఆదేశించారు. యువత నైపుణ్యాభివ ృద్ధే ప్రధానాంశంగా కార్యాచరణను సిద్ధం చేయాలన్నారు. అభివ ృద్ధికి చోదకాలుగా పర్యాటకం, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మారతాయని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో స్థాపించబోయే, స్థాపించిన పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి, ఉద్యోగావకాశాల వివరాలతో కూడిన ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రజలతో పాటు ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. 'రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు అన్ని ప్రాంతాల్లోనూ సమానంగా విస్తరించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. భూములు తీసుకున్న సంస్థలు గడువులోపే కార్యకలాపాలు చేపట్టేలా పర్యవేక్షణ జరగాలి. పర్యాటకం, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయి. తీరప్రాంతాల్లో లగ్జరీ బోట్ క్రూయిజ్ షిప్‌లను ఆపరేట్ చేసేలా సంబంధిత సంస్థలతో టూరిజం శాఖ సంప్రదింపులు జరపాలి. ఆతిథ్యరంగంలో ఒప్పందం చేసుకున్న సంస్థలు త్వరగా నిర్మాణాలు పూర్తిచేసేలా చూడాలి. పారిశ్రామిక పార్కులకు మౌలిక వసతులు కల్పించేలా చర్యలు చేపట్టాలి. ఇకపై ప్రతినెలా రెండు ఎస్ఐపీబీ సమావేశాలు జరగాలి. ఏడాదికి 25 సమావేశాలు జరిగేలా ప్రణాళిక సిద్ధం చేయాలి" అని అధికారులకు స్పష్టం చేశారు. కాగా, ఇప్పటి వరకూ జరిగిన ఏడు ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ. 5,34,684 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. దీని వల్ల 4,73,969 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి.

# కక్ష లేదు.. శిక్ష తప్పదు

డబ్బులు తీసుకున్నామని అన్నారని.. వంశీపై చర్యలు తీసుకోలేదని కూడా అన్నారని, కానీ చట్ట ప్రక్రియలు ఎక్కడా ఆగలేదని తెలిపారు. తమ లీగల్ టీమ్ బలంగా ఉన్నదని, ఒకట్రెండు సందరాల్లో తప్ప నేరం చేసినవారెవరూ బెయిల్ మీద బయటకు రావడం లేదని గుర్తు చేశారు.

అందరినీ అరెస్టు చేయాలనే అతి అంచనాలు సరికాదన్నారు. ప్రజలు తమను ఎన్నుకుంది ఎవరో ఒకరిని బొక్కలో వేయడానికి కాదని.. పరిపాలించడానికి, సంక్షేమం, అభివ ృద్ధి చేయడానికే ఎన్నుకున్నారని చెప్పారు. అదే సమయంలో చట్టాన్ని ఎవరు ఉల్లంఘించినా వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. రెచ్చగొట్టే విధంగా కొంతమంది ప్రవర్తించారని, శాంతి భద్రతలను చేతుల్లోకి తీసుకున్నారని, వారిని వదిలిపెట్టబోమన్నది తన ఎన్నికల వాగ్దానమని చెప్పారు. 'జగన్మోహన్‌రెడ్డిని జైల్లో పెడతామని మేమేమైనా వాగ్దానం చేశామా? మేనిఫెస్టోలో పెట్టామా.. సూపర్ సిక్స్ వాగ్దానాల్లో చెప్పామా? మమ్మల్ని రప్పా రప్పా నరుకుతామన్న ప్రగలాలేకు విలువ లేదు. జగన్ చేసిన నేరాలను మేం విస్మరించలేదు. అంత మాత్రాన ఆయన చుట్టూ తిరగాల్సిన పని లేదు. ప్రభుత్వానికి వేరే ప్రాధాన్యాలు లేవా' అని ప్రశ్నించారు. కేసీఆర్ తమ ఫోన్లు ట్యాప్ చేయించారన్న వార్తలపై స్పందిస్తూ.. దానిపై అధ్యయనం చేయాల్సి ఉందన్నారు. "మద్యం కేసుతో పాటు మరిన్ని అక్రమాలపై కేసులు ఉంటాయి. లిక్కర్ కేసులో త్వరలో చార్జిషీటు వేస్తారు. జనం మరణించారన్నది ప్రధాన ఆరోపణ. మనీలాండరింగ్ నేరాలు కూడా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వంపై మేం ఒత్తిడి చేయాల్సిన అవసరం లేదు." అని తెలిపారు. కేవలం ఏడాది పాలనలోనే ఎన్నో సాధించామని, పెట్టుబడులు పెంచడం ద్వారా సంపదను స ృష్టించే పథంలో ప్రవేశించామన్నారు. పాఠశాలల్లో ఏపీ సాధించిన విజయంపై తనతో రెండ్రోజులు చర్చిస్తానని కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చెప్పారని తెలిపారు. బటన్ నొక్కకుండానే రూ.వేల కోట్ల సొమ్ము ప్రజలకు విడుదల చేశామని, అయినా తమకు పాలాభిషేకాలు అవసరం లేదన్నారు. కార్యకర్తలు పార్టీ నాయకత్వంపై నిరుత్సాహంతో ఉన్నారన్నది సరికాదని చెప్పారు. మొదటి నుంచీ కార్యకర్తలకు, ఉద్యోగుల బదిలీలకు సంబంధం లేదని, టీచర్ల బదిలీల్లో కూడా రాజకీయ ప్రమేయం ఉండదని లోకేశ్ తెలిపారు.

# నగరానికి చేరుకున్న గవర్నర్

రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ మూడు రోజుల పర్యటన నిమిత్తం గురువారం రాత్రి నగరానికి చేరుకున్నారు. ఆయనకు ఎయిర్‌పోర్టులో మేయర్ పీలా శ్రీనివాసరావు, కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్, ఇతర అధికారులు స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి గవర్నర్ నోవాటెల్ హొటల్‌కు చేరుకుని బస చేశారు. శుక్రవారం సాయంత్రం హొటల్ నుంచి ఐఎన్ఎస్ డేగా (నేవీ ఎయిర్ స్టేషన్)కు వెళ్లి ప్రధానమంత్రికి స్వాగతం పలుకుతారు. ఆ తరువాత తిరిగి హొటల్‌కు చేరుకుంటారు. 21వ తేదీ ఉదయం ఆర్కే బీచ్‌కు చేరుకుని ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబునాయుడు, ఇతర ప్రముఖులతో కలిసి అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొంటారు. ఉదయం 11.30 గంటలకు ఐఎన్ఎస్ డేగాకు వెళ్లి 11.50 గంటలకు ప్రధానికి వీడ్కోలు పలుకుతారు. తిరిగి హొటల్‌కు చేరుకుని ఆ మరుసటిరోజు అంటే ఆదివారం ఉదయం 7.55 గంటలకు ఎయిర్‌పోర్టుకు చేరుకుని 8.25 గంటలకు విమానంలో విజయవాడ వెళతారు.

# 4 రోజులు.. రూ.6,405 కోట్లు!

## 62.47 లక్షల మంది రైతులకు నగదు బదిలీ పూర్తి

## శరవేగంగా రైతుభరోసా చెల్లింపులు

రైతువేదికల ప్రారంభోత్సవం సందరరేగా ప్రకటించినమేరకు రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా రైతు భరోసా చెల్లింపులు చేస్తోంది. 9 రోజుల్లో రూ.9,000 కోట్లు జమచేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చినమేరకు ఆర్థిక శాఖ వాయువేగంతో రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తోంది. నాలుగు రోజుల్లోనే 62.47 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,405 కోట్లు జమచేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. గురువారం నాటికి ఐదెకరాల వరకు భూములున్న రైతులకు రైతుభరోసా పంపిణీ చేశారు. కోటిన్నర ఎకరాలకు ఎకరానికి రూ.6 వేల చొప్పున చెల్లించేందుకు రూ.9 వేల కోట్ల నిధులు అవసరం. జూన్‌లో రైతుభరోసా కోసం ప్రభుత్వం నిధుల సమీకరణ మొదలుపెట్టింది. రిజర్వుబ్యాంకు నుంచి కొంత అప్పుతోపాటు ఇతరత్రా ఆదాయ వనరుల ద్వారా నిధులు సమకూర్చుకుంది. ఈనెల 16నఆచార్య జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయంలో నిర్వహించిన రైతునేస్తం కార్యక్రమ వేదిక నుంచి వానాకాలం రైతుభరోసా చెల్లింపు ప్రక్రియను ప్రారంభించారు. తొలి రోజు రెండెకరాల వరకు, రెండో రోజు మూడెకరాల వరకు, మూడో రోజు నాలుగెకరాల వరకు, నాలుగో రోజు ఐదెకరాల వరకున్న రైతులకు రైతుభరోసా చెల్లింపులు పూర్తిచేశారు. ఇప్పటివరకు 62.47 లక్షల మంది రైతులకు రూ.6,405 కోట్లు చెల్లించినట్లు వ్యవసాయశాఖ గురువారం వెల్లడించింది. రాష్ట్రంలో కోటిన్నర ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా... కోటి ఎకరాల పైచిలుకు విస్తీరా?నికి చెల్లింపులు పూర్తయ్యాయి. మరో 50 లక్షల ఎకరాలకు ఐదారు రోజుల్లో చెల్లింపుల ప్రక్రియ పూర్తయ్యే అవకాశాలున్నాయి. ప్రభుత్వం ఈసారి ఎలాంటి పరిమితులు విధించడంలేదు. సాగు భూముల జాబితాలోని మొత్తం విస్తీరా?నికి రైతుభరోసా చెల్లించాలని ప్రభుత్వం నిర?యించారు. అదునుచూసి ప్రభుత్వం పెట్టుబడి సాయం అందిస్తుండటంతో రైతులు హర్షం వ్యక్తంచేస్తున్నట్లు వ్యవసాయశాఖ తెలిపింది. రికార్డుస్థాయిలో రైతుల ఖాతాల్లో నిధులు జమచేస్తున్నట్లు పేర్కొంది. కాగా ఎలాం టి పరిమితులు విధించకుండా రైతులందరికి రైతుభరోసా చెల్లిస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ పెట్టుబడి సాయాన్ని రైతులు వానాకాలం పంటల సాగు ఖర్చులకు వినియోగించుకోవాలని సూచించారు.

## నేడు, రేపు పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు సెలవు

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్ర, శనివారాలు జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు సెలవు ప్రకటించారు. చివరకు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని కేంద్రీయ విద్యాలయాలకు కూడా ఈ ఆదేశాలు వర్తిస్తాయని అధికారులు పేర్కొన్నట్టు డీఈవో ప్రేమ్‌కుమార్, ఇంటర్‌బోర్డు ఆర్ఐవో మురళీధర్ వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఆదేశాలు ఉల్లంఘించి పాఠశాలలు, కళాశాలలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు.

## 5 లక్షల మంది సమీకరణ 9,995 వాహనాలు,75 పార్కింగ్ కేంద్రాలు

బీచ్ రోడ్డుతో పాటు నగరంలో వేర్వేరు ప్రాంతాల్లో శనివారం నిర్వహిస్తున్న 'యోగాంధ్ర'కు ఐదు లక్షల మందిని సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకోసం 9,995 వాహనాలు సమకూర్చారు. ఆర్టీసీ బస్సులతో పాటు విద్యా సంస్థలు, పారిశ్రామిక సంస్థలు, టూర్స్ అండ్ ట్రావెల్స్ బస్సులను తీసుకున్నారు. వీటిని నియోజకవర్గాలు, గ్రామాలు, వార్డుల వారీగా కేటాయించారు. ఇవన్నీ శుక్రవారం రాత్రి నిర్దేశిత ప్రాంతాలకు చేరిపోతాయి. అక్కడి నుంచి ఉదయం మూడు గంటల నుంచే ప్రారంభమై 5.30 గంటలలోపు బీచ్‌రోడ్డులో నిర్దేశించిన పార్కింగ్ కేంద్రాలకు చేరుతాయి. వీటి కోసం 75 పార్కింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశారు.

# జూన్ 21న ఘనంగా అంతర్జాతీయ యోగా డే

**రెండు గిన్నీస్ బుక్ రికార్డులు , మొత్తం 22 ప్రపంచ రికార్డుల సాధన లక్ష్యంగా యోగాంధ్ర**

**విశాఖ వేదికగా ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకూ ఏర్పాట్లు**

**ప్రధాని మోదీ హాజరు కానున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఎం చంద్రబాబు పిలుపు**

**రౌడీయిజం , హింస ప్రేరేపించేలా జగన్ పరామర్శ యాత్రలు**

**కొట్టండి, చంపండి, వార్ డిక్లేర్ అంటూ చేసే హింసా నినాదాన్ని సమాజం అంగీకరించదు**

**సినిమాలో డైలాగ్ చెబితే తప్పులేదంటున్న వాళ్లు సినిమాల్లో చంపినట్టు నిజజీవితంలోనూ చంపేస్తారా**


**గోదావరి జలాలను రెండు తెలుగు రాష్ట్రాలూ కలిసి వాడుకుందాం**

**సముద్రంలో కలిసే నీళ్ల వాడకంపై వివాదం ఎందుకు**

**రెండు తెలుగు రాష్ట్రాలూ నెంబర్ వన్ గా ఉండాలన్నదే నా లక్ష్యం**

**మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

అమరావతిచీఫ్ బ్యూరో, జూన్ 19 పల్లె వెలుగు విశాఖ వేదికగా ఈ నెల 21 తేదీన జరిగే అంతర్జాతీయ యోగా డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించు కుందామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రెండు గిన్నీస్ రికార్డులు, మొత్తం 22 ప్రపంచ రికార్డుల సాధన లక్ష్యంగా యోగా డే కార్యక్రమాన్ని తలపెట్టామని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ హాజరు కానున్న ఈ కార్యక్రమాన్ని ప్రపంచం గుర్తించుకునేలా నిర్వహించనున్నట్టు స్పష్టం చేశారు. సచివాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో యోగా డే కార్యక్రమానికి సంబంధించిన వివరాలు తెలియచేశారు. 25 వేల మంది గిరిజన విద్యార్థులు 108 నిముషాల పాటు సూర్య నమస్కారాలు చేస్తారని తెలిపారు. ఎక్కువ మంది ఒకే చోట చేయడం తో పాటు ఎక్కువ మంది ఒకే సారి సూర్య నమస్కారాలు చేసి రెండు గిన్నీస్ రికార్డులను సాధించడమే లక్ష్యం గా కార్యక్రమం జరుగుతుందన్నారు. విశాఖ లోని రామక ృషా? బీచ్ నుంచి భోగాపురం వరకూ 26 కిలోమీటర్ల మేర విస్త ృత ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. . మే 21 తేదీ నుంచి జూన్ 21 వరకూ నెల పాటు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించాం. పర్యాటక ప్రాంతాలు, ఇతర ముఖ్యమైన ప్రాంతాలతో పాటు గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ 15 వేల పైచిలుకు యోగా పోటీలు నిర్వహించాం . ఈ కార్యక్రమం నిర్వహణకు 5451 మంది మాస్టర్ ట్రైనర్లు వచ్చారు. నెల రోజుల పాటు నిర్వహించిన వేర్వేరు యోగా కార్యక్రమాలకు సంబంధించి 1,05,58,299 మందికి సర్టిఫికేట్లు కూడా జారీ అయ్యాయి. యోగాలో పాల్గొనే వారందరికీ ఆధార్ తో అనుసంధానించి ప్రతీ ఒక్కరికి క్యూ ఆర్ కోడ్ జారీ చేశాం. యోగా చేసేందుకు వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా వాహనాలు కూడా ఏర్పాటు చేస్తున్నాం. యోగా కార్యక్రమం ప్రణాళికా ప్రకారం నిర్వహించేందుకు ఒక్కో కంపార్ట్ మెంట్ కు వెయ్యి మంది చొప్పున ఉండేలా 326 కంపార్ట్ మెంట్ లు సిద్ధం చేశాం. యోగా డే లో పాల్గొనే వారందరికీ 3.32 లక్షల టీ షర్టు లు , 5 లక్షల యోగా మ్యాట్ లు సిద్ధం చేశాం. అలాగే ఉదయం పూట కార్యక్రమం జరుగుతున్న రీత్యా టాయిలెట్ల కు కూడా ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు జరిగాయి. యోగా ఫర్ ఒన్ ఎర్త్ ఒన్ హెల్త్ అనే థీమ్ తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. 9 తరగతి నుంచి విద్యార్థులకు యోగా సిలబస్ చేర్చేలా కార్యాచరణ చేస్తాం. పాఠశాలల్లో వారానికి ఒకటీ రెండు సార్లు యోగా తరగతులు ఉండేలా ఆలోచన చేస్తున్నాం. యోగా డీమ్డ్ యూనివర్సిటీ ఏర్పాటుపైనా ఆలోచన చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. జూన్ 21 తేదీ ఉదయం 6.30 గంటల నుంచి 8 గంటల వరకూ యోగా డే కార్యక్రమం జరుగుతుందని సీఎం వివరించారు. రౌడీయిజం, హింసను ప్రేరేపించేలా జగన్ యాత్రలు సినిమాల్లో మనుషుల్ని చంపారని నిజ జీవితంలోనూ చంపేస్తారా –జగన్ కు ఇదేం మానసికస్థితి రప్పా రప్పా నరకటం అనే పదాన్ని సినిమాల్లో డైలాగులుగా చెబుతున్న జగన్.. సినిమాల్లో మనుషుల్ని చంపారని నిజ జీవితంలోనూ చంపేస్తారా అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. జగన్ కు ఇలాంటి మానసిక స్థితి ఏమిటని అన్నారు. " రాష్ట్రంలో రౌడీయిజం, హింసను ప్రేరేపించేలా జగన్ పరామర్శ యాత్రలు చేస్తున్నారు. పోలీసులు ఇచ్చిన పర్యటన అనుమతులన్నీ జగన్ ఉల్లంఘించారు. ఇరుకు సందుల్లో సమావేశాలు నిర్వహించారు. తొక్కిసలాట జరిగింది. హింసను ప్రోత్సహించి పోలీసులపై నిందలు మోపారు. కొట్టండి, చంపండి అంటూ ప్లకార్డుల ప్రదర్శనతో ఆనందిస్తున్నారు. దేశంలోని ఏ రాజకీయనాయకుడికి, రాజకీయ పార్టీకి ఈ తరహా పోకడలు లేవు. సమాజంలో ఇలాంటి పోకడలు చాలా ప్రమాదకరం. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్ లు, రౌడీలకు విగ్రహాలు పెడుతున్నారు. భవిష్యత్తును




తీర్చిదిద్దే నాయకుడి గురించి ఆలోచించాలి. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అరాచకాలపై చర్యలు తీసుకుంటాం. తాను చేసిందే చట్టం అంటే ఎలా కుదురుతుంది?. తప్పుడు పనులతో అతలాకుతలం చేస్తామంటే సరికాదు. రాజకీయం ముసుగులో రౌడీయిజం చేస్తే వదిలిపెట్టను. ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తికి ఇప్పుడు పరామర్శ చేస్తారా? కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందే వైసీపీ హయాంలోనే నాగమల్లేశ్వరరావు చనిపోయాడు. విగ్రహాలు పెట్టి రౌడీలు, గంజాయి స్మగ్లర్ల ను హీరోలుగా మారుస్తున్నారు. రౌడీయిజం చేయాలని అందరికీ మార్గ దర్శనం చేస్తున్నారు. ఇలాంటి వాళు రోడ్డు పైకి వస్తే భయంకర పరిస్థితులు వస్తాయి.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వైసీపీ నేతల వాహనం ఢీకొని వ్యక్తి చనిపోతే పట్టించుకోరా.?" అని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడటమే కూటమి ప్రభుత్వానికి ప్రాధాన్యమని, భవిష్యత్ ను తీర్చిదిద్దే నాయకుడి గురించి ప్రజలు ఆలోచించాలని సీఎం స్పష్టం చేశారు.

**సముద్రంలో కలిసే నీళ్ల వాడకంపై వివాదం ఎందుకు** బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణా లేవనెత్తిన అభ్యంతరంపై సమాధానం ఇచ్చిన ముఖ్యమంత్రి సముద్రంలో కలిసే జలాలను రెండు రాష్ట్రాలూ కలిసి వాడుకుందామని అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ " గోదావరి లో నీళ్లను ఇరు రాష్ట్రాలు వాడుతున్నాయి. పోలవరం తప్ప మిగతావి అనుమతి రాని ప్రాజెక్టులే. విభజన చట్టంలో భాగంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోంది. గోదావరి ప్రవాహంలో చిట్టచివరి రాష్ట్రంగా వచ్చిన నీటిని మరో బేసిన్ కు తరలిస్తున్నాం. గతంలో క ృషా? బ్యారేజ్ పై ఇరు రాష్ట్రాల సిబ్బంది గొడవ పడ్డారు.గవర్నర్ వద్ద కూర్చొని గతంలో సమస్య పరిష్కరించుకున్నాం. క ృషా? లో తక్కువ ఉన్న నీటిపై గొడవ పడితే లాభం లేదు. ప్రాజెక్టుల వారీగా చేసిన కేటాయింపులను అలాగే కొనసాగిద్దాం. కొత్త ట్రిబ్యునల్ వచ్చాక కేటాయింపుల మేరకు ముందుకెళ్లాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నేనే చాలా ప్రాజెక్టులు మొదలుపెట్టాను. దేవాదుల, కల్వకుర్తి ప్రాజెక్టులు నేనే మొదలు పెట్టాను. ఎల్లంపల్లి ప్రాజెక్టుపై వివాదం వస్తే అసెంబ్లీలో పోరాడాం. కాళేశ్వరం గురించి ఎప్పుడూ నేను అభ్యంతరం చెప్పలేదు. రెండు తెలుగు రాష్ట్రాలు కలిసి వాడుకునే నీటిపై ఎందుకు వివాదాలు పెట్టుకోవాలి. సముద్రంలో కలిసే నీటి వాడకంపై చట్టబద్ధత కావాలంటే కేంద్రంతో చర్చిద్దాం. సముద్రంలో కలిసే నీటి వాడకంపై సమస్య స ృష్టించడం ఎంతవరకు సమంజసం? రెండు రాష్ట్రాల జల వివాదాల వల్ల ఎలాంటి లాభం లేదు. వివాదం స ృష్టిస్తే ప్రజలను మభ్యపెట్టడమే అవుతుంది. ఈ అంశంపై పోరాటాలు అక్కర్లేదు. ప్రాజెక్టులు కట్టి నీళ్లు తీసుకోండి" ఎవరు వద్దన్నారని ముఖ్యమంత్రి అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు నెంబర్ వన్ గా ఉండాలన్నదే తన లక్ష్యమని సీఎం చంద్రబాబు .

# ఇంట్లో అందరి పిల్లలకూ 'తల్లికి వందనం' వర్తింపుతో

# తల్లిదండ్రుల్లో ఆనందోత్సాహం.





## టీడీపీ ప్రభుత్వాలతోనే విద్యకు ప్రాధాన్యం . టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.

పల్లె వెలుగు నంద్యాల. తల్లికి వందనం పథకం అమలుతో పేద విద్యార్థుల ఇళ్లలో ఆనందం వ్యక్తమవుతోందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు. ఈ సందర్భంగా గోస్పాడు మండలం జూలేపల్లి గ్రామం నందు థాంక్యూ సీఎం సార్ అంటూ సీఎం చంద్రబాబు నాయుడు , మంత్రులు నారా లోకేష్ , ఎన్ఎండి ఫరూక్ ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు . అనంతరం తల్లి అకౌంట్లో పడిన 13 వేల రూపాయల డబ్బులను తల్లిదండ్రులకు స్వయంగా ఫిరోజ్ అందజేశారు . ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చడంతో, జగన్ రెడ్డి, ఆయన పార్టీ నాయకులకే ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా ముఖ్యమైన తల్లికి వందనం పథకాన్ని సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు . ముందుగానే చెప్పిన విధంగా పాఠశాలలు ప్రారంభం రోజున ఈ పథకానికి సీఎం చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి ఈ పథకం వర్తింపజేశామన్నారు. ఒక్కో విద్యార్థికి రూ.13 వేల చొప్పున రూ.8,745 కోట్లను నేరుగా వారి తల్లుల ఖాతాలో జమచేశామన్నారు. మిగిలిన రూ.2 వేలు చొప్పున రూ. రూ.1,346 కోట్లను పాఠశాలల అభివ ృద్ధికి కేటాయించామన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్న ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని ఎన్ఎండి ఫిరోజ్ వెల్లడించారు. ఒకరుంటే రూ.13 వేలు, ఇద్దరుంటే రూ.26 వేలు, ముగ్గురుంటే రూ.39 వేలు, నలుగురుంటే రూ.52 వేలు, అయిదుగురుంటే రూ.65 వేలు తల్లుల ఖాతాలో జమ చేశామన్నారు. ఇంట్లో ఎంతమంది విద్యార్థులుంటే వారందరికీ తల్లికి వందనం పథకం కింద డబ్బులు జమ కావడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తంచేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు కు, మంత్రులు నారా లోకేశ్ , ఎన్ఎండి ఫరూక్ కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు . అనంతరం జూలేపల్లె గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడ చదివే విద్యార్థిని విద్యార్థులకు సర్వేపల్లి రాధాక ృష?న్ విద్యార్థి మిత్ర బ్యాగ్ లను అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సలిపెల ఓబుల్ రెడ్డి , గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , భాస్కర్ రెడ్డి , జి మనోహర్ రెడ్డి ,ఎం.సుబ్బారావు రెడ్డి , రవి , మహేష్ , ఫరూక్ హుస్సేన్ , మనోహర్ , సుబ్బయ్య మరియు గోస్పాడు మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.




# సంతేకుల్లూరు గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలి



ఆదోని రూరల్ పల్లె వెలుగు జూన్ 19 మండల పరిధిలోని సంతే కుల్లూరు లో గత నెల రోజులుగా త్రాగునీరు లేక రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎస్ ఎస్ ట్యాంక్ నుండి, బలాదూర్ లోని వంకలు, వాగుల్లో నుండి నీళ్లు తెచ్చుకొని త్రాగాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని కావున ప్రభుత్వం తక్షణమే గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ స్థానిక సచివాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే లింగన్న మాట్లాడుతూ గత పది రోజుల క్రితమే గ్రామస్తులతో కలిసి కెవిపిఎస్ సంఘం త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేసినప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని కావున తక్షణమే సంతేకుల్లూరు గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు తిక్కప్ప పరమేష్ రామప్ప, నర్సప్ప, ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్లు బదిలీ

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 19: బండి ఆత్మకూరు నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లు బదిలీ అయ్యారు. సాధారణ బదిలీల ప్రక్రియలో భాగంగా బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న నరసయ్య నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న గౌస్ నంద్యాల జిల్లా మలేరియా కార్యాలయానికి బదిలీ అయ్యారు. బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పబ్లిక్ హెల్త్ నర్సు గా పనిచేస్తున్న మాధవి లత గాజులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ అయ్యారు ఈ మేరకు జిల్లా వైద్య శాఖకు చెందిన అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

# బ్లాక్ మార్కెట్లో స్టాంపులు అమ్మకానికి కర్త, కర్మ, క్రియ నంద్యాల సబ్ రిజిస్టర్ చంద్రమౌళి అంటున్న ప్రజలు.




పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల పట్టణంలో భారీగా బ్లాక్ మార్కెట్లో స్టాంపులు అధిక ధరలకు అమ్మకాలు జరుగుతున్నాయని, స్టాంపులు బ్లాక్ మార్కెట్లో అమ్మకాలు జరగడానికి కర్త, కర్మ, క్రియ నంద్యాల సబ్ రిజిస్టర్ చంద్రమౌళి అంటూ ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి. నంద్యాల పట్టణంలో స్టాంపులు బ్లాక్ మార్కెట్ దందా మూడు పువ్వులు ఆరు కాయ లాగా జోరుగా కొనసాగుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. నంద్యాల సబ్ రిజిస్టర్ చంద్రమౌళి తమ కార్యాలయం నుండి తమకు అనుకూలముగా ఉన్న స్టాంపు వెండర్లకు ఇష్టానుసారముగా స్టాంపులు ఇస్తూ, వాళ్లు బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్మకాలు చేసి సబ్ రిజిస్టర్ చంద్రమౌళి కి కూడా పర్సంటేజ్ రూపంలో కవర్లు ఇస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. నంద్యాల పట్టణంలో ఇంత భారీగా బ్లాక్ మార్కెట్లో అమ్మకాలు జరుగుతున్న జిల్లా అధికారులు చూసి చూడనట్లు కళ్ళు లేని కబోది లాగా వ్యవహరిస్తున్నారని పలువురు వాపోతున్నారు. నంద్యాలలో 20 రూపాయల స్టాంపు ఏకముగా 150 రూపాయలు అమ్మకాలు జరుగుతుండడంతో ప్రజలు కంగుతిని ముక్కున వేలు వేసుకుంటున్నారు. బ్లాక్ మార్కెట్లో స్టాంపులు అధిక ధరలకు అమ్మకాలు జరుగుతున్న విషయం అధికారులకు తెలిసిన కూడా తెలియనట్టు నటిస్తూ తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తూ తమ ఆదాయాన్ని ఎటువంటి ధోక లేకుండా వారి ఆదాయం రెండింతలు చేసుకుంటున్నారని ప్రజల నుండి గుసగుసలు వినిపిస్తున్నాయి. నంద్యాలలో బ్లాక్ మార్కెట్లో స్టాంపులు అధిగ ధరలకు జరుగుతున్న అమ్మకాలపై పర్యవేక్షించవలసిన అధికారులు పర్యవేక్షణ లోపంతో నంద్యాల పట్టణములు స్టాంపులు బ్లాక్ మార్కెట్లో జోరుగా దందా కొనసాగుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. ఏదేమైనా జిల్లా అధికారుల స్పందించి స్టాంపులు బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్మకాలు చేస్తున్న స్టాంపు వెండర్లను గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటూ, వారి లైసెన్సులు రద్దు చేయాలని పలువురు కోరుతున్నారు. బ్లాక్ మార్కెట్లో స్టాంపులు అధిక ధరలకు అమ్మకాలకు, నాకు ఎటువంటి సంబంధం లేదు. నంద్యాల సబ్ రిజిస్టర్ చంద్రమౌళి. నంద్యాల పట్టణంలో అధిక ధరలకు బ్లాక్ మార్కెట్లో స్టాంపులు అమ్మకాలు జరుగుతున్న విషయం నాకు తెలియదని, బ్లాక్ మార్కెట్లో స్టాంపులు అమ్మకాలు చేస్తున్న దానికి నాకు ఎటువంటి సంబంధం లేదని నంద్యాల సబ్ రిజిస్టర్ చంద్రమౌళి తెలిపారు. నంద్యాలలో స్టాంపులు బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్మకాలు జరుగుతున్న దానికి నాకు ఏమిటి సంబంధం అని, నాపై గిట్టని వారు నాపై బురద చల్లుతున్నారని నంద్యాల సబ్ రిజిస్టర్ చంద్రమౌళి అన్నారు. ఈ సందర్భముగా చంద్రమౌళి మాట్లాడుతూ నంద్యాలలో 27 మంది స్టాంపు వెండర్లు ఉన్నారని, ఉన్నవారిలో కేవలం 23 మంది ఫోర్సులో ఉన్నట్లు తెలిపారు. నంద్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వంద రూపాయలు స్టాంపులు 27/ 01/ 25 తేదీన 4000 స్టాంపులు వచ్చాయని, ఆఫీసులో 2200 స్టాంపులు ఉంచుకొని స్టాంపు వెండర్లకు 1800 స్టాంపులు ఇవ్వడం జరిగిందని అన్నారు. వచ్చిన 100 రూపాయలు స్టాంపులు 28/01/25 తేదీ నాటికి క్లియర్ చేశామని అన్నారు . 20 రూపాయల స్టాంపులు 12/02/25 నాటికే అమ్మకాలు అయిపోయాయని ఇంతవరకు ఏ స్టాంపులు కార్యాలయంలో లేవని తెలిపారు. నంద్యాలలో బ్లాక్ మార్కెట్లో 20 రూపాయల స్టాంపు 150 రూపాయలకు అమ్ముతున్న విషయం తమ ద ృష్టికి రాలేదని, నంద్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో 12/02/25 తేదీ నాటికి ?20 స్టాంపులు అయిపోయాయని, ఇప్పుడు అమ్మకాలు చేస్తున్న 20 రూపాయలు స్టాంపులు అమ్మకాలు చేసే స్టాంపు వెండర్లు వేరే చోటు నుండి తెచ్చి అమ్మకాలు చేస్తున్నారేమో అని తెలిపారు. నంద్యాలలో ఉన్న స్టాంపు వెండర్లు ఎవరు నాకు బంధువులు కారని, ఎవరు నాకు శత్రువులు కాదని, అందరికీ ఒకే మాదిరి సమానంగా చూస్తూ, సమానముగా స్టాంపులు ఇస్తున్నానని, స్టాంపు వెండర్లకు నేను ఎటువంటి అదనముగా స్టాంపులు ఇవ్వడం లేదని నా మీద అనవసరమైన పుకార్లు లేపుతున్నారని అన్నారు. ఏదేమైనా బ్లాక్ మార్కెట్లో స్టాంపులు అమ్మకాలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని, బ్లాక్ మార్కెట్లో అమ్మకాలు జరుగుతున్న స్టాంపులకు నాకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. ప్రజలు అధిక ధరలకు స్టాంపులు కొనుగోలు చేసిన వారు నిరభయముగా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలతో పాటు వారి లైసెన్సు రద్దు చేస్తానని అన్నారు.

## కౌలు గుర్తింపు కార్డులతో ప్రయోజనాలు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 19: కవులు గుర్తింపు కార్డులతో కవులు రైతులకు హక్కులు ప్రయోజనాలు చేకూరుతా యని బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. మండల పరిధిలో ఉన్న పెద్దదేవలాపురం రైతు సేవా కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి గురువారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు వెయ్యి మంది కవులు రైతులు మండలంలో ఉన్నారని వారు హక్కుల చట్టంపై కౌలు రైతులు, భూ యజమానులు అవగాహన కలిగి అర్హులైన ప్రతి కౌలు రైతు ఆధార్ పట్టాదారు పాసుబుక్కుతో సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బంది లేదా గ్రామ రెవెన్యూ అధికారిచే పౌలు గుర్తింపు కార్డు పొందవచ్చు అని అన్నారు. పౌలు గుర్తింపు కార్డుల ద్వారా రాష్ట్రప్రభుత్వం అందించే సబ్సిడీ విత్తనాలు ఎరువులు పొందడానికి పండించిన పంట్లను కొనుగోలు కేంద్రాలు అమ్ముకోవడానికి పంట నష్టం వాటిలినప్పుడు నష్టపరిహారం పొందడానికి పంటల బీమాకు అర్హులవుతార ని అన్నారుఅన్నారు. కౌలు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏవో కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తానాధికారి సుహాసిని గ్రామ సర్పంచ్ పెద్దన్న రైతులు క ృషా?రెడ్డి లలితమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఆదోని బిజెపి ఎమ్మెల్యే పార్థసారథిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి . ఎస్ డి పి ఐ. నాయకులు.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణంలోని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వినతి పత్రం అందజేశారు. అసెంబ్లీ నాయకులు రిజ్వాన్ ఆలం మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ ఆదోనిలో జరిగిన ఒక కార్యక్రమంలో గ్రామ సర్పంచును అవమానించే విధంగా ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి కులం గురించి వాకబు చేసి ఆయనను స్టేజి పైకి రాకుండా కిందిని నిలబెట్టి మాట్లాడించడం జరిగిందని, ఇది కుల దురహంకారానికి నిదర్శనమని ఈ ఆధునిక యుగంలో కూడా ఇటువంటి కుల ప్రాతి పదికన మనుషులను స్థానం ఇచ్చే సంస్కృతి బిజెపి ఆర్ఎస్ఎస్ కు చెందినదని, దీనిపై కఠినంగా వ్యవహరించాలని కోరుతూ ఫిర్యాదు చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మజిద్ ఖాన్, ఎజాస్ హుసేన్, కరీముల్లా, సుల్తాన్ ,సోహెల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం వచ్చే వరకు పోరాటం ఆగదు



### -సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు

నంద్యాల రూరల్ . జూన్ 17 . పల్లె వెలుగు ):సిపిఐ పట్టణ శాఖ కార్యదర్శుల సహాయ కార్యదర్శుల సమావేశం సాయిబాబా నగర్ లో ఉన్న స్వామి రెడ్డి భవన్( సిపిఐ కార్యాలయంలో) భూమని శ్రీనివాసులు అధ్యక్షతన సమావేశం జరిగింది .ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ .సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాముడు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న. సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు. ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు. మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రి స్వామి హాజరైనారు.అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ పట్టణంలోని వార్డులలో అనేక సమస్యలతో ఇబ్బందులకు గురి అవుతున్నారు.ముఖ్యంగా అద్దె ఇళ్లలో ఉంటూ బాడుగలు కట్టలేక బాధపడుతూ ఉంటారు సొంత ఇల్లు ఉన్నవారు.ఒక్కొక్క ఇంట్లో రెండు మూడు సంసారాలు ఉంటూ కాలం వెళ్ళబుచుకుంటూ ఉంటారు అలాంటి వారిని గుర్తించి సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నాలుగు దపాలుగా సిపిఐ రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో సచివాలయాల దగ్గర ఎమ్మార్వో కార్యాలయాల దగ్గర అర్జీదారులతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించి వ్యక్తిగత అర్జీలు ఇప్పించడం జరిగింది.కానీ ప్రభుత్వం తరఫునుండి ఎటువంటి ముందడుగు కనపడడం లేదు అందుకని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు వచ్చేవరకు పోరాటాలు ఆగవని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు బిబి. సరస్వతి. నారాయణమ్మ. పట్టణ సిపిఐ శాఖ కార్యదర్శులు. సహాయ కార్యదర్శులు యం హబీబ్ బేగ్. సాల మద్దిలేటి. మద్దయ్య. సుబ్బరాయుడు. సెక్ష. దానం. సిద్ధిక్. శీను. దస్తగిరి. చాంద్బాషా. ఓబులేసు. రమేష్. అబ్దుల్లా. మా భాష .తదితరులు పాల్గొన్నారు.




## వైసీపీ నేత కాకాణిపై మరో కేసు... రిమాండ్ విధించిన కోర్టు

వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి మరో కేసులో ఎదురుదెబ్బ తగిలింది. క ృష?పట్నం పోర్టు సమీపంలో అక్రమంగా టోల్‌గేట్ ఏర్పాటు చేసి వసూళ్లకు పాల్పడ్డారన్న ఆరోపణలపై నమోదైన కేసులో నెల్లూరు రైల్వే కోర్టు ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఈ కేసుకు సంబంధించి ముత్తుకూరు పోలీస్ స్టేషన్‌లో ఇటీవల ఆయనపై ఫిర్యాదు నమోదైంది.

# ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.

### కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కె.వి.పి.ఎస్) డిమాండ్.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) ఆధ్వర్యంలో స్థానిక నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతం నందు ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి డౌన్ డౌన్ అంటూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈనెల 16న ఆదోని లో అధికారికంగా జరిగిన ఒక కార్యక్రమంలో ఎస్సీ సర్పంచ్ చంద్రశేఖర్ను వేదికపైకి పిలవకుండా అవమానించిన ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి పైన అలాగే టిడిపి మహిళా నాయకురాలు గుడిసి క ృష?మ్మ పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, కుల వివక్ష వ్యతిరేక పోరాట (కెవిపిఎస్)సంఘం నాయకుడు గుర్రం మనోహర్ డిమాండ్ చేశారు.ప్రోటోకాల్ ప్రకారము ఆ యొక్క గ్రామంలో అధికారికంగా ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టిన ఆ గ్రామ సర్పంచును పిలవాలి, అయితే వేదికపైకి పిలిచే సమయంలో వీడు ఎస్సీ నా అయితే వేదిక మీదకు వద్దు అని అవమానించడం చాలా బాధాకరమని అన్నాడు. ప్రజలు ఇప్పటికైనా గమనించాలని బిజెపి పార్టీ దళితులను ఎప్పటికీ ముందుకు రానీయదు,దళితులు అంటే అంటరాని వాళ్ళు అని బిజెపి యొక్క మనుధర్మ శాస్త్రంలో ఉన్న పద్ధతిని పాటించడమే బిజెపి లక్షణం,, అందుకే ఎస్సీ అయితే వేదిక మీదకు పిలవకండి అని చెప్పడం బాధాకరం. ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి కి ఇది ఒక అహంకార ధోరణి అని వారు అన్నారు. కాబట్టి తక్షణమే కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకొని ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి పైన చర్య తీసుకోవాలని వారు అన్నారు.




ఇలాంటి ఘటనలు బిజెపి పరిపాలించే రాష్ట్రాలలో అధికంగా ఉన్నాయని వారు అన్నారు. ఇప్పటికే బీజేపీ పార్టీ దళితులను అంటరాని వారిగా చూస్తూ వారి ఎదుగుదలకు ఆటంకం కలిగిస్తుంది. బిజెపి పాలించే రాష్ట్రాలలో దళితులపైన అనేక రకాల దాడులు కొనసాగిస్తుంది,కాబట్టి బిజెపి పార్టీ దళితులను మోసం చేసే నాశనం చేసే పార్టీ కాబట్టి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళిత సంఘాలు ఏకమయి ఇటువంటి ఘటనలను వ్యతిరేకించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బయటిపేట కెవిపిఎస్ నాయకులు మధు,కళ్యాణ్,చరణ్, కొండయ్య, జగన్ గుల్లి,చైతన్య, వై చరణ్,సుమ్మన్న,పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.



జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల. ఈనెల 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేసేలా జిల్లా అధికారులు సమిష్టి క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కానారేన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. వీడియో కానారేన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులతో మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా, విజయవంతంగా నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న యోగ ప్రదేశాల రిజిస్ట్రేషన్ లను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి యోగా శిక్షకులను కూడా కేటాయింపు చేయాలన్నారు. అన్ని గ్రామ, మండల, మున్సిపల్, జిల్లా ప్రదేశాల్లో ఉ.6:30గం.లకు అందరూ హాజరై, ఫోటోలు తీసేలా చూడాలన్నారు. యోగ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రజా ప్రతినిధులకు ఆహ్వానాలు అందజేయాలన్నారు. అదే విధంగా జిల్లా అధికారులు సంబంధిత కార్యాలయపు సిబ్బంది అందరూ కూడా యోగ కార్యక్రమంలో పాల్గొవాలన్నారు. యోగా శిక్షణా ఇచ్చిన గురువులకు సర్టిఫికెట్స్ అందజేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యాసంస్థలు, కళాశాలలోని విద్యార్థులందరూ యోగా కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేలా చూడాలని డిఈఓ, డివిఈఓ లను కలెక్టర్ ఆదేశించారు. టేక్కే మార్కెట్ యార్డులో 21వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని పెద్ద



ఎత్తున నిర్వహించేందుకు అవసరమైన చేయాలని నంద్యాల ఆర్డీఓ, మున్సిపల్ కమీషనర్ లను కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ 21వ తేదీన అంతర్జాతీయ యోగా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ట్రయల్స్ రన్ నిర్వహించి పకడ్బందీ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అనంతరం వెన్యూ రిజిస్ట్రేషన్స్, పూరైన ట్రైనింగ్స్, ఏర్పాటు చేస్తున్న సదుపాయాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## జూన్ 21 వ తేదీన జిల్లా అంతటా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి




### అన్ని వేదికల్లో కచ్చితంగా ఉదయం 7 గంటలకు కార్యక్రమం ప్రారంభం కావాలి ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జూన్ 21 వ తేదీన జిల్లా అంతటా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణపై గురువారం మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓ లు, తహసీల్దార్లు తదితరులతో జిల్లా కలెక్టర్ టెలి కానారేన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21 తేదీన అన్ని వేదికల్లో కచ్చితంగా ఉదయం 7 గంటలకు యోగా కార్యక్రమం ప్రారంభం కావాలని అధికారులను ఆదేశించారు..ఉదయం 6.15 గంటలకు వెన్యూ లో అంతా సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. యోగా చేసేందుకు మ్యాట్స్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు.. తాగునీరు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ తదితర ఏర్పాట్లు చేయాలన్నారు..ఏర్పాట్ల కోసం నిధులు విడుదల చేశామని, ఎలాంటి లోపాలు ఉండకూడదన్నారు.. ఎక్కడైనా ఏర్పాట్లు సరిగా చేయకపోతే మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపిడిఓ,తహసీల్దార్ బాధ్యత వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు..రేపు (శుక్రవారం) సాయంత్రం లోపు అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. వేదికలు, ట్రైనర్లు,ఇంచార్జి లు తదితర వివరాలను ఈ రోజు అందచేస్తామని, ఆ మేరకు వేదికల ట్రైనర్ లు, ఇంచార్జి లతో టెలి కానారేన్స్ నిర్వహించి, ఆయా వేదికల్లో కార్యక్రమం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..రిజిస్ట్రేషన్ చేసుకున్న పౌరులు అందరూ ఈ కార్యక్రమం లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలానికి ట్రైనర్లను రిజర్వులో ఉంచడం జరిగిందని, వారిని ఒక క్లస్టర్ పాయింట్ లో ఉంచి, ఎక్కడైనా ట్రైనర్ లు లేకపోతే వెంటనే వారిని పిలుచుకునేలా ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.. కార్యక్రమంలో పాల్గొనే పబ్లిక్ అంతా కవర్ అయ్యేలా ఫోటోలు, వీడియో లు తప్పనిసరిగా తీసి ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలన్నారు..ప్రజా ప్రతినిధులను ఈ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలన్నారు..ప్రజలకు కూడా కార్యక్రమం గురించి తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు.. అనంతరం మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలతో మాట్లాడి ఏర్పాట్ల గురించి తెలుసుకున్నారు.. ఆయా మున్సిపాలిటీ లు, మండలాల్లో వేదికల ఏర్పాటు, ట్రైనర్లు, ఎంతమంది రిజిస్టర్ అయ్యారు, అన్ని ఏర్పాట్లు చేశారా అని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.. టెలి కానారేన్స్లో మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.




## హరినగరంలో సికిల్ సెల్, అనీమియా, అతిసార వ్యాధులపై అవగాహన.

రుద్రవరం.జూన్19 పల్లె వెలుగు : మండలం లోని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) వైద్య అధికారి డాక్టర్ శ్రీజ రెడ్డి ఆధ్వర్యంలో హరి నగరంలో ప్రజలకు సికిల్ సెల్, అనీమియా, అతిసార వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భగా డాక్టర్ శ్రీజ రెడ్డి మాట్లాడుతూ సికిల్ సెల్, అనీమియా, అతిసార వంటి వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్రామ ప్రజలకు వివరించారు. అంతేకాకుండా, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా వీటిని నివారించవచ్చని ఆమె సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో బాలింతలకు అందించే పౌష్టికాహారం మెనూ గురించి, అలాగే ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు అందించే పోషకాహారం గురించి కూడా ఈ కార్యక్రమంలో వివరించారు. ఈ అవగాహన సదస్సులో సూపర్వైజర్ మల్లేశ్వరమ్మ, ఏఎన్ఎం సరళ కుమారి, ఆశా వర్కర్ లక్ష్మీదేవితో పాటు గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఆరోగ్యం పట్ల మరింత అవగాహన కలిగిందని నిర్వాహకులు తెలిపారు.



## రోడ్డుప్రమాదంలో డీఐపిఆర్ సిబ్బంది బి.నాగరాజు మృతి కలెక్టర్ సంతాపం



పల్లె వెలుగు నంద్యాల. మిడుతూరు మండలం రోళ్లపాడు మలుపు వద్ద గురువారం ఉదయం 5-30 గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో నంద్యాల జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయపు ఆఫీస్ సబార్డినేట్ బి. నాగరాజు హఠాన్మరణం చెందారు. ఈ ప్రమాదంపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేసారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున అవసరమైన సహాయం అందించాలని డిపిఆర్ఓ, నందికొట్కూరు తాసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. డిఐపిఆర్ఓ కార్యాలయపు సిబ్బంది కూడా నాగరాజు మ ృతి పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ తమ సంతాపాన్ని తెలిపారు.

## బురిడీ కొట్టించిన ఆర్ఎస్ నర్సింగ్ కళాశాల

### విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఆర్ఎస్ నర్సింగ్ కళాశాల యాజమాన్యం.



ఆదోని పల్లె వెలుగు జూన్ 19 ఆదోని పట్టణంలో ఉన్నటువంటి ఆర్.ఎస్ ఇనిస్ట్యూట్ ఆఫ్ నర్సింగ్ స్కూల్ ఎలాంటి అనుమతులు లేకుండా ముందే అడ్మిషన్ నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న ఆర్.ఎస్ ఇనిస్ట్యూట్ ఆఫ్ నర్సింగ్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఈరోజు ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ నిన్నటి రోజున అధికారులు తనిఖీ కి వచ్చిన సందర్భంగా అప్పటికప్పుడే వేరే కళాశాల భవనాన్ని చూపించి అధికారులకి బురిడి కొట్టించారు కావున విచారణ చేపట్టి యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## అపరిశుభ్రంగా అంగన్వాడీ కేంద్ర పరిసరాలు

### ఏపుగా పెరిగిన పిచ్చి చెట్లను తొలగించండి.






మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని సచివాలయం 1 వద్ద అంగన్వాడీ కేంద్రం పరిసరాల్లో అపరిశుభ్ర వాతావరణం ఉంది. పిచ్చి చెట్లు పెరిగిపోవటంతో, విషపు పురుగులు సంచరించే ప్రమాదం ఉంది. పిల్లలు రాకపోకలు సాగించేటప్పుడు, ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంగన్వాడి కేంద్రం పరిసరాల్లో, పెరిగిన పిచ్చి చోట్లను తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా లబ్ది పొందిన తిరుపాడు గ్రామస్తుడు



పల్లె వెలుగు దినపత్రిక గడివేముల నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం గడివేముల తిరుపాడు గ్రామనికి చెందిన దూదేకుల పెద్ద రోశన్న అనే లబ్ధిదారుడికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.36,000 /- ల విలువైన చెక్కును ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి గారి చేతులమీదుగా,తిరుపాడు టీడీపీ నాయకులు,నియోజకవర్గం ఐటీడీపీ ఉపాధ్యక్షులు బివిఎన్ రాజు గారి ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది.లబ్ధిదారుడు పెద్ద రోశన్న గారు కూటమి ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు.రాజు మాట్లాడుత మా గ్రామంలో మొదటి సిమ్ సహాయనిధి నుంచి చెక్ అందినదని.. ఇందుకోసం అన్ని విధాలుగా సహాయం సహకారాలు అందించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు వారికి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితమ్మ గారికి ధన్యవాదములు తెలిపారు.

## నీలినాలుకవ్యాధి పట్ల గొర్రెల పెంపకం దారులు జాగ్రత్తగా ఉండాలి

దొర్నిపాడు జూన్ 19 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడుమండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న గొర్రెల పెంపకం దారులు గొర్రెలకునీలి నాలుక వ్యాధి వచ్చే అవకాశం ఉందని గొర్రెల పెంపకం దారులు జాగ్రత్తగా ఉండాలని పశుసంవర్థక శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమణయ్య సూచించారు. గురువారం స్థానిక పశువైద్యశాలలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెలకు నాలుక నీలి రంగులో మారి చెక్కిళ్లలో పుండ్లు పుడతాయన్నారుఅలాగే సొంగ కూడా కారుందని ఈ వ్యాధిని ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన గొర్రెల ప్రాణానిక ప్రమాదం అన్నారు. దీని నివారణకు ముందు జాగ్రత్తగా వ్యాక్సిన్లు వేస్తున్నామన్నారు. పశువైద్యశాలల్లో ఉచితంగా టీకాలు వేస్తున్నారని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారుకార్యక్రమంలో పశు వైద్యాధికారి చిన్నబాబుసిబ్బంది పాల్గొన్నారు.

పల్లె వెలుగు



# ప్రభుత్వ నిబంధనలు పాటించని . జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పై చర్యలు తీసుకోవాలని

**స్కూల్ ఆవరణంలో పుస్తకాలు యూనిఫాం అమ్మకాలను అరికట్టాలని**

**విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో మైదుకూరు ఎంఈఓ పద్మాలత గారికి వినతి పత్రం అందజేత**



మైదుకూరు పల్లె వెలుగు జూన్ 19 మైదుకూరు పట్టణంలోని బద్వేల్ రోడ్డు నందు గల ఎస్టి జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అక్కడ పాఠశాల ఆవరణ నందు ఒక స్టాక్ మార్కెట్ ఏర్పాటు చేసి పుస్తకాలు యూనిఫామ్ బెల్టు వివిధ సామాగ్రిని విద్యార్థుల తల్లిదండ్రులకు అమ్మడం జరుగుతోంది విద్యను వ్యాపార సంస్థగా మార్చిన స్కూల్ పైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి యువజన సంఘాలుగా టిఆర్ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయరాజ్, పి ఎస్ వై ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఓబులేష్ కత్తి, ఎండిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ లు సందరరేగా ఎంఈఓ 2 అధిక ఫీజులు రాబడుతున్న పాఠశాలలపై కనీస సదుపాయాలు పాటించని పాఠశాలలపై వెంటిలేషన్ లేని నోటీస్ బోర్డ్ నందు ఫీజుల స్ట్రక్చర్ను ఏర్పాటు చేయని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఒకటవ తరగతికి పాఠ్యపుస్తకాలకు 7000 రూపాయలు నుండి పదివేల రూపాయల వరకు రాబట్టడం జరుగుతోంది అడ్మిషన్లకు డొనేషన్ల రూపంలో అడ్మిషన్ ఫీజు రావటం జరుగుతోంది అలాగే రాష్ట్ర సిలబస్కు బదులు సెంట్రల్ సిబిఎస్ సిలబస్ను కారికులము చెబుతున్నామని విద్యార్థుల తల్లిదండ్రు లను మోసలకు గురిచేస్తూ వీటన్నిటిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజుల ఒత్తిడికి గురి చేయకుండా చూడాలని విద్య హక్కు చట్టం జీవో నెంబర్ 1, 42,21 లను ఇంప్లిమెంట్ చేయాలని ఈ సందరరేగా మండలవిద్యాశాఖ అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన నాయకులు బయన్న,ప్రవీణ్,కన్నా,చంద్ర, ఎంఈఓ గారు తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన పాణ్య శాసనసభ్యురాలు గౌరు చరిత రెడ్డి

## సుమారుగా 20,18,393/- ల రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది.



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి లబ్ధిదారులకు అందజేసిన పేర్లు మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన చెక్కుల వివరాలు.. కప్ప ఆంజనేయులు 55,000/- లాలం సులోచన 4,00,000/- కుమ్మరి హరీష్ ఆచారి 57,383/- మేడ ప్రసాద్ 1,00,251/- షేక్ మక్బూల్ అహ్మద్ 54,077/- కురువ రాజశేఖర్ 46,100 /- చాకలి నాగ లక్ష్మమ్మ 45,786/- దొంతు రవీంద్ర నాథ్ (డెత్) 5,82,206/- ఉలిందకొండ బీజాన్ బి 74,733 /- పవన్ కుమార్ 3,08152/- దూదేకుల పెద్ద రోషన్న 34,607/- పిడుగుల గీతిక (చైల్డ్) 35,000/- షేక్ జరీనా బీ 30,000/- తోగట రమాదేవి 23,400/- క%శీ%గుల చిన్న బాలన్న 1,18,952 /- ఈడీగ పుల్లమ్మ 42,746/-



# ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయండి



**శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయంలో ప్లీనరీ కరపత్రాల ఆవిష్కరణ..**

**కడప వేదిక గా ఆగష్టు 23,24 తేదీలలో ప్లీనరీ.**

**ప్రభుత్వ విద్య పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు...**

**కార్పొరేట్, ప్రయివేట్ విద్యకు వ్యతిరేఖంగా ప్రత్యేక ఉద్యమం....**

**ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్**

కడప పల్లె వెలుగు జూన్ 19 రెవల్యూషనరీ స్టూడెంట్ ఫోరమ్( ఆర్ ఎస్ ఎఫ్ ) రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు కడప వేదిక గా,ఆగష్టు 23,24తేదీలలో జరుగుతున్నాయని, జయప్రదం చేయాలనీ ఆర్ ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి ఎం ఓబులేసు యాదవ్ కోరారు. గురువారం ఎస్కెయు లో ఆర్ఎస్ఎఫ్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలని ఏమాత్రం పాటించకుండా కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజులు, డొనేషన్ లు, అడ్మిషన్స్ ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్ అంటూ కొట్లాది రూపాయల వ్యాపారం శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలు చేస్తున్నాయని, విద్యార్థుల తల్లిదండ్రులకు ఫీజుల పేరుతో భారీ దోపిడీ చేస్తున్నాయానారు. దీనిపై ఆర్ ఎస్ ఎఫ్ పోరాటబాట పెట్టానుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల కు, జూనియర్ కాలేజీ లు, పోలిటెక్నిక్, డిగ్రీ కాలేజీ లకు నిధులు కేటాయించాలని, ఖాళీగా వున్నా పోస్టులని భర్తీ చేయాలనీ, సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కటించాలని, ప్రధానంగా యూనివర్సిటీ లల్లో అధ్యాపక పోస్టులను భర్తీ చేసి వర్సిటీ లల్లో పరిశోధనలను పెంచే విధంగా రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీ లకు నిధులు కేటాయించాలి ఆర్ఎస్ఎఫ్ డిమాండ్ చేస్తుందన్నారు... రాష్ట్రంలోని ప్రభుత్వ విద్య పరిరక్షణ ధ్యేయంగా ఆర్ఎస్ఎఫ్ కీలకంగా ఉద్యమించేందుకు ఆగష్టు 23,24 వ తేదీలో జరగబోయే రాష్ట్ర ప్లీనరీ సమావేశాలలో కార్యక్రమాల సమీక్షించుకొని భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కైపు రామాంజనేయులు, రాష్ట్ర అధ్యక్షులు మంధ్ల రమేష్, నాయకులు మంద విజయ్, బంగారు తిరుపత్తయ్య, కే. ఓబులేసు, ఆర్ఎస్ఎఫ్ ఎస్ కే యు నాయకులు శివ, వీర, సురేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# ఎంఆర్పీఎస్ గ్రామ కమిటీ ఏర్పాటుకు పిలుపు.




రుద్రవరం.పల్లె వెలుగు : ఎంఆర్పీఎస్ 31వ ఆవిరావే దినోత్సవం జులై 7న జరగనున్న నేపథ్యంలో, ఎంఆర్పీఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు గ్రామ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఆవిరావే వేడుకలను గ్రామ గ్రామాన నూతనంగా ఏర్పాటు చేసిన కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని ఆయన సూచించారు. గురువారం రుద్రవరం మండల కేంద్రానికి విచ్చేసిన మున్నంగి నాగరాజుకు ఎంఆర్పీఎస్ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. రుద్రవరం అమ్మవారిశాల కూడలి నుంచి గ్రామపంచాయతీ దండోరాలు వాయిస్తూ ర్యాలీ నిర్వహించి ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందరరేగా మున్నంగి నాగరాజు మాట్లాడుతూ.. జూలై 7వ తేదీన ఎంఆర్పీఎస్ స్థాపించి 31 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని, ఈ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి గ్రామంలోనూ దండోరా జెండాను ఎగురవేయాలని కోరారు. దళితుల హక్కుల సాధనకు ఎంఆర్పీఎస్ నిరంతరం క ృషి చేస్తుందని, గ్రామ స్థాయి కమిటీల ఏర్పాటుతో సంస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కమిటీలు దళితుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి క ృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ధన్నవాడలో జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణ కార్యక్రమం

## దోమలు పుట్టకుండా కుట్టకుండా చేద్దాం




మైలవరం పల్లె వెలుగు జూన్ 19 దోమలు పుట్టకుండా, కు ట్టకుండా చర్యలు తీసుకుందామని హెల్త్ అసిస్టెంట్ ( ఆరోగ్య కార్యకర్త కిరణ్ కుమార్ ) పిలుపునిచ్చారు. గురువారం నాడు మలేరియా వ్యతిరేక మాసో త్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సం దరరేగా హెల్త్ అసిస్టెంట్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్లాస్మోడియం పరాన్న జీవి గల ఆడనాఫిలిస్ దోమ కాటు ద్వారా మలేరియా ఒకరి నుంచి మరొకరికి వ్యాపి స్తుందని తెలియజేశారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా చేయడంలో ప్రజలు తమ సహకారం అందించాలనిఅయన కోరారు. ప్రజలు తమ వంతుగా ప్రతి శుక్రవారము డ్రైడే (పొడి దినం) స్వఛరేదంగా నిర్వహించాలని తెలియజేశారు. నీరు నిలవ ఉంచిన ప్లాస్టిక్ డ్రమ్ములు, నీటి తొట్టెల లో వారానికి ఒకసారి నీటిని తొలగించి, కొబ్బరి పీచుతో శుభ్రంగా రుద్ది కడిగి, 30 నిమి షాలు ఆరబెట్టడం ద్వారాదోమల వ ృద్ధిని అరికట్టవచ్చని దోమలు లేకుండా చేసుకోవాలని ఇంటింటికి తిరిగి లార్వా సర్వే చేశారు. మరియు ప్రజలు తమ ఇంటి ఆవరణలో పనికిరాని ప్లాస్టిక్ డబ్బాలు, సీసాలు, కొబ్బరి బోండాలు, కొబ్బరి చిప్పలు లేకుండా చేసుకోవాలి. తమ ఇంటి లోకి దోమలు దూరకుండా కిటికీలకు తలుపులకు జాలి బిగించుకొ "వాలని దోమతెరలు వాడడం ద్వారా దోమ కాటు వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు వ్యాధుల వ్యాప్తినినియంత్రించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# టిడిపి గోనెగండ్ల గ్రామ కమిటీ ఎన్నిక



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 19 తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలో కుర్ని కళ్యాణ మండపం నందు గోనెగండ్ల గ్రామ కమిటీ గురువారం ఎన్నిక నిర్వహించారు. గోనెగండ్ల గ్రామ టిడిపి అధ్యక్షులుగా హెూటల్ రహంతుల్లాను ఎన్నుకున్నారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కలిసికట్టుగా పనిచేయాలని పార్టీని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం గోనెగండ్ల గ్రామానికి తెదేపా గ్రామ అధ్యక్షులుగా ఎన్నికైన హెూటల్ రహంతుల్లా మాట్లాడుతూ గ్రామ తెదేపా కమిటీ ఎంపికలో తనను ఎంపిక చేసినందుకు ఎమ్మెల్యే బీవీ కి,గ్రామంలో పార్టీ నేతలకు క ృతజ్ఞతలు తెలియజేశారు. నాకు అప్పచెప్పిన బాధ్యతను పార్టీలో అందరిని కలుపుకొని,సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్,ఎమ్మెల్యే బీవీ ఆశయాలను గ్రామంలో తెదేపా సభ్యులతో కలిసి ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివ ృద్ధి కోసం తన వంతు క ృషి చేస్తానని వారు తెలిపారు.

## కల్వకుర్తి మిలీనియం స్కూల్ లో అక్రమ బుక్స్ అమ్మకాలు

## ఆందోళన చేసిన ఎబివిపి నాయకులు - బుక్స్ సీజ్ చేసిన యంఈవో




నాగర్ కర్నూల్ జిల్లా జూన్ 19 (పల్లె వెలుగు ) ప్రతినిధి: కల్వకుర్తి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కల్వకుర్తి నగర శాఖ ఆధ్వర్యంలో మిలీనియం స్కూల్ లో అక్రమంగా పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న విషయం తెలుసుకొని ఏబీవీపీ నాయకులు తనిఖీ చేశారు అనంతరం %వీజూ% గారిచే బుక్స్ సీజ్ చేపించారు ఈ సందరరేగా ఎబివిపి నగర కార్యదర్శి అక్కి వంశీ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలో ఎలాంటి బుక్స్ మెటీరియల్స్ అమ్మకూడదు కానీ మిలీనియం స్కూల్ లో ఈ స్కూల్ వారు తల్లిదండ్రులపై తీవ్ర ఒత్తిడి తెచ్చి, ఇష్టానుసారంగా తమ స్కూల్ పేరుతో తయారు చేసిన కిట్ బుక్స్ను అధిక ధరలకు కొనాలని బలవంతం చేస్తున్నారు ఇది విద్యా హక్కులను మరియు తల్లిదండ్రుల ఆర్థిక స్వేఛనే పూర్తిగా భంగపరుస్తోంది కార్పొరేట్ స్కూల్లతో కుమ్మక్కై, మౌనంగా వ్యవహరిస్తూ విద్యార్థుల హక్కులను కాలరాస్తూన్న ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యాధికారులతో తనకి చేసి ఇలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు అనుమతులు లేకుండా అమ్మకాలు చేపడితే ఊరుకునే ప్రసక్తి లేదు అని ప్రైవేట్ పాఠశాలలకు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రశాంతి నాయకులు మోహన్, సతీష్, పవన్ నందీశ్వర్ తదితరులు పాల్గొన్నారు




# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు పల్లె వెలుగు జూన్ 19 ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసి ఆసుపత్రిలోని సౌకర్యాలను,శానిటేషన్ సౌకర్యాలు,వార్డుల యందు పర్యటించి అందిస్తున్న చికిత్సను రోగులను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ,జిల్లా ఆసుపత్రి అభివ ృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన చికిత్స అందించాలని,రోగులకు అందించే ఆహారంలో నాణ్యత పాటించాలని,ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ఎవరైన అసభ్యకరంగా ప్రవర్తించిన,రోగుల దగ్గర డబ్బులు డిమాండ్ చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ శ్రీ వాణి ,ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.



# రైతుల పొలాలకు చెందినజాయింట్ ఎల్పీలను వేరు చేయండి

## తాసిల్దార్ సుభద్ర

దొర్నిపాడు జూన్ 19 పల్లె వెలుగు న్యూస్ ప్రస్తుతం భూ రీసర్వే అయిన గ్రామాల్లో రైతుల భూములకు సంబంధించి నజాయింట్ ఎల్పీ నంబర్లను వెంటనే వేరు చేయాలని తహసీల్దార్ సుభద్ర గ్రామ సర్వేయర్లకు సూచించారు. మండల కేంద్రమైన దొర్నిపాడు తాసిల్ కార్యాలయం నందు గురువారం వీఆర్వోలు రేపటి సిబ్బందితోసమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూజాయింట్ ఎల్పీఎంలతో ఇబ్బందులు పడుతున్న రైతులకు సమాచారం ఇవ్వాలన్నారు. దీంతో వెంటనే సమస్యను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మాధవ్, మండల సర్వేర్ నాగప్రసాద్ వీఆర్వోలు రెవెన్యూ సిబ్బందిపాల్గొన్నారు

# ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ నీ కలిసిన జాతీయ మానవ హక్కుల కమిషన్ ఎన్ హెచ్ ఆర్ సి. బ ృందం

శిరివెళ్ళ :- పల్లె వెలుగు ఆళ్ళగడ్డ పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ప్రమోద్ నీ జాతీయ మానవ హక్కుల కమిషన్ బ ృందం గురువారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందరరేగా డీఎస్పీ ప్రమోద్ కు పట్టు శాలువా కప్పి , పూల బోకెలను. ఎన్ హెచ్ ఆర్ సి. బ ృందం అందజేశారు. అనంతరం. ఎన్. హెచ్.ఆర్.సి బ ృంద సభ్యులు మీడియా తో మాట్లాడుతూ... ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో డీఎస్పీ ప్రమోద్ విధుల పట్ల చేస్తున్న క ృషినీ కొనియాడారు. ప్రజల భద్రత , చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా చూస్తున్నారని తెలిపారు అలాగే విద్యార్థులు , యువత మాదక ద్రవ్యాలకు పాల్పడకుండా , మైనర్లు టూ వీలర్స్ ను రోడ్ల పైకి వచ్చి నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారని , ఈ అంశంపై ప్రత్యేక ద ృష్టి సారించాలని డీఎస్పీ ప్రమోద్ ను కోరినట్లు తెలిపారు. అందుకు డీఎస్పీ ప్రమోద్ కూడా సానుకూలంగా స్పందించినట్లు వారు పేర్కొన్నారు. అంతే కాకుండా . ఎన్. హెచ్. ఆర్.సి.కింద చేస్తున్న సేవలను మెచ్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ బ ృందం సభ్యులు సిద్ధంరెడ్డి నాగేశ్వర రెడ్డి , ఉల్లి గుర్రప్ప యువరాజు , రామ్ భూపాల్ రెడ్డి , మోహన్ లు , తదితరులు పాల్గొన్నారు.



# పేద పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో కూడా అవకాశం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కేటాయించిన 25% సీట్లుకు నూరు శాతం అడ్మిషన్లు ఇవ్వాల్సిందే..





**అడ్మిషన్లు తీసుకొని ప్రవేటు పాఠశాలలపై చర్యలు తప్పవు...**

**ప్రైవేటు పాఠశాలలో 25% సీట్లు భర్తీపై వెంటనే నివేదికను అందజేయాలి..**

**అధిక ఫీజులు వసూలు, పాఠశాలలో పుస్తకాలు, విద్యా మెటీరియల్ అమ్మకాలను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు..**

**ప్రభుత్వం సూచించిన సమయాల్లోనే పాఠశాలలను తప్పక నిర్వహించాలి, అదనపు సమయం నిర్వహిస్తే చర్యలు ఉంటాయి**

**ప్రభుత్వ పాఠశాలలకు ఏ నిబంధనలు అయితే వర్తిస్తాయో, ప్రైవేటు పాఠశాలలకు కూడా అవే నిబంధనలు వర్తిస్తాయి ఇందులో ఏ విధమైన వ్యత్యాసం లేదు..**

**ఎంఈఓలు, డిప్యూటీఈవోలు, డిఇఒ విరివిగా క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరంచీఫ్ బ్యూరో: జూన్ 19, పల్లె వెలుగు** పేద, మధ్య తరగతి వర్గాలు ప్రయివేటు పాఠశాలల్లో చదువులు మోయలేని భారం అయినా కోటి ఆశలతో మొగ్గ చూపుతున్నారని, ఫీజులు భారమే కాకుండా, విద్యా సామాగ్రి కొనుగోలు పేరిట వసూళ్లు మరింత భారాన్ని మోపుతున్నాయని జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. గురువారం భీమవరం విషు? కాలేజీ సమావేశ మందిరం నందు జిల్లా విద్య శాఖ అద్వర్యంలో ప్రైవేట్, ఆన్ ఎయిడెడ్ పాఠశాలల యజమానులతో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హాజరై, మాట్లాడుతూ పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు వారి పిల్లలు భవిష్యత్తును గొప్పగా ఊహించుకొని ఫీజులు భారమైన ప్రైవేటు స్కూల్స్ వైపు మొగ్గుచూపి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని, దీనికి తోడు పుస్తకాలు, విద్యాసామగ్రి, కల్చరల్ యాక్టివిటీస్, ఎక్స్ ట్రా కర్య్కులర్ ఆక్టివిటీస్ పేరిట వసూలు చేస్తున్నారన్నారు. అధిక ఫీజులు వసూలు, విద్య సామగ్రి అమ్మకాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు. విద్యార్థులకు బట్టి చదువులు కాకుండా, విస్తృత పరిజ్ఞానాన్ని అందించేలా చదువులు ఉండాలన్నారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు స్వయంగా పరిష్కరించుకునే అంత పరిజ్ఞానం నేర్పించాలన్నారు. నేడు సమావేశానికి హాజరైన వారు సమావేశంలో తెలియజేసిన ప్రతి అంశాన్ని తూచా తప్పకుండా పాటించాలన్నారు. కొన్ని పాఠశాలలు సీబీఎస్ఈ, ఐసిఎస్ఇ సిలబస్ అని చెప్పుకుంటున్నాయని, ఏ సిలబస్ అయినా ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడపాల్సిందేనన్నారు. అధిక ఫీజులు వసూలుపై ఎంఈఓలు, డిప్యూటీ డిఇఓలు, డీఈవో ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రైవేట్ పాఠశాలలో క్వాలిఫైడ్ టీచర్లను మాత్రమే నియమించాలని, పాఠశాల వేళలను రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మేరకు కచ్చితంగా పాటించాలన్నారు. పేద కుటుంబాల పిల్లలకు 12-1 (సి) నిబంధనలకు లోబడి ప్రైవేటు పాఠశాలల్లో 25% సీట్లు తప్పకుండా కేటాయించాలని, ఇప్పటివరకు పాఠశాలల వారీగా 25 శాతం సీట్లు భర్తీ వివరాలను వెంటనే అందజేయాలని డీఈఓను ఆదేశించారు. పేద ప్రజలకు 25 శాతం సీట్లు నిజంగా అమలు జరుగుతుందా, కాగితాలకే పరిమితం అవుతుందా అని విద్యాశాఖ అధికారులను ప్రశ్నించారు. ఖచ్చితంగా అమలు చేయకపోతే చర్యలు తప్పవని పాఠశాలల యాజమాన్యాలను హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా యోగాంధ్ర పేరిట రాష్ట్రవ్యాప్తంగా యోగా కార్యక్రమాలను చేపట్టేందుకు ఆదేశించడం జరిగిందన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతి ఒక్క పాఠశాల తప్పక రిజిస్టర్ కావాలని ఆదేశించారు. తల్లికి వందనం కూడా అమలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు జూలై 15న మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందని తెలిపారు. పేరుకే సమావేశం అన్నట్టుగా ఏర్పాటు చేస్తే కుదరదని, కచ్చితంగా పండగ వాతావరణంలో సమావేశాలను నిర్వహించాలన్నారు.

ఈ సమావేశంలో ఆర్జెడి జి.నాగమణి, డీఈఓ ఇ.నారాయణ, ఏడి సత్యనారాయణ, ఎస్ఎస్ఏ పై.ఓ జి.శ్యాంసుందర్, డిప్యూటీ డీఈవోలు భీమవరం, నరసాపురం ఎన్ రమేష్, మురళి సత్యనారాయణ, జిల్లా ఎంఈఓ ల అధ్యక్షులు రవీంద్ర, అపూసమ అధ్యక్షులు కిషోర్ కుమార్, ఎ పి ఎ ఎస్ అధ్యక్షులు మాణిక్యాలరావు, ప్రైవేట్ ఆన్ ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యం, డిప్యూటీ డిఈఓలు, ఎంఈఓలు, తదితరులు పాల్గొన్నారు.



## కీసర మండల్ రైతు భరోసా రాలేదని

# రైతుల నిరసన



**జూన్ 19 పల్లె వెలుగు దినపత్రిక** కీసర మండల కేంద్రంలో రైతు భరోసా ఇప్పటి వరకు రైతు ఖాతాలో జమ కాలేదని కీసర ప్రధాన కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ప్లకార్డులు పట్టుకొని రైతులు నిరసన తెలిపారు. మేడ్చల్ జిల్లాలో ఒక్క మూడు చింతపల్లి మండలంలో ఉన్న రైతులకు మాత్రమే రైతు భరోసా వచ్చింది. మాకు ఎందుకు రైతు భరోసా ఇవ్వరు మేము రైతులం కదా అని ఆందోళన చెందుతున్న రైతులు.అనంతరం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళిన రైతులు. ఈ కార్యక్రమంలో కీసర గ్రామానికి చెందిన రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**నాగర్ కర్నూల్ జిల్లా (జూన్ 19 పల్లె వెలుగు దినపత్రిక)** కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలలోగురువారం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు అభిమానులు కార్యకర్తలు నాయకులు ఒకరికొకరు తినిపించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ బాలాజీ సింగ్ సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ సంజీవ్ కుమార్ యాదవ్ పర్వత్ రెడ్డిమోతిలాల్ నాయక్ పుల్లయ్య ముదిగొండ రమేష్ ఎర్ర శీను తదితరులు పాల్గొనడం జరిగింది

## ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేయాలి అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా



**జూన్ 19. పల్లె వెలుగు దినపత్రిక.** దమ్మాయిగూడ: ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలని మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. గురువారం దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని చీర్యాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను మున్సిపల్ కమిషనర్ నాగమణితో కలిసి పరిశీంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులతో మాట్లాడి నిర్మాణంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణం మొదలు పెట్టి బేస్మెంట్ వరకు పూర్తి చేస్తే రూ. లక్ష అకౌంట్లో జమ అవుతాయని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం విషయంలో ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం అహ్మద్గూడ ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ చేశారా అని అడిగి తెలుసుకున్నారు. సమయానికి భోజనం పెడుతున్నారా, వసతులు ఎలా ఉన్నాయని తెలుసుకున్నారు. విద్యార్థులకు బాగా చదువు కోవాలని సూచించారు. అధికారులు సమయపాలన పాటిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈఈ బాల మురళి, డి.ఈ.ఈ భగవంత్ రావు, చీర్యాల గ్రామ పంచాయతీ కార్యదర్శి నారాయణ గౌడ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తన పార్టీకి మెడికల్ వింగ్ ప్రకటించిన హీరో విజయ్

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ తమ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేసుకునే దిశగా మరో కీలక అడుగు వేసింది. ఇందులో భాగంగా గురువారం నాడు పార్టీ ప్రత్యేక వైద్య విభాగాన్ని ప్రారంభించింది. క్షేత్రస్థాయిలో ప్రజలతో సంబంధాలను విస్తరించుకోవడం, సామాజిక సంక్షేమ కార్యక్రమాలను ముమ్మరం చేయడం అనే తమ విస్తృత వ్యూహంలో భాగంగా ఈ నిర?యం తీసుకున్నట్లు తెలుస్తోంది.

టీవీకే అధ్యక్షుడు విజయ్ ఈ మేరకు ఓ అధికారిక ప్రకటన విడుదల చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన వైద్య విభాగానికి తొలితరం ఆఫీస్ బేరర్ల వివరాలను కూడా ఆయన వెల్లడించారు. డాక్టర్ టి. శరవణన్‌ను ఈ విభాగానికి కోఆర్డినేటర్‌గా నియమించారు. పార్టీ ఆధ్వర్యంలో తమిళనాడు వ్యాప్తంగా వైద్య, ఆరోగ్య సంబంధిత కార్యక్రమాలకు ఆయన నేతృత్వం వహిస్తారు. ఈ వైద్య విభాగం కార్యకలాపాలకు తోడ్పాటు అందించేందుకు, 14 మంది వైద్య నిపుణులతో కూడిన బృందాన్ని సంయుక్త కోఆర్డినేటర్లుగా నియమించారు. వీరిలో డాక్టర్ కె. విషు?, డాక్టర్ ఎం.ఎస్. రవి, డాక్టర్ ఎ. అరుణ్ ప్రసాద్, డాక్టర్ ఎస్. నరేష్, డాక్టర్ ఎస్. అరవింద్, డాక్టర్ టి. ప్రితీంగ, డాక్టర్ ఎస్. కార్తీక్, డాక్టర్ సిత్తార్ పాండియన్, డాక్టర్ ఎం. మణిమేఘలై, డాక్టర్ ఎం. హరి, డాక్టర్ సి. జగధ, డాక్టర్ సినోరా పి.ఎస్. మోహిత్, డాక్టర్ సి. తమిళినియన్, డాక్టర్ సి. వివేక్ పాండియన్ ఉన్నారు. నూతనంగా నియమితులైన వారికి శుభాకాంక్షలు తెలుపుతూ విజయ్ మాట్లాడుతూ, "నా మార్గదర్శకత్వం, ఆదేశాల మేరకు, ముఖ్యంగా పార్టీ నిర్మాణాత్మక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలకు సంబంధించి ఈ బృందం వైద్య విభాగం బాధ్యతలను నిర్వహిస్తుంది" అని చెప్పారు. టీవీకే ప్రధాన కార్యదర్శి ఎన్. ఆనంద్ పర్యవేక్షణలో ఈ వైద్య విభాగం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. వైద్య విభాగానికి, దాని కార్యక్రమాలకు పూర్తిస్థాయిలో సహకరించాలని తమిళనాడు వ్యాప్తంగా ఉన్న టీవీకే కార్యకర్తలు, నాయకులకు విజయ్ పిలుపునిచ్చారు. "ఈ వైద్య నిపుణుల బృందం మా సామాజిక సంక్షేమ, ప్రజా సేవా లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తుందని నేను విశ్వసిస్తున్నాను" అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



# మన జీవిత పుస్తకంలోని ప్రతి పేజీలో యోగా ఉండాలి







**- ప్రతి ఒక్కరూ కామన్ యోగా ప్రోటోకాల్‌ను జీవితంలో భాగం చేసుకోవాలి**


**- సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్రాకు తొలి అడుగు యోగాంధ్ర**

**- విజయవంతంగా 30వ రోజు యోగాంధ్ర: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 19 పల్లె వెలుగు** మన జీవిత పుస్తకంలోని ప్రతి పేజీలో యోగా ఉండాలని.. ప్రతి ఒక్కరూ కామన్ యోగా ప్రోటోకాల్ యోగాను జీవన విధానంలో భాగం చేసుకోవాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. గురువారం విజయవాడ బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొని వార్డు సచివాలయాల ప్లానింగ్ కార్యదర్శులు, యోగా ఔత్సాహికులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందరరేగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్రాకు తొలి అడుగు యోగాంధ్ర అని.. 30 రోజులుగా జిల్లాలో గ్రామగ్రామాన, పట్టణాల్లో యోగా శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతన్నాయన్నారు. శరీరంలోని అన్ని వ్యవస్థలకు నూతన ఉత్తేజాన్ని ఇచ్చే శక్తి యోగాసనాలకు ఉందని, ఒత్తిడిని మన జీవితంలోకి అడుగుపెట్టనివ్వకుండా యోగాసనాలు రక్షణ కవచాల్లాగా పనిచేస్తాయన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ప్రతిరోజూ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, ఎన్‌సీసీ జిల్లా సమన్వయకర్త డా. కె.రమేష్, ఫిజికల్ డైరెక్టర్ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## 21 న యోగాంధ్ర ను విజయవంతం చేద్దాం. కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో జూన్ 19 పల్లె వెలుగు** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 21 తిరుపతి తారకరామ స్టేడియంలో నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. గురువారం తారకరామ స్టేడియంలో జరుగుతున్న పనులను అధికారులతో కమిషనర్ పరిశీలించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. గ్రౌండ్ కు వచ్చే వారందరికీ అన్ని ఏర్పాట్లు పక్కగా చేయాలని అధికారులను ఆదేశించారు. త్రాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. 21న యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో రెండు రోజులు పాటు వాకర్స్ ను అనుమతించడం లేదని తెలిపారు. జరుగుతున్న ఏర్పాట్లకు ఇబ్బంది కలగకుండా వాకర్స్ సహకరించాలని అన్నారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, పర్యాటకశాఖ ఆర్డి రమణ ప్రసాద్, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు మహేష్, మధు, శిల్ప, తదితరులు ఉన్నారు.



## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన

అహ్మదాబాద్‌లో ఇటీవల జరిగిన ఘోర ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై దర్యాప్తు కొనసాగుతోందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. జూన్ 12న సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్ కు బయలుదేరిన బోయింగ్ విమానం టేకాఫ్ అయిన క్షణాల వ్యవధిలోనే మేఘనీ నగర్‌లోని సివిల్ హాస్పిటల్ క్యాంపస్‌పై కుప్పకూలింది. ఈ దురదృష్టకర ఘటనలో పెద్ద సంఖ్యలో మరణాలు సంభవించిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) నేతృత్వంలో సమగ్ర విచారణ జరుగుతోందని పౌర విమానయాన శాఖ తెలిపింది. యూఎన్ ఐసీఏఓ (అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ) నిబంధనలకు అనుగుణంగా ఈ దర్యాప్తు సాగుతోంది. ఇందులో అమెరికా, యూకే దేశాలకు చెందిన నిపుణులతో పాటు బోయింగ్, జనరల్ ఎలక్ట్రిక్, ఎయిర్ ఇండియా ప్రతినిధులు, భారతీయ నియంత్రణ సంస్థల అధికారులు పాలుపంచుకుంటున్నారు. విమానంలో ఇంజన్ వైఫల్యం, ఫ్లాప్‌లు, లాండింగ్ గియర్ సమస్యలు, ఎలక్ట్రానిక్ లోపాలు, ఇంధన కాలుష్యం వంటి అనేక అంశాలపై దర్యాప్తు బృందం దృష్టి సారించింది.

# సారా తయారీని విడిచిపెట్టిన తయారీదారులకు ప్రత్యేక ఉపాధి..







**నాటుసారా నిర్మూలన అందరి బాధ్యత.. సారా తయారీని విడిచిపెట్టిన తయారీదారులకు రుణాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ..**

ఏలూరు,చీఫ్ బ్యూరో జూన్,19:పల్లె వెలుగునాటుసారా తయారీని విడిచిపెట్టిన తయారీదారులకు ప్రత్యమ్నాయ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పష్టం చేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో నాటుసారా నిర్మూలనకై ప్రత్యమ్నాయ ఉపాధి కార్యక్రమం కింద డిఆర్డిఏ ద్వారా అర్హులైన 40 లబ్దిదారులకు రూ. 31.40 లక్షలు రుణాలను అందజేసారు. అనంతరం నాటు సారా రహిత జిల్లాగా ఏలూరును నిలుపుతామని, నాటు సారా జోలికి వెళ్లబోమని ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ నాటుసారా జోలికి వెళ్లకుండా మంచి మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. నవోదయం 2.0 కార్యక్రమం కింద ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాటుసారా విడిచిన కుటుంబాలను ఆధుకునేందుకు వివిధ సంక్షేమ శాఖల ద్వారా సర్వే నిర్వహించి వారికి అవసరమైన ఉపాధికార్యక్రమాలు చేపట్టామన్నారు. అతి తక్కువ కాలంలోనే 40 కుటుంబాలకు రూ. 31.40 లక్షలు రుణాలు అందించగలిగామన్నారు. రుణాలు పొంది తిరిగి నాటూసారా జోలికి వెళ్లితే కఠినమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. మీ కుటుంబాల నుండి ఎక్సైజ్ అదికారులుగా ఉద్యోగాలు పొందే స్థితికి మీ పిల్లలను తీసుకురావాలన్నారు. ఐఎఎస్, ఐపిఎస్ చేయాలనుకున్నా మా దగ్గరికి మీపిల్లను తీసుకువస్తే వారికి తగిన మార్గదర్శనం అందిస్తామని భరోసా ఇచ్చారు. గౌరవంగా సమాజంలో జీవనం సాగించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ వ ృత్తిని విడిచిన కుటుంబాల్లో చదువుకున్నవారు బాజ్ మేళాలో ధరఖాస్తు చేసుకుని ఉపాధి అవకాశాలు పొందాలని కలెక్టర్ సూచించారు. నాటూసారా తయారీపై 14405 టోల్ ఫ్రీ నెంబరుకు సమాచారం అందించాలన్నారు. నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా నాటుసారా తయారీకి సంబంధించి 745 కేసులు నమోదు చేసి 754 మందిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ నాటుసారా ఆరోగ్యానికి, సమాజానికి హానికరమన్నారు. నాటుసారా జోలికి వెళ్లకుండా ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో సమాజంలో గౌరవ ప్రధంగా జీవించేందుకు చక్కటి బాటలు వేసుకోవాలన్నారు. పాల వ్యాపారమే కాకుండా మిగిలిన చక్కటి వ్యాపారం కూడా చేపట్టాలని సూచించారు. డిప్యూటీ కమీషనర్ ఆఫ్ బి. శ్రీలత మాట్లాడుతూ నాటుసారా రహిత గ్రామాల్లో ప్రత్యమ్నాయ ఉపాధి మార్గాలను జిల్లా కలెక్టర్ వారి నేత ృత్వంలో అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలో నాటుసారా తయారీకి సంబంధించి 132 కుటుంబాలను గుర్తించామని వాటిలో 40 కుటుంబాలకు ఉన్నతి, స్త్రీనిధి, బ్యాంకు రుణాలు కింద రూ. 31.40 లక్షలు అందించడం జరుగుతున్నదన్నారు. రాష్ట్రంలోనే ఆదర్శంగా నవోదయం కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లడంలో జిల్లా కలెక్టర్ అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు.

**నాటుసారా విడిచిపట్టి ప్రత్యామ్నాయ ఉపాధి చేపట్టిన పలువురు అభిప్రాయాలు..** చాట్రాయి మండలం పోతనపల్లికి చెందిన బనవాతు రాజకుమారి మాట్లాడుతూ గతంలో నాటుసారా కాసేవాళ్లమని ప్రస్తుతం ఆదారిని విడిచిపెట్టి మంచిమార్గంలో జీవించేందుకు ప్రభుత్వం అందించిన సహాయాన్ని అందిపుచ్చుకున్నామన్నారు. తన భర్త బి.టెక్, తాను బి.ఇ.డి చేశాన్నారు. ప్రస్తుతం పాడిగేదెలు పెంచుకుంటున్నామని, ప్రస్తుతం ఉన్నతి ద్వారా 50 వేలు రూపాయలు రుణం పొందామని తద్వారా పాల వ్యాపారం నిర్వహించుకుంటున్నామన్నారు. నూజివీడు మండలం ఓగిరాల తండాకు చెందిన భూక్యా రత్నకుమారి మాట్లాడుతూ నాటుసారా జోలికి వెళ్లకుండా పాలవ్యాపారం చేసుకునేందుకు నిర?యం తీసుకున్నామన్నారు. ఉన్నతి ద్వారా పొందిన రూ. 50 వేలతో ఈ వ్యాపారాన్ని అభివ ృద్ధి చేసుకుంటామన్నారు. వీటితోపాటు తమకు ఉన్న కొన్ని మేకలను పెంచుకుంటామన్నారు. నూజివీడు మండలం పోలసానిపల్లి కి చెందిన ఇంజమల విజయ్ అనే మహిళ మాట్లాడుతూ నవోదయం కింద జిల్లా కలెక్టర్ గారు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామన్నారు. తాను చిన్న వయస్సులోనే వివాహం చేశారని, తన భర్త డ్రైవింగ్ చేస్తారని చాలీచాలనీ ఆదాయంవున్న తాము పిల్లల చదువుకోసం నాటుసారా తయారీ చేపట్టామన్నారు. అయితే తమ ఇద్దరు పిల్లలు బాగానే చదువుకుంటున్నారన్నారు.

ఈలోగా నవోదం ద్వారా కిరాణాషాపు ఏర్పాటుకు రూ. 2 లక్షల రూపాయలు రుణం అందించారని దీనితో కిరాణా వ్యాపారాన్ని అభివ ృద్ధి చేసుకుంటామన్నారు. ద్వారకాతిరుమల మండలం తిరుమలంపాలెం కు చెందిన జి. ధనలక్ష్మి భర్త వెంకట్రావు ఈ కార్యక్రమానికి హాజరై కరోనా సమయంలో తప్పని పరిస్థితిలో ఆదాయం కోసం నాటుసారా జోలికి వెళ్లి తప్పుచేశామన్నారు. తిరిగి తాము ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న లక్ష రూపాయలతో కిరాణా వ్యాపారం చేసుకుని సమాజంలో గౌరవంగా జీవిస్తామన్నారు.
బుట్టాయిగూడెం మండలం కొవ్వాడకు చెంది జోగి శ్రీనివాసరావు మాట్లాడుతూ పదోతరగతి నుంచే నాటుసారా తయారీ చేపట్టానని, ప్రస్తుతం తమ వయస్సు 50 సంవత్సరాలకు చేరిందన్నారు. గత ఏడాది లోపు నాటాసారా వ్యాపారం చేశానని, అయితే తన పిల్లలు చేయవద్దని తన పిల్లలు మాన్పించారని అప్పటి నుంచి కిళ్లీకొట్టు పెట్టుకున్నానని, ప్రస్తుతం స్త్రీనిధి ద్వారా పొందిన లక్ష రూపాయలతో కిరాణా వ్యాపారం నిర్వహిస్తానన్నారు. ద్వారకాతిరుమల మండలం తిరుమలంపాలెం కు చెందిన మిడతా దుర్గారావు మాట్లాడుతూ కొంతమంది స్నేహితుల దుర్మార్గానికి బలైయి తాను నిర్వహిస్తున్న వ్యాపారాల్లో నష్టాలు సరిచూసానని, కొన్ని రాత్రులు నిద్రలేకుండా తిండి లేకుండా జీవిస్తున్న సమయంలో తన భార్య బలవంతంతో నాటుసారా వ్యాపారం ప్రారంభించానన్నారు. ప్రస్తుతం ఆ మార్గం నుంచి స్త్రీనిధి కింద అందిస్తున్న లక్ష రూపాయలతో పాడి అభివ ృద్ధి చేసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్. సూర్యచంద్రరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎ. ఆవులయ్య, అసిస్టెంట్ కమీషనర్లు కె.వి.ఎన్. ప్రభుకుమార్, ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ జి. పాండురంగారావు, డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు, పలువురు ఎక్సైజ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర కార్యక్రమానికి పగడ్బందీ ఏర్పాట్లు చేయండి

**పెండింగ్ ఉన్న యోగా వేదికలు నమోదు కావాలి**

**క్లీన్ మైండ్-క్లీన్ బాడీ స్వచ్ఛఆంధ్ర-స్వర్ణాంధ్రలో కూడా**

**భాగస్వామ్యం కావాలిల్లి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



నంద్యాల ప్రతినిధి. జూన్ 19 . పల్లె వెలుగు0ంత ):యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాలు నుంచి మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, స్పెషల్ ఆఫీసర్లతో యోగాంధ్ర సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. వీడియో కానారేన్స్ హాలులో జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందఠరేగా జిల్లా కేంద్రంలోని టేక్కె మార్కెట్ యార్డులో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా పెండింగ్ ఉన్న యోగా వేదికలను సాయంత్రం నాటికి పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు. విశాఖపట్నంలో ఏ తరహాలో యోగా ప్రక్రియలు నిర్వహిస్తారో అదే తరహాలో జిల్లా, యోగ వేదికల వద్ద యోగా ప్రక్రియలు నిర్వహించేలా లింక్ ఇవ్వడం జరుగుతుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దిష్ట యోగ ప్రదేశాలకు ఉ.6:15 గం.లకు ప్రజలు వచ్చేలా చూడాలన్నారు. యోగ సాధన జరిగే చోట తప్పనిసరిగా యోగ సాధన చేసే వారి ఫొటోస్ తీసి అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొనేలా వారిని ఆహ్వానించాలన్నారు. అదేవిధంగా పాఠశాలలు, కళాశాలలో కూడా విద్యార్థులు పెద్ద ఎత్తున యోగా కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వఛ్ఛ ఆంధ్ర స్వరా?ంధ్ర కార్యక్రమం కూడా 21వ తేదీ శనివారం నాడు క్లీన్ మైండ్ క్లీన్ బాడీ అనే థీమ్ తో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏ ప్రదేశంలో అయితే యోగ కార్యక్రమాలు చేయడానికి ఏర్పాట్లు చేశారో అదే ప్రదేశంలో పరిశుభ్రం చేసి సదరు ఫోటోలను యాప్ లో అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.




# పోలవరంలో డీ వాటరింగ్ ప్రారంభం



**పూజ చేసిన జలవనరుల శాఖ , ఎం ఈ ఐ ఎల్ అధికారులు**

**త్వరలో గ్యాప్ 1 నిర్మాణ పనులు ప్రారంభం**


**ప్రస్తుతం కొనసాగుతున్న మట్టి తవ్వకం పనులు**

పోలవరంచీఫ్ బ్యూరో, జూన్ 19 పల్లె వెలుగు పోలవరం ప్రాజెక్ట్ లో కీలకమైన ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యామ్ (ఈ సి ఆర్ ఎఫ్) నిర్మాణ పనులు చేపట్టేందుకు అనువుగా ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్ ల మధ్య నిల్వ ఉన్న నీటిని తోడివేసే పనిని గురువారం ప్రారంభించారు. పోలవరం ప్రాజెక్ట్ ఈఈ డి.శ్రీనివాస్, మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎం ఈ ఐ ఎల్) జనరల్ మేనేజర్ గంగాధర్ ఈ సందఠరేగా డీ వాటరింగ్ జరిగే ప్రాంతంలో పూజలు నిర్వహించారు. ఆ తరువాత నీటి తోడకాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మోటార్ల ద్వారా ప్రారంభించారు. పోలవరం ప్రాజెక్ట్ గ్యాప్ 1 నిర్మించాలంటే ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్ల మధ్య నిర్మాణ ప్రాంతంలో నీటి లెవల్ తక్కువగా ఉండాలి. ప్రస్తుతం అక్కడ 16 మీటర్ల కంటే ఎక్కువ నీటి లెవల్ ఉంది. అది 15 మీటర్ల కంటే తక్కువకు చేరే వరకు నీటి తోడకాన్ని చేపడతారు. ఈ సి ఆర్ ఎఫ్ లో భాగంగా గ్యాప్ 1 నిర్మాణాన్ని ఆ వెంటనే చేపడతారు. నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అనువుగా ప్రస్తుతం మట్టి తవ్వకం పనులు గ్యాప్ 1 నిర్మాణ ప్రాంతంలో జరుగుతున్నాయి. ప్రస్తుతం నీటి నిల్వలను తగ్గించేందుకు శక్తీ వంతమైన మోటార్లను వాడుతున్నారు. 80 హార్స్ పవర్ సామర్థ్యం ఉన్న మొత్తం 180 మోటార్లను నీటి తోడకానికి వినియోగించనున్నారు. ఇప్పటికే 86 మోటార్లను సిద్ధం చేశారు. తొలిరోజు 15 మోటర్లతో నీటి తోడకం ప్రారంభించారు. నీటి తోడకం పెంచేందుకు మోటర్లను క్రమక్రమంగా పెంచుకుంటూ పోతామని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు.



# అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి






**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. జూన్ 19. (పల్లె వెలుగు ):ఈనెల 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేసేలా జిల్లా అధికారులు సమిష్టి క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కానారేన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.వీడియో కానారేన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులతో మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా, విజయవంతంగా నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న యోగ ప్రదేశాల రిజిస్ట్రేషన్ లను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి యోగా శిక్షకులను కూడా కేటాయింపు చేయాలన్నారు. అన్ని గ్రామ, మండల, మున్సిపల్, జిల్లా ప్రదేశాల్లో ఉ.6:30గం.లకు అందరూ హాజరై, ఫోటోలు తీసేలా చూడాలన్నారు.యోగ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రజా ప్రతినిధులకు ఆహ్వానాలు అందజేయాలన్నారు. అదే విధంగా జిల్లా అధికారులు సంబంధిత కార్యాలయపు సిబ్బంది అందరూ కూడా యోగ కార్యక్రమంలో పాల్గొవాలన్నారు. యోగా శిక్షణా ఇచ్చిన గురువులకు సర్టిఫికెట్స్ అందజేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యాసంస్థలు, కళాశాలలోని విద్యార్థులందరూ యోగా కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేలా చూడాలని డిఈఓ, డివిఈఓ లను కలెక్టర్ ఆదేశించారు. టేక్కే మార్కెట్ యార్డులో 21వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించేందుకు అవసరమైన చేయాలని నంద్యాల ఆర్డీఓ, మున్సిపల్ కమీషనర్ లను కలెక్టర్ ఆదేశించారు.అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ 21వ తేదీన అంతర్జాతీయ యోగా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ట్రయల్స్ రన్ నిర్వహించి పకడ్బందీ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అనంతరం వెన్యూ రిజిస్ట్రేషన్స్, పూరైన ట్రైనింగ్స్, ఏర్పాటు చేస్తున్న సదుపాయాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# వికలాంగులు, వృద్ధుల కోసం జిల్లాలో ప్రత్యేక శిబిరాల ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



నంద్యాల ప్రతినిధి. జూన్ 19 . పల్లె వెలుగు ):వికలాంగులు మరియు వ ృద్ధులకు అవసరమైన సహాయాలు, ఉపకరణాలు సాయపరికరాలు ఉచితంగా అందించేందుకు జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిబిరాలు నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి చొరవతో కేంద్ర ప్రభుత్వానికి చెందిన అదిప్ పథకం కింద, ఆర్టిఫిషియల్ లింబ్స్ మానుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈనెల 26వ తేదీ నంద్యాల మున్సిపల్ టౌన్ హాలులో, 28వ తేదీ నందికొట్కూరు మండల పరిషత్ కార్యాలయంలో, జులై 1వ తేదీ ఆళ్లగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 4వ తేదీ ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 8వ తేదీ బనగానపల్లి మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 11వ తేదీ డోన్ మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 15వ తేదీ పాణ్యం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ శిబిరాలు ఉదయం 11:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడతాయన్నారు. ఈ శిబిరాల నిర్వహణకు అవసరమైన సాంకేతిక నిపుణులను తక్షణమే నియమించాలని అలింకో ప్రతినిధులకు సూచించామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రభుత్వ పథకాలు పొందుటలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించుటకు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్

వై ఎస్ ఆర్ కడపచీఫ్ బ్యూరో, జూన్ 19పల్లె వెలుగురాష్ట్రం లో రీ సర్వే పూర్తి కాబడిన గ్రామముల యందు జాయింట్ పట్టాదారులు గా నమోదు కాబడియున్న రైతులు , ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయిన అన్నదాత సుఖీభవ", "తల్లికి వందనం" మొదలైన పథకము లను పొందుటలో ఎదురుకొనుచున్న ఇబ్బందులు తొలగించుటకు గాను ప్రభుత్వము ప్రత్యేక సబ్ డివిజన్ డ్రైవ్ ను చేపట్టినదని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి గాను. రెవెన్యూ డిపార్ట్మెంట్ సబ్ డివిజన్ సేవ కొరకు నిర్ధారించిన రూ ఎఎ 500/- రుసుముకు మినహాయింపు ఇచ్చి కేవలము నామ మాత్రపు ధరఖాస్తు రుసుము రూ ఎఎ 50/- సంబందిత గ్రామ సచివాలయము లలో చెల్లించిన యెడల , జాయింట్ పట్టా దారుల భూములను ఉచితముగా సబ్ డివిజన్ చేయబడును. ఈ ఉచిత సేవ సదవకాశము ఈ జూన్ 30 వ తేదీ లోపు ధరఖాస్తు చేసుకొన్న వారికి మాత్రమేనని జిల్లా జాయింట్ కలెక్టర్ వారు ఆ ప్రకటనలో తెలిపారు..

# యోగాంధ్ర కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి.

### వీడియోకానారేన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జెసి. పి. ధాత్రిరెడ్డి..

ఏలూరుచీఫ్ బ్యూరో,జూన్,19:పల్లె వెలుగు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు అమరావతిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుంచి గురువారం యోగాంధ్ర కార్యక్రమం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కానారేన్స్ నిర్వహించారు. ఏలూరు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈనెల 21వ తేదీన నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి విజయవంతం చేయాలన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటుచేసుకునే విధంగా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. వీడియోకానారేన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి అదికారులతో మాట్లాడుతూ జిల్లాలోని 605 సచివాలయాల పరిధిలో 5445 ప్రాంతాల్లో ఈనెల 21వ తేదీన ప్రభుత్వం నిర్ధేశించిన యోగా ప్రోటోకాల్ ను నిర్వహించాలన్నారు. పేర్లు నమోదు చేసుకున్న పౌరులందరూ పాల్గొనేలా చొరవ చూపాలన్నారు. జిల్లాలో ఇంతవరకు 8,53,111 మంది యోగాంధ్ర కార్యక్రమం యాప్ లో తమపేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. ఆయా ప్రాంతాల్లో యోగాభ్యాసన కార్యక్రమంలో పాల్గొన్న వారిలో 6,29,191 మందికి సర్టిఫికెట్లు జారీచేయడం జరిగిందని, 1,82,644 మందికి ఎక్స్ లర్స్ సర్టిఫికెట్లు జారీచేశారన్నారు. అదే విధంగా ఈనెల 21వ తేదీన ఏలూరు నగరంలో జిల్లాస్థాయి యోగా కార్యక్రమాన్నిసుమారు 6 వేల మందితో సర్. సి.ఆర్. రెడ్డి డిగ్రీ కళాశాల గ్రౌండ్స్ లో నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఏలూరులోని ఇండోర్ స్టేడియం, ఎఎస్ఆర్ స్టేడియంలో కూడా యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ ఓ వి.



విశ్వేశ్వరరావు, జిల్లాపరిషత్ సీఈఓ శ్రీహరి, డిఆర్డిఏ పీడీ విజయరాజు, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఎ. భానుప్రతాప్, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, సెట్ వెల్ సీఈఓ కె.ఎస్. ప్రభాకర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి ముక్కంటి, ఆర్ఐఓ యోహాన్, ఆయుష్ డిడి లక్ష్మి శారద, డిఎంహెచ్ఓ డా.ఆర్. మాలిని, జిల్లా బి.సి. సంక్షేమ అధికారి ఆర్.వి. నాగరాణి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు పొందుటలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించుటకు స్పెషల్ డ్రైవ్:

### జిల్లా జాయింట్ కలెక్టర్ పి దాత్రి రెడ్డి



ఏలూరుచీఫ్ బ్యూరో, జూన్, 19 పల్లె వెలుగు సర్వే పూర్తి కాబడిన గ్రామముల యందు వెబ్ ల్యాండ్ 2.0 లో జాయింట్ పట్టాదారులుగా నమోదు కాబడిన భూ యజమానులు వారియొక్క భూములను విభజన చేయుటకు ప్రభుత్వంవారు నిర్దేశించిన 500 రూపాయల రుసుమును పూర్తిగా మినహాయించి ఉచితముగా ఈ సేవను పొందుటకు అవకాశము కల్పించడమైనదని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి చెప్పారు. . దీనికి గాను కేవలము నామమాత్రపు దరఖాస్తు రుసుము 50 రూపాయలను గ్రామ సచివాలయము నందు చెల్లించి జూన్ 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకొనవలసినదిగా జేసీ ధాత్రిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సదవకాశమును జాయింట్ పట్టాదారులు అందరూ ఉపయోగించుకుని జాయింట్ పట్టాలను విడివిడిగా విభజన చేయించుకోవలసినదిగా కోరారు. దీనివలన ప్రభుత్వ సంక్షేమ పథకములైన "అన్నదాత సుఖీభవ", "తల్లికి వందనం" మరియు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకములకు అర్హులుగా గుర్తించబడతరణి, కావున జాయింట్ పట్టాదారులుగా నమోదు కాబడిన భూ యజమానులు జాయింట్ పట్టా విభజన కొరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలసినదిగా జేసీ తెలిపారు

# జిల్లాలో పెద్దఎత్తున అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

### ప్రతీ గ్రామ/వార్డ్ సచివాలయం, మండల, మునిసిపల్,జిల్లా స్థాయిలో నిర్వహించాలిలి జిల్లావ్యాప్తంగా 9 లక్షల మంది పాల్గొనేలా చర్యలు తీసుకోవాలిలి ఆహ్లాదకరమైన వాతావరణంలో, పాల్గొనేవారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలి:- అధికారులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశం

ఏలూరు,చీఫ్ బ్యూరో జూన్, 19 పల్లె వెలుగు : ఈనెల 21 వ తేదీన జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాంతాలలోనూ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు పెద్దఎత్తున నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల నిర్వహణ, తల్లికి వందనం పథకాలపై గురువారం అధికారులతో టెలి కానారేన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందరరేగా కలెక్టర్ వేటురిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలననుసరించి ఈనెల 21 వతేదీన అంతర్జాతీయ యోగా దినోత్సన్ని జిల్లాలోని అన్ని గ్రామ/వార్డ్ సచివాలయాలు, గ్రామ, మండల, మునిసిపల్, జిల్లా స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమం నిర్వహణకు పటిష్టమైన ప్రణాళిక రూపొందించుకుని అమలు చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా 9 లక్షల మంది యోగాభ్యాసన కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాస్థాయిలో ఏలూరులో 3 ప్రదేశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవంలో 5 వేల మంది చొప్పున యోగాభ్యాసన చేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామ,వార్డ్ సచివాలయ పరిధిలో ఏ ప్రాంతంలో కార్యక్రమం నిర్వహిస్తున్నారు, ఎంతమంది ప్రజలు పాల్గొంటున్నారన్న వివరాలను యోగాంధ్ర యాప్ లో వెంటనే నమోదు చేయాలని, ప్రతీ ప్రదేశంలోనే కార్యక్రమం నిర్వహణకు నోడల్ అధికారిని నియమించాలన్నారు.



కార్యక్రమాన్ని ఒక ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, కార్యక్రమంలో పాల్గొనే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. తల్లికి వందనం పథకం అర్హులైన తల్లులందరికీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం పెండింగ్లో ఉన్న తల్లుల ఈ-కేవైసి వెంటనే పూర్తి చేయాలనీ, అభ్యంతరాలపై అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు

## హరినగరంలో ప్రజలకు సికిల్ సెల్, అనీమియా, అతిసార వ్యాధులపై అవగాహన



రుద్రవరం ప్రతినిధి జూన్ 19 (పల్లె వెలుగు ): రుద్రవరం మండలం ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) వైద్య అధికారి డాక్టర్ శ్రీజ రెడ్డి ఆధ్వర్యంలో హరి నగరంలో ప్రజలకు సికిల్ సెల్, అనీమియా, అతిసార వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా డాక్టర్ శ్రీజ రెడ్డి మాట్లాడుతూ, సికిల్ సెల్, అనీమియా, అతిసార వంటి వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్రామ ప్రజలకు వివరించారు. అంతేకాకుండా, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా వీటిని నివారించవచ్చని ఆమె సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో బాలింతలకు అందించే పౌష్టికాహారం మెనూ గురించి, అలాగే ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు అందించే పోషకాహారం గురించి కూడా ఈ కార్యక్రమంలో వివరించారు. ఈ అవగాహన సదస్సులో సూపర్వైజర్ మల్లేశ్వరమ్మ, ఏఎన్ఎం సరళ కుమారి, ఆశా వర్కర్ లక్ష్మీదేవితో పాటు గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఆరోగ్యం పట్ల మరింత అవగాహన కలిగిందని నిర్వాహకులు తెలిపారు.

## ప్రభుత్వ క్రీడా పాఠశాలల ఎంపికలను ప్రారంభించిన ఎంఈఓ.



కేసముద్రం, జూన్ 19(పల్లె వెలుగు :తెలంగాణ ప్రభుత్వం హకీంపేట, కరీంనగర్, అదిలాబాద్ క్రీడా పాఠశాలల ఎంపికలను గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ లో ఎంఈఓ కాలేరు యాదగిరి ప్రారంభించారు. ఈ సందరరేగా ఎంఈఓ మాట్లాడుతూ క్రీడా పోటీలు తొమ్మిది విభాగాలలో నిర్వహిస్తారని, ప్రతి విద్యార్థి ఇందులో పాల్గొని ఉత్తీర?త సాధించి రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఇక్కడ ఎంపికైన వారు ఈనెల 24న జిల్లాలో జరిగే ఎంపిక పోటీలకు హాజరు కావాలని సూచించారు. కాగా మండలం నుండి సుమారుగా 26 మంది విద్యార్థిని, విద్యార్థులు క్రీడా పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, ఫిజికల్ డైరెక్టర్స్ డాక్టర్. కొమ్ము రాజేందర్, కొప్పుల శంకర్, దామల్ల విజయ చందర్, పద్మ, మధు తదితరులు పాల్గొన్నారు.



## కార్మికులకు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన చెల్లించడంలో నిర్లక్ష్యం.

### సంక్షేమ బోర్డు ఏర్పాటు లేక హక్కులు కోల్పోతున్న కార్మికులు ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న



కేసముద్రం, జూన్ 19 పల్లె వెలుగు : ప్రధానమంత్రి ఎక్స్ లెన్స్ అవార్డు పొందిన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లో పనిచేస్తున్న కార్మికులకు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన చెల్లించడంలో మార్కెట్ పాలకవర్గం, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అన్నారు. గురువారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ యార్డులో కార్మికులను ఉద్దేశించి ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కు సంవత్సరానికి సుమారు 8 కోట్ల రూపాయలని వస్తున్నా కార్మికులకు లాభం లేదన్నారు. కార్మిక ప్రయోజనాల పట్టింపు లేనట్టు మార్కెట్ అధికారులు వ్యవహరిస్తున్నారని, ఇది సమంజసం కాదన్నారు. పాలకులు అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పలుమార్లు ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లినా ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయకపోవడం మూలంగా కార్మికులకు హక్కులు లేకుండా పోయాయని, నిరంతరం ఎన్నో ప్రమాదాల మధ్య కార్మికులు పని చేస్తున్నా వారికి ప్రయోజనాలు కల్పించడంలో నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నారని, వీటి సాధన కొరకు ఉద్యమాలే శరణ్యం అని, కార్మికులందరూ పోరాటాలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వేల్పుల వెంకన్న, గుగులోతు రాజు, రమణబోయిన సురేష్, గద్దల సాలయ్య, బోడ వీరన్న నాయక్, ధారావత్ వీరన్న నాయక్, గుగులోతు లక్ష్మణ్, నేరడ వీరస్వామి, అందే భాస్కర్, పుల్లన్న, మురళి తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం మైనంపల్లి అనుచరులం పై నిగా పెట్టి ఫోన్ టాంపరింగ్ చేయడం సిగ్గుచేటు

### మైనంపల్లి హనుమంతరావు అనుచరులు గుండా నిరంజన్







మల్కాజిగిరి పల్లె వెలుగు 19: మైనంపల్లి అనుచరులం పై నిగా పెట్టి ఫోన్ ట్యాంపరింగ్ చేయడం అప్పటి ప్రభుత్వం సిగ్గుచేటైన పని అని మైనంపల్లి హనుమంతరావు అనుచరులు గుండా నిరంజన్ అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు ప్రస్తుత మెదక్ ఎమ్మెల్యే రోహిత్ బాబు ఫోన్ టాంపరింగ్ లే కాకుండా ప్రధాన అనుచరులైన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్,గుండా నిరంజన్,కపిల్ ల ఫోన్లను ట్యాంపరింగ్ చేసినట్లు అధికారులు నిర్ధారించారు. ఫోన్ టాంపరింగ్ విచారణలు జరుగుతున్న తరుణంలో మైనంపల్లి అనుచరులైన గుండా నిరంజన్ ను బుధవారం ఫోన్ టాపరింగ్ కేసులను దర్యాప్తు చేస్తున్న పోలీసులు విచారించారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న మైనంపల్లి హనుమంతరావు అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే అయితే గత ప్రభుత్వ అప్రజాస్వామికం విధానాల వలన అధికారులు ప్రజా ప్రతినిధులు కూడా నేటి ప్రభుత్వంతో విచారణను ఎదుర్కొంటున్నారు.విచారణ అనంతరం గుండె నిరంజన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నేడు ప్రజాపాలన కొనసాగుతుందని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను,గుట్టుచప్పుడు కాకుండా ఎన్నో అరాచకాలను చేసిందని వాటి అన్నిటిని కూడా రేవంత్ రెడ్డి సర్కారు బయటకి తీస్తుందని తెలిపారు.మైనంపల్లి అనుచరులం పై నిగా పెట్టి ఫోన్ ట్యాంపరింగ్ చేయడం అప్పటి ప్రభుత్వం సిగ్గుచేటైన విధానంగా చెప్పారు.దమ్మున్న నాయకుడు మైనంపల్లి హనుమంతరావు అని వారి అంచలమైన మా ఫోన్లను కూడా వారి అధికారానికి ఎక్కడ దెబ్బ వస్తుందో అని భయంతో ఇలాంటి చట్ట వ్యతిరేక విధానాలకు కేసీఆర్ ప్రభుత్వం అప్పుడు పూనుకుందని చెప్పారు. ఇలాంటి విషయాలన్నిటి పైన రేవంత్ రెడ్డి సర్కార్ సరైన విచారణ చేపడుతుందని చేపట్టాలని కోరుతున్నట్లు వారు తెలిపారు.

## లెబనాన్ లో హిజ్బుల్లా కమాండర్ ను హతమార్చిన ఇజ్రాయెల్

మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) గురువారం సంచలన ప్రకటనలు చేస్తూ, లెబనాన్‌లో హిజ్బుల్లా కీలక కమాండర్‌ను హతమార్చామని, అదే సమయంలో ఇరాన్‌లోని వ్యూహాత్మక అణు స్థావరాలపై భీకర దాడులు ప్రారంభించామని వెల్లడించింది. 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరిట ఈ దాడులు కొనసాగుతున్నాయని, ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిర్వీర్యం చేయడమే తమ లక్ష్యమని ఐడీఎఫ్ స్పష్టం చేసింది. ఈ పరిణామాలతో ప్రాంతీయ ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి.

**హిజ్బుల్లా కమాండర్ ఖారిస్ ఖతం** దక్షిణ లెబనాన్‌లోని నబతియా ప్రాంతంలో బుధవారం రాత్రి జరిపిన లక్షిత వైమానిక దాడిలో హిజ్బుల్లా యాంటీ-ట్యాంక్ కమాండర్ మహమ్మద్ అహ్మద్ ఖారిస్‌ను మట్టుబెట్టినట్లు ఐడీఎఫ్ గురువారం 'ఎక్స్' వేదికగా ధ ృవీకరించింది. ఖారిస్, ఇజ్రాయెల్‌పై అనేక దాడులకు ప్రణాళిక రచించాడని, ముఖ్యంగా ఏప్రిల్ 26న మౌంట్ డోవ్ వద్ద జరిగిన యాంటీ-ట్యాంక్ ఫైరింగ్‌లో షరీఫ్ సుఅద్ మరణానికి సూత్రధారి అని ఐడీఎఫ్ ఆరోపించింది. ఇరాన్ అండదండలతో హిజ్బుల్లా సాగిస్తున్న ఉగ్రవాద కార్యకలాపాలను సహించేది లేదని ఇజ్రాయెల్ హెచ్చరించింది.

## దళితులను అణగదొక్కే ప్రయత్నం చేయొద్దు.

### అన్ని రంగాలలో వారిని ఎదగనిద్దాం. దళితులపై కుట్రలను తిప్పి కొడతాం. ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి జెల్లంపల్లి పవన్.



కేసముద్రం, జూన్ 19( పల్లె వెలుగు : కేసముద్రం మండలంలో అగ్రవర? నాయకులు, దళితులను అణగదొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని, వారిని అన్ని రంగాలలో ఎదగనివ్వాలని కేసముద్రం మండల ప్రధాన కార్యదర్శి జెల్లంపల్లి పవన్ అన్నారు. ఈ సందరరేగా గురువారం పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వంమని, మనం మాటల్లో గప్పాలు పలుకుతాం కానీ కేసముద్రం మండలంలో అందుకు భిన్నంగా అగ్రవరా?లు వ్యవహరించే తీరును చూస్తుంటే అర్థమవుతుందన్నారు. దళితులు ఆర్థికంగా, వ్యాపార పరంగా, రాజకీయంగా ఎదుగుతుంటే కొంతమంది అగ్రవర? నాయకులు జీరి?ంచుకోలేకపోతున్నారు. ఇంకెన్నాళ్లు అణిచివేతకు గురి కావాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో దళితులను ఎదగనిద్దాం, బ్రతకనిద్దాం అంటూ హితవు పలికారు. దళితులపై అగ్రవరా?లు చేసే కుట్రలను ఖచ్చితంగా భవిష్యత్తులో తిప్పికొడతామంటూ హెచ్చరించారు.

## గిరిజన రైతుల భూములకు పట్టాలు ఇవ్వాలి.

### గిరిజనుల సమస్యల పరిష్కారానికి వేం కృషి చేయాలి

### ఎల్ హెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్.



కేసముద్రం, జూన్ 19 పల్లె వెలుగు : గిరిజన రైతులకు ఉన్న పోడు, అటవీ భూములకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ అన్నారు. గురువారం ధన్నసరి, సబ్ స్టేషన్ తండాలో ఎల్ హెచ్ పి ఎస్ కేసముద్రం మండల అధ్యక్షుడు అజ్మీర బాలునాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన గతంలో ఉన్న ప్రభుత్వ పాలనలా కాకుండా అర్హులైన, భూభారతిలో దరఖాస్తు చేసుకున్న గిరిజన రైతులందరికీ అటవీ, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి చొరవ తీసుకొని కేసముద్రం మండలంలోని గిరిజనుల సమస్యల పరిష్కారానికి క ృషి చేయాలని రమేష్ నాయక్ కోరారు. మండల అధ్యక్షుడు అజ్మీర బాలునాయక్ మాట్లాడుతూ కేసముద్రంలో ఉన్న గిరిజనలు దాదాపుగా అటవీ, పోడు భూములను కలిగి ఉన్నారని, వారికి గత ప్రభుత్వంలో తీవ్ర అన్యాయం జరిగి ఇప్పటివరకు అటవీ, పోడు భూములకు పట్టాలు రాక రైతు భీమా, రైతు భరోసా విషయంలో తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల అధ్యక్షులు జరుపల విజయ్, కేసముద్రం మండల జనరల్ సెక్రెటరీ భూక్య సురేష్ నాయక్, రవీందర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలను బలోపేతం చేయడమే ప్రభుత్వం లక్ష్యం.








**మహిళలు ఆర్థిక స్వావలంబన చెందాలి.**
**జగ్గన్నపేట గ్రామంలో కుట్టుమిషన్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో కుట్టు మిషన్లు, ధ్రువపత్రాల పంపిణీ.**
**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూన్ 19 మహిళా సంఘాలను బలోపేతం చేసి వారికి ఆర్థిక స్వావలంబన చేకూర్చడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ములుగు జిల్లాలోని జగ్గన్నపేట గ్రామం ఆశ్రమ జూనియర్ కళాశాల ప్రాంగణం లో కుట్టు మిషన్ ఉచిత శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్, ధ్రువపత్రాలను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలసి పంపిణీ చేశారు. ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ చాలా మంది నైపుణ్యం లేని కారణంగా ఉపాధికి దూరంగా ఉంటున్నారని, దూర ప్రాంతాలకు పనికోసం వెళ్ళి మళ్ళీ ఇంటికి వెనుతిరిగి వస్తున్నారని, ఈ పరిస్థితి దృష్టిలో పెట్టుకొని మహిళలు ఉన్నదగ్గరనే ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఆలోచనతో వారికి ఈ కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళల అభివృద్ధి కొరకు కట్టుబడి పనిచేస్తున్నదని అన్నారు. వివిధ పాఠశాలల్లో అవసరమైన మేరకు ఏకరూప దుస్తులను మహిళా సంఘాలకు ఆర్డర్ ఇచ్చి వారి ద్వారా విద్యార్థులకు బట్టలు కుట్టించడం ద్వారా మహిళా సంఘాలకు దాదాపు 30 కోట్ల రూపాయల లాభం వారికి చేకూర్చడం జరిగినదని తెలిపారు. భవిష్యత్తు లో రాబోయే విద్యాసంస్థలలోని పిల్లలకు కూడా మహిళా సంఘాల ద్వారానే బట్టలు కుట్టేలా వారికి ఆర్డర్ లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 15 సం.ల నుండి 60 సం.ల లోపు వయస్సున్న మహిళలు అందరూ తప్పకుండా మహిళా సంఘాలలో చేరాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు ఆర్థిక చేయూత కొరకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, అందులో భాగంగానే మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ లు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, బస్సులు, సోలార్ విద్యుత్తు ఉత్పత్తి అవకాశాలను అందించడం జరుగుతుందని అన్నారు. మహిళలు ప్రభుత్వ సహకారాన్ని వినియోగించుకొని ఉన్నతంగా ఎదగాలని, తద్వారా తెలంగాణ ప్రగతి పథంలో నడిచేలా మనమంతా ముందడుగు వేద్దామని అభిలషించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మహిళలను ఆర్థికంగా పరిపుష్టం చేసే ఉద్దేశ్యంతో మంత్రివర్యులు ప్రత్యేక చొరవతో జగ్గన్నపేట గ్రామంలో వినూత్నంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. నైపుణ్య శిక్షణ ఇవ్వడమే కాకుండా శిక్షణతో పాటు ఉపాధి కల్పించినప్పుడు మాత్రమే అది సార్థకం అవుతుంది. ఇలాంటి ఒక మంచి కార్యక్రమం ఇంతటితోనే ఆగిపోకుండా వివిధ కంపెనీలతో ఒప్పందం చేసుకొని ప్రతిభావంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి నెలవారీ ఆదాయం కూడా చేకూరేలా చూసి ఈ కార్యక్రమాన్ని పరిపూర?ం చేయడం జరుగుతున్నదని ఇప్పటికే 3 కంపెనీలతో మాట్లాడటం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జిల్లా సంక్షేమ అధికారి తుల రవి గారు మాట్లాడుతూ జిల్లాలో మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క చొరవతో జగ్గన్నపేట గ్రామంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని జిల్లా మహిళా సాధికారత కేంద్రం ములుగు ఆధ్వర్యం లో డేటా ప్రో సంస్థ శిక్షణ సహకారంతో గత నెల రోజులుగా గ్రామంలోని అర్హులైన 175 మంది మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ అందించడం జరిగినదని అన్నారు.జిల్లా కలెక్టర్ అనునిత్యం మమ్మల్ని వెన్నంటి నడిపి ఈ కార్యక్రమం విజయవంతం చేసేలా ప్రోత్సహించారని అన్నారు. అనంతరం డేటాప్రో సంస్థ నిర్వాహకులు రవీందర్ మాట్లాడుతూ మంత్రివర్యులు సీతక్క ప్రత్యేక చొరవతో ఇంతటి భారీ కార్యక్రమాన్ని చేపట్టి జిల్లా మహిళా సాధికారతా కేంద్రం ములుగు నేతృత్వం లో మా డేటాప్రో సంస్థ ద్వారా విజయవంతము గా ఇట్టి కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇంతటి అవకాశం ఇచ్చినందుకు మంత్రికి, జిల్లా కలెక్టర్ కు ఈ సందరరేగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం లబ్దిదారులకు మొదటి విడతగా 75 కుట్టు మిషన్ లను మంత్రి అందచేశారు. అనంతరం %×జణూ% ములుగు ప్రాజెక్టు %జణూా% శిరీష ఆధ్వర్యంలో అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమం లో భాగంగా స్థానిక అంగన్వాడీ కేంద్రం లో చేరిన చిన్నారులకు మంత్రి సీతక్క , కలెక్టర్ లు అక్షరాభ్యాసం చేశారు. పిల్లలు మంత్రి సమక్షంలో ఎంతో ఉల్లాసంగా పాటలు పాడి వినిపించారు. పిల్లల ఉత్సాహాన్ని చూసి మన అంగన్వాడీ పిల్లలు కార్పోరేట్ కు ధీటుగా ఉత్సాహంగా చదవడం ఎంతో సంతోషంగా ఉందని సిబ్బందిని మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమాధికారి తుల రవి, డి ఎస్ పి రవీందర్, ట్రైబల్ వెలేార్డ్ డి పోచం, ఎం పి డి రామక్రిష?, జిల్లా మహిళా సాధికారతా కేంద్రం ( డి హెచ్ ఈ డబ్ల్యూ ) డి ఎం సి రమాదేవి, డిసిపిఓ జె. ఓంకార్, ఐ సి డి ఎస్ ములుగు ప్రాజెక్టు పరిధిలోని వివిధ సెక్టార్ల సూపర్వైజర్లు, జిల్లా మహిళా సాధికారతా కేంద్రం, డిసిపిఓ , సిహెచ్ఎల్ , సఖి, డేటాప్రో సంస్థల సిబ్బంది, శిక్షణ లో పాల్గొన్న మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

**నిరసన ప్రదర్శించిన బీసీ సంఘాలు**




మంచిర్యాల 19 జూన్ (పల్లె వెలుగు) గురువారం హాజీపూర్ మండల కేంద్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు ఈ సందరరేగా బీసీ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి జిల్లాలో జరిగిన బిసి డిక్లరేషన్ సభలో తాము అధికారంలో వస్తే బీసీ రిజర్వేషన్లు 42% పెంచి వాటిని ఏబిసిడి గ్రూపులుగా వర్గీకరిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి దాదాపు 18 నెలలు కావస్తున్న ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్య వైఖరి దాటవేసే ధోరణి అవలంబిస్తుందని తెలిపారు. అలాగే మాట్లాడుతూ జులై లేదా ఆగస్టులో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని పత్రికల ద్వారా ప్రకటనలు తెలియజేస్తుంది బీసీ సంఘాలుగా మేము ఆ ప్రకటనను వ్యతిరేకిస్తున్నాం. రాజ్యాంగంలో ఆర్టికల్ 243 %ఙ% (6) ప్రకారం స్థానిక సంస్థల రిజర్వేషన్లు పెంచి అధికారం ఆయా రాష్ట్రాలకు ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి పై నెపం నేడుతుంది దీన్ని ఖండిస్తున్నా%శీ%. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు బీసీ డీక్రరేషన్లు హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు అలా చేయలేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ , సీనియర్ నాయకులు తుమ్ముల మధుసూదన్ , నాయకులు విజయ్ సమ్మ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.



కేసముద్రం, జూన్ 19(పల్లె వెలుగు:కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంట్ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి లు మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశానికి విశ్వసనీయత కలిగిన, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసే నిజమైన ప్రజా నాయకులు, రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్యం బలపడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ రవాణా అథారిటీ మెంబర్ రావుల మురళి, మాజీ ఎంపీపీ జడ్పీటీసీ సురేందర్, భూక్య మల్సూర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఓలం రమేష్, వసంత రావు, ఎండీ ఆయూబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు, మాజీ సర్పంచ్ వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కళ్ళెం శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్, నూకల వెంకటేశ్వర్లు, నరేటి కొమురయ్య, పోలపల్లి వెంకటరెడ్డి, సామ సుధాకర్, గండి శ్రీనివాస్, నాయకులు బాలు, ఎండీ తాజోద్దీన్, రషీద్ ఖాన్, ఎండీ నవాజ్, తరాల సుధాకర్, బోడ విక్కి, శేఖర్ రెడ్డి, ఎలందర్, బాల, హనుమ, బధ్య, శ్రీనివాస్, యాకాంతచారి, పరకాల కుమార్, ముజ్జు షేక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట అఖిల్, సామల నరసయ్య, అజిత్ రెడ్డి, నియోజవర్గ ఉపాధ్యక్షుడు హరి కృష?, మండల ఉపాధ్యక్షుడు ఎండీ సమీర్, సుందర్ వెంకన్న, మామిడిచెట్టు మల్లయ్య, తోట సుధాకర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పరిజ్ఞానంతో విద్యార్థులకు విద్యాబోధన.







**బోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి.**
**చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలి.**
**బండారుపల్లి మోడల్ స్కూల్ లో కంప్యూటర్ ల్యాబ్ ఆవిష్కరణ.**
**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు ) జూన్ 19 : జిల్లాలో నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన అందించడం జరుగుతుందని, విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు చదువుకుంటూనే చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖమంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని బండారుపల్లిలోని పి ఎం శ్రీ మోడల్ స్కూల్ లో **రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి,** గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి **చందర్ లతో కలసి పాఠశాలలో కొత్తగా కంప్యూటర్ ల్యాబ్ ని ప్రారంభించారు.** ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గత సంవత్సరం పలు కంపెనీల సహకారంతో పాఠశాలలోని విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా విద్యా బోధన చేయడానికి అవకాశాలను మెరుగుపరచడం జరిగిందని అన్నారు. విద్యార్థులకు త్వరగతిన ఇంగ్లీష్ రావడానికి కంప్యూటర్లు ఎంతగానో దోహదపడుతున్నాయని, ప్రతి ఒక్కరికి

ఎంత జ్ఞానం ఉన్నప్పటికీ ఇంగ్లీష్, కంప్యూటర్ జ్ఞానం లేని పక్షంలో అంత వృధా అవుతుందని, రానున్న రోజులలో స్వఛరేద సంస్థల సహకారంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ లను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ములుగు లాంటి గిరిజన ప్రాంతంలోని విద్యార్దులు చదువులో బాగా రానిస్తూనే పాఠశాల స్థాయి నుండే సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకొని, అభివృద్ధి చెందిన ఇతర ప్రాంతాల విద్యార్దులకు ధీటుగా

**ఉన్నత స్థానంలో స్థిరపడాలని మంత్రి ఆకాంక్షించారు.**

ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ మంత్రి సీతక్క చొరవతో ఇనోాసేస్ సంస్థ చే కంప్యూటర్లను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు విద్యలో ఎంత ఎత్తు ఎదిగిన ఒదిగి ఉండాలని, పదిమందికి సహాయం చేసేలా, మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు, ఇతరులు గౌరవించే విధంగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు పెంపొందించే విధంగా సంబంధిత ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. పాఠశాలకు చేరుకున్న మంత్రికి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం 10 కంప్యూటర్లు కలిగి ఉన్న ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యారులకు పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దేవకి, మండల విద్యాధికారి తిరుపతి, డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ జయదేవ్, కో ఆర్డినేటర్ అర్షం రాజు, సాంబయ్య, పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఆళ్ళగడ్డ డీఎస్పీ ప్రమోద్ నీ కలిసిన జాతీయ మానవ హక్కుల కమిషన్ ఎన్ హెచ్ ఆర్ సి. బృందం



శిరివెళ్ళ :-పల్లె వెలుగు ఆళ్ళగడ్డ పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ప్రమోద్ నీ జాతీయ మానవ హక్కుల కమిషన్ బృందం గురువారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా డీఎస్పీ ప్రమోద్ కు పట్టు శాలువా కప్పి , పూల బోకెలను. ఎన్ హెచ్ ఆర్ సి. బృందం అందజేశారు. అనంతరం. ఎన్. హెచ్.ఆర్.సి బృంద సభ్యులు మీడియా తో మాట్లాడుతూ... ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో డీఎస్పీ ప్రమోద్ విధుల పట్ల చేస్తున్న కృషినీ కొనియాడారు. ప్రజల భద్రత , చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా చూస్తున్నారని తెలిపారు. అలాగే విద్యార్థులు , యువత మాదక ద్రవ్యాలకు పాల్పడకుండా , మైనర్లు టూ వీలర్స్ ను రోడ్ల పైకి వచ్చి నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారని , ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని డీఎస్పీ ప్రమోద్ ను కోరినట్లు తెలిపారు. అందుకు డీఎస్పీ ప్రమోద్ కూడా సానుకూలంగా స్పందించినట్లు వారు పేర్కొన్నారు. అంతే కాకుండా . ఎన్.హెచ్. ఆర్.సి.కింద చేస్తున్న సేవలను మెచ్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ బృందం సభ్యులు సిద్ధంరెడ్డి నాగేశ్వర రెడ్డి , ఉల్లి గుర్రప్ప యువరాజు , రామ్ భూపాల్ రెడ్డి , మోహన్ లు , తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న బ్లాక్ బాక్స్ లను విదేశాలకు పంపిస్తారంటూ వార్తలు... కేంద్రం స్పందన

**జూన్ 12న అహ్మదాబాద్ లో ఘోర విమాన ప్రమాదం**
**274 మంది దుర్మరణం**
**బ్లాక్ బాక్స్ లు స్వాధీనం**
**బ్లాక్ బాక్స్ లు దెబ్బతినడంతో కష్టసాధ్యంగా మారిన డేటా విశ్లేషణ!**
**వాటిని విదేశాలకు పంపించే అవకాశాలున్నాయంటూ వార్తలు**

ఇటీవల ప్రమాదానికి గురైన ఏఐ171 విమానానికి చెందిన కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ (సివిఆర్), డిజిటల్ ఫ్లైట్ డేటా రికార్డర్ (డిఎఫ్‌డిఆర్)లను విశ్లేషణ కోసం విదేశాలకు పంపుతున్నట్లు వస్తున్న వార్తలపై కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ గురువారం స్పష్టత ఇచ్చింది. ఈ విషయంలో ఇప్పటివరకు ఎలాంటి నిర?యం తీసుకోలేదని తేల్చి చెప్పింది. “ప్రమాదానికి గురైన ఏఐ171 విమానం నుంచి సేకరించిన సివిఆర్/డిఎఫ్‌డిఆర్‌లను విశ్లేషణ కోసం విదేశాలకు పంపుతున్నట్లు కొన్ని మీడియా సంస్థల్లో వార్తలు వచ్చాయి. అయితే, ఈ ఫ్లైట్ రికార్డర్లను ఎక్కడ డీకోడ్ చేయాలనే దానిపై అన్ని సాంకేతిక, భద్రతాపరమైన అంశాలను క్షుణ?ంగా అంచనా వేసిన తర్వాతే ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) నిర?యం తీసుకుంటుంది,” అని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది. ఇలాంటి సున్నితమైన విషయాలపై ఎలాంటి ఊహాగానాలకు తావివ్వవద్దని, దర్యాప్తు ప్రక్రియను నిబద్ధతతో, వృత్తి నైపుణ్యంతో కొనసాగేందుకు సహకరించాలని అన్ని వర్గాలను పౌర విమానయాన మంత్రిత్వ శాఖ కోరింది. విమానం కూలిపోయిన మరుసటి రోజు, అంటే జూన్ 13న, ప్రమాద స్థలం నుంచి సివిఆర్, డిఎఫ్‌డిఆర్‌లు కలిగిన ఒక యూనిట్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత జూన్ 16న మరో సెట్‌ను కూడా కనుగొన్నారు. ఈ తరహా విమానాల్లో రెండు బ్లాక్ బాక్స్ సెట్లు ఉంటాయని మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో వివరించింది. ప్రస్తుతం కొనసాగుతున్న దర్యాప్తు విషయంలో పూర్తి పారదర్శకతకు కట్టుబడి ఉన్నామని, ప్రయాణికుల భద్రత, సౌకర్యాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ నిర్దేశిత నియమ నిబంధనల ప్రకారమే నడుచుకుంటామని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది

# ఫ్రాన్స్ లో భారత్-ఫ్రెంచ్ సంయుక్త సైనిక విన్యాసాలు ప్రారంభం

భారత్, ఫ్రాన్స్ దేశాల మధ్య ద్వైపాక్షిక రక్షణ సహకారాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ‘శక్తి’ సైనిక విన్యాసాల ఎనిమిదో విడత ఫ్రాన్స్‌లోని క్యాంప్ లార్జాక్‌లో గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ విన్యాసాల్లో ఇరు దేశాల నుంచి 90 మంది సైనికులతో కూడిన బృందాలు పాల్గొంటున్నాయి. భారత బృందంలో జమ్మూకశ్మీర్ రైఫిల్స్‌తో పాటు ఇతర విభాగాల సైనికులుండగా, ఫ్రెంచ్ దళాలకు 13వ ఫారెన్ లీజియన్ హాఫ్-బ్రిగేడ్ ప్రాతినిధ్యం వహిస్తోంది. ఐక్యరాజ్యసమితి చార్టర్ పరిధిలో, ఉప సంప్రదాయ వాతావరణంలో (ప్రత్యేక పరిస్థితుల్లో) సంయుక్త కార్యకలాపాలు చేపట్టడంపై ఈ విడత విన్యాసాల్లో ప్రధానంగా దృష్టి సారించారు. ఇరు దేశాల సైన్యాల మధ్య పరస్పర అవగాహన, కార్యాచరణ సమన్వయం, కార్యాచరణ సామర్థ్యాన్ని పెంపొందించడం, వ్యూహాత్మక నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం ఈ విన్యాసాల ముఖ్య ఉద్దేశ్యమని ఉన్నతాధికారులు తెలిపారు. భారత బృందానికి కల్నల్ హెచ్.వి. కాలియా నాయకత్వం వహిస్తున్నారు. ప్రారంభోత్సవంలో భారత సైనిక ప్రతినిధి బ్రిగేడియర్ వీరేశ్ థాపర్, ఫ్రెంచ్ అధికారులు పాల్గొన్నారు. ‘శక్తి’ విన్యాసాలు భారత్-ఫ్రాన్స్ మధ్య దౌత్య, రక్షణ సంబంధాలను మరింత పటిష్టం చేస్తాయని, ప్రపంచ శాంతి, స్థిరత్వం పట్ల ఉమ్మడి నిబద్ధతను పునరుద్ఘాటిస్తాయని రక్షణ వర్గాలు విశ్వాసం వ్యక్తం చేశాయి. ఈ కసరత్తులు ఇరు దేశాల సైనిక దళాల మధ్య లోతైన సహకారాన్ని, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నాయి.

# రైతు భరోసా విజయోత్సవాలు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం.

**కేసముద్రం, జూన్ 19(పల్లె వెలుగు :** రైతు భరోసా నిధుల విడుదల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కేసముద్రం మండల కేంద్రంలో రైతు భరోసా విజయోత్సవాలలో భాగంగా మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కేసముద్రం మండలానికి చెందిన 13620 మంది రైతులకు రూ.11 కోట్ల 83 లక్షలు రైతుల ఖాతాలో రైతు భరోసా జమ చేసిన సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీతో పాటు రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర అలాగే సన్న రకం ధాన్యానికి 500 బోనస్, రైతు భరోసా అందించి రైతులకు ఎంతో మేలు చేసిందన్నారు. ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ రవాణా అథారిటీ మెంబర్ రావుల మురళి, మాజీ జడ్పీటీసీ కదిర సురేందర్, భూక్య మల్సూర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఓలం రమేష్, వసంత రావు, ఎండీ ఆయూబ్ ఖాన్,



చింతకుంట్ల యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు, మాజీ సర్పంచ్ వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కళ్ళెం శ్రీనివాస్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు కొండ సురేష్, నూకల వెంకటేశ్వర్లు, నరేటి కొమరయ్య, గండి శ్రీనివాస్, సామ సుధాకర్, పోలేపల్లి వెంకట్ రెడ్డి, బాలు, ఎండీ తాజోద్దీన్, రషీద్ ఖాన్, ఎండీ నవాజ్, తరాల సుధాకర్, బోడ విక్కి, శేఖర్ రెడ్డి, ఎలెందర్, బాల, హనుమ, బధ్య, శ్రీనివాస్, యాకాంతచారి, పరకాల కుమార్, ముజ్జు షేక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట అఖిల్, సామల నరసయ్య, అజిత్ రెడ్డి, నియోజవర్గ ఉపాధ్యక్షుడు హరికృష?, మండల ఉపాధ్యక్షుడు ఎండీ సమీర్, సుందర్ వెంకన్న, మామిడిచెట్టు మల్లయ్య, తోట సుధాకర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రవరంలో ఎంఆర్‌పీఎస్ గ్రామ కమిటీల ఏర్పాటుకు పిలుపు

### జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజుకు ఘన స్వాగతం




**రుద్రవరం ప్రతినిధి జూన్ 19 పల్లె వెలుగు ):** మాల మహానాడు (ఎంఆర్‌పీఎస్) జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజుకు రుద్రవరం మండల కేంద్రంలో గురువారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ స్థాయిలో ఎంఆర్‌పీఎస్ కమిటీలను ఏర్పాటు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మున్నంగి నాగరాజు రాక సందర్భంగా, ఎంఆర్‌పీఎస్ కార్యకర్తలు మరియు అభిమానులు రుద్రవరం అమ్మవారిశాల కూడలి నుండి గ్రామపంచాయతీ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొని, జాతీయ అధ్యక్షుడికి జైకొట్టారు. ఈ సందర్భంగా మున్నంగి నాగరాజు మాట్లాడుతూ, దళితుల హక్కుల సాధనలో గ్రామ స్థాయి కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. గ్రామాల్లో ఎదురయ్యే సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ఈ కమిటీలు కృషి చేయాలని ఆయన సూచించారు. ఎంఆర్‌పీఎస్ లక్ష్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం ప్రతి గ్రామంలోనూ బలోపేతమైన కమిటీలు ఉండాలని తెలిపారు.

# ప్రవేయిట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి

**బనగానపల్లె జూన్ 19 పల్లె వెలుగు** నంద్యాల జిల్లాలో కొనసాగుతున్న ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల అధిక ఫీజుల దోపిడీని అరికట్టేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని రాయలసీమ విద్యార్థి సంఘాల అధ్యక్షుడు బందెల ఓబులేసు డిమాండ్ చేశారు గురువారంతన కార్యాలయంలో ఓబులేసు మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తూ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల ఫీజు దోపిడీపై మండిపడ్డారు. ఈ ఫీజు దోపిడీని అరికట్టాల్సిన విద్యాశాఖ అధికారులు ఆ పాఠశాలలపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం అన్నారు.విద్యా సంవత్సరం లపారంభం అవడమే ఆలస్యం పుస్తకాల అమ్మకాలకు నిలయాలుగా మారుతున్నాయి.విద్యా వ్యాపారంగా ,ప్రయివేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యజామాన్యాల తీరు మోసపూరితంగా ఉందని ఆయన అన్నారు..అంతేకాకుండా విద్యార్థల నుండి వేలకు వేలు లక్షల రూపాయలు విద్యార్థుల



తల్లిదండ్రుల నుండి దండుకుంటున్నారు.అలాగే విద్యా హక్కు చట్టం అనేది వారికి వర్తించనట్టు వ్యవహరించడం వారికి అలవాటైందని ఆయన అన్నారు.జూన్ విద్యా సంవత్సరం మొదలైన రోజు నుండి ఈరోజు వరకు మండల విద్యాధికారులు గాని జిల్లా విద్యాధికారులు గాని ఇప్పటి వరకు ప్రయివేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులు దోపిడీ అలాగే పాఠశాల లో పుస్తకాలు అమ్మకాలు జరుగుతుంటే తనిఖీలు చేయకపోవడం వారి నిర్లక్ష ధోరణికి ఇదే ఉదాహరణ,అని ఆయన అన్నారు. లిమా మూళ్ల మత్తులో విద్యాశాఖాధికారులు తీరు స్పష్టంగా ఉందని ,అంతేకాకుండా కనీసం సౌకర్యాలు లేకున్న వేలకు వేలు అలాగే లక్షలరూపాయలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఫీజులను విద్యా సంస్థల యజామాన్యాలు జలగలాగా పీల్చుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అందుచేత విద్యార్థుల భవిష్యత్తు ను కాపాడాలాని రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని అంతేకాకుండా భవిష్యత్తు లో విద్యార్థుల సమస్యలపైన రాజీలేని పోరాటాల కు సిద్ధం కావాలని బందేల ఓబులేసు పిలుపునిచ్చారు.ఈ సమావేశానికి అన్ని విద్యార్థి సంఘాల నాయకులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు

## పొలం పిలుస్తుంది కార్యక్రమం

### రేగడగూడూర్, వేల్పనూరులో నిర్వహణ..



**పల్లె వెలుగు వెలుగోడు:** మండలంలోని రేగడగూడూర్ మరియు వేల్పనూరు గ్రామాల్లో గురువారం “పొలం పిలుస్తుంది” కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఏవో స్వాతి మాట్లాడుతూ రైతులకు పంటల పరిరక్షణ, ఖర్చుల నియంత్రణ, సమయానుకూలమైన వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించారు .విత్తన శుద్ధి చేయడం వలన మొదటి నెల రోజుల పాటు పంటలు తెగుళ్ళ, పురుగుల నుంచి రక్షణ పొందుతారని తెలిపారు. అలాగే ఎర పంటలు (ట్రాప్ క్రాప్స్), కంచ పంటలు వేయడం ద్వారా పురుగుల ఉధృతి గమనించి అవసరమైన మందుల పిచికారి చేయవచ్చని సూచించారు. దీనివల్ల అధికంగా ఖర్చులు చేయకుండా వ్యవసాయంలో లాభాలు పొందవచ్చని స్పష్టం చేశారు.ప్రాంతంలోని రైతులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. వ్యవసాయ శాఖ అధికారుల సహకారంతో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం రైతుల్లో మంచి స్పందన కలిగించింది.

# జూన్ 21న యోగా దినోత్సవాన్ని అందరు భాగస్వాములై విజయవంతం చేద్దాం

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: చీఫ్ బ్యూరో జూన్ 19 పల్లె వెలుగు** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21న జిల్లా వ్యాప్తంగా నిర్వహించే యోగా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలి.

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21న యోగ కార్యక్రమాల నిర్వహణపై కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాల్ నుండి ఎంపీడీవోలు, తహాసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వీడియో కానారేన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21న యోగా కార్యక్రమాల నిర్వహణకు మండల ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని సంబంధిత అధికారులు మండల స్థాయి అధికారుల సమన్వయంతో పనిచేసి 21వ తేదీన 4,835 లొకేషన్స్ లో జరిగే యోగా కార్యక్రమాలు విజయవంతం చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. యోగాభ్యాసనకు రిజిస్టర్ చేసుకున్న ప్రతి ఒక్కరిని యోగా కార్యక్రమంలో పాల్గొనే విధంగా చూడాలన్నారు. సంబంధిత మండల స్థాయి అధికారులను సచివాలయ కేంద్రాలకు పంపించి గుర్తించిన లొకేషన్ లో 21వ తేదీన ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు తప్పనిసరిగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించి సంబంధిత వీడియో, ఫోటోలను అప్లోడ్ చేయాలన్నారు. యోగా కార్యక్రమ నిర్వహణలో అలసత్వం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈరోజు రేపు యోగా కార్యక్రమం నిర్వహణపై అధికారులందరూ దృష్టి పెట్టాలన్నారు. జిల్లా కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్లో జూన్ 21న నిర్వహించే యోగా కార్యక్రమం ఏర్పాట్లపై జిల్లా



కలెక్టర్ సమీక్ష. జూన్ 21న జిల్లా కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్లో 5 వేల మందితో నిర్వహించే యోగా కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లు, విద్యార్థినీ, విద్యార్థులు హాజరుపై సంబంధిత అధికారులు, విద్యాసంస్థల యాజమాన్యాలతో కలెక్టర్ సమీక్షించారు. శనివారం నిర్వహించే యోగా కార్యక్రమానికి హాజరయ్యే కళాశాలల, పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు తప్పనిసరిగా వైట్ టీ షర్ట్ గాని లేదా లైట్ కలర్ డ్రెస్ కానీ ధరించి రావాలన్నారు. శనివారం ఉదయం 6 గంటలకు విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యే విధంగా విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. యోగాంధ్ర యాప్ లో రిజిస్టర్ చేసుకున్న యోగ అభ్యాసకులు తప్పనిసరిగా ఈ యోగా కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ వీడియో కానారేన్స్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, ఆర్డిఓ కే ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా టూరిజం అధికారి ఎ.అప్పారావు, గ్రామ వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ఈ.నారాయణ, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, జిల్లా పరిశ్రమల శాఖాధికారి యు. మంగపతి రావు, ఆర్టీవో బి. ఉమామహేశ్వరరావు జిల్లా వైద్య శాఖ అధికారి జి గీతా బాయి, వివిధ విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం

### వైఎస్ఆర్సిపి నాయకుడు చల్లా సూర్య ప్రకాష్ రెడ్డి

**బనగానపల్లె జూన్ 19 పల్లె వెలుగు** జగన్ అంటే నమ్మకమని చంద్రబాబు అంటే మోసం అని మరోసారి రుజువైందని వైయస్సార్ పార్టీ నాయకులు చల్లా సూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం అవుకు మండలంలోని ఉప్పలపాడు గ్రామంలోని ఆయన స్వగృహం లో ఐదు కోట్ల మంది ఆంధ్ర రాష్ట్ర



ప్రజలకు చంద్రబాబు ప్రభుత్వం వెన్నుపోటు పొడిచి ఏడాదికాలం సందర్భంగా బుక్ లెట్ ను ఆవిష్కరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా సూర్య ప్రకాశ్ రెడ్డి ,అవుకు మండల వైఎస్సార్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాలు రెడ్డి ,జిల్లా వైయస్సార్ పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, జూనుంతల భాస్కర్ రెడ్డి,చల్లా గురివి రెడ్డి,కొండమనాయుని పల్లె నారాయణ రెడ్డి, కొండమనాయునిపల్లె నీలకంఠేశ్వర రెడ్డి, వెంకటేశ్వర్లు (కర్రె ఎంకిరెడ్డి) తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్ల సూర్య ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ నాడు కరోనా కష్టకాలంలో సైతం ప్రజలకు సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిది అందుకే రాష్ట్ర ప్రజలకు జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం అంటున్నారని సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న ఘనత నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుది నాడు అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటింటికి అందించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డిది పేద విద్యార్థులు సైతం మెడికల్ విద్యను అభ్యసించాలని 17 మెడికల్ కాలేజీలను తీసుకువచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డిది అయితే నేడు మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుది,ర్యాంకులు వచ్చినా కూడా మెడికల్ సీట్లు రాక నీట్ విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ వైఎస్ఆర్ పార్టీ శ్రేణులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, నాడు అమ్మ ఒడిలో వెయ్యి రూపాయలు తగ్గిస్తే జగన్ కు టాక్స్ కడుతున్నారంటూ నానా హంగామా చేసిన లోకేష్ నేడు తల్లికి వందనం లో 2000 రూపాయలను తగ్గిస్తే అది ఎవరి ఖాతా లోకి వెళ్లిందో అర్థం కావడం లేదు అన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పుల విభాగంలో డాక్టర్ శిల్ప నిర్వాకం

## విధులు పట్ల నిర్లక్ష్యం మరో గర్భవతి మృతి

### విధుల నుంచి తొలగించాలి బి ఎస్ పి డిమాండ్

**డోన్, జూన్ 19.( పల్లె వెలుగు :** గురువారం డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి కాన్పు కాన్పుల కోసం వివిధ గ్రామీణ ప్రాంత ప్రజలు డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి చాలామంది గరవేతులు బాలింతలు వివిధ ఆరోగ్య సమస్యల పై ప్రజలు నిత్యం వస్తు ఉంటారు అయితే కాన్పుల విభాగంలో పనిచేస్తున్నటువంటి డాక్టర్ శిల్ప నిర్లక్ష్య కారణంగా ఒక మహిళ ఈరోజు కాల్పు చేసే క్రమంలో నిర్లక్ష్యంగా వహించినందుకు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని బహుజన సమాజ్ పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట విజయభాస్కర్, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివన్న బి ఎస్ పి రిపబ్లికల్ పార్ట్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు టి జయరాం డోన్ మండల అధ్యక్షులు కోటకొండ సుదర్శన్ ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ శిల్ప డిప్యూటేషన్ పై డోన్ లోని ఉంటూ పేషంట్లపై నిర్లక్ష్యం కారణంగానే ఆమె మరణించడం జరిగింది ఇలా ఏమైనా జరిగిన సందరాళ్లో ఏదో ఒక రూపంలో అధితులను మేనేజ్ చేసుకుని వారు ఇలానే కొనసాగడం సర్వ సాధారణ అయిపోయింది గతంలో కూడా ఒక గరవేతికి ఆపరేషన్ చేసే సందర్భంలో యూరిన్ పేగుని కట్ చేయడం వల్ల చూడకుండా కుట్లు వేయడం వలన ఆ గరవేతి కడుపు ఉబ్బి మరణించడం జరిగింది. అదేవిధంగా చాలామంది నిర్లక్ష్యం వహించడం జరుగుతుంది వివిధ ప్రైవేట్ హాస్పిటల్ పంపించడం కోసం గరవేతులు కాన్పుకాని వస్తే ఉమ్మినీరు తక్కువ ఉంది బిపి డౌన్ అవుతుంది బేబీ మెడకు పేగులు చుట్టుకున్నాయి బేబీ అడ్డం తిరిగింది వివిధ ఎన్నో కారణాలు చెప్పడం వలన బాధితులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురై చేసేది ఏమీ లేక డాక్టర్లు చెప్పింది వేదం అని తెలుసుకుని వాళ్ళ ప్రాణాలను భయభ్రాంతులకు గురవుతూ తప్పని పరిస్థితుల్లో వారికి సంబంధించిన రెఫర్ చేసిన ఆసుపత్రికి పోయే పరిస్థితి ఏర్పడుతోంది కాబట్టి ఈ మధ్యకాలంలోనే ఆమెకు నెలలు కాకముందుకే సిజరిన్ చేయాలని చెప్పేసి సమాధానం చెప్తే బాధితులు ఓకే అన్నాక జిల్లా ఆఫీసర్ వచ్చి మరి విచారితల సందర్భంలో ఇప్పుడే నెల కాలేదు కదా పది రోజులు టైం ఉంది అమ్మాయికి డెలివరీ కావడానికి మీరు ఎందుకు ఇంత ముందుగానే సిజరిన్ చేయడానికి కోరుకుంటున్నారు అని



చెప్పేసి చెప్పడం వలన వాళ్ళు మరీ కొన్ని రోజులు ఇంటి దగ్గర ఉండి ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే తర్వాత కర్నూల్ కి రిఫర్ చేయడం జరిగింది. ఇట్లా అక్కడ వచ్చినటువంటి మహిళలు అక్కడ ఉన్నటువంటి డాక్టర్ శిల్ప గారు మిగతా డాక్టర్లు అందరు నిర్లక్ష్య కారణంగా ఇలా చాలా జరుగుతా ఉన్నాయి పేషెంట్లు కూడా చాలా సందరాళ్లో వాళ్ళు గాంఢ్రించడం కూడా జరుగుతా ఉంది వీటి పైన విచారణ చేసి డాక్టర్ శిల్పపై చట్టపరమైన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలా జరగకుండా మరో ప్రాణం బలవకుండా విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ గారి దృష్టికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ గారి దృష్టికి తీసుకెళ్తామని సందర్భంగా వారు తెలిపారు.

## కుప్పం పోలీస్ స్టేషన్ వద్ద మహిళలు ధర్నా

**చిత్తూరు జిల్లా బ్యూరో, పల్లె వెలుగు జూన్ 19 :** కుప్పం మండలం, జరుగు గ్రామంలో ఈనెల 12న భూ తగాదాలతో శాంతమ్మ సుబ్రహ్మణ్యం, కుటుంబ సభ్యులు ఘర్షణ పడ్డారు. దీంతో పరస్పరం కుప్పం పోలీసులకు ఫిర్యాదు చేసుకోవడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే తమపై దాడి చేసిన వారి పేర్లు లిఖితపూర్వకంగా రాసి ఫిర్యాదు రూపంలో ఇచ్చిన కుప్పం పోలీసులు ఎఫ్ఐఆర్ లో వారి పేర్లు నమోదు చేయలేదని శాంతమ్మ కుటుంబ సభ్యులు గురువారం పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు.





## తెలంగాణలో డిగ్రీ అడ్మిషన్ల గడువు పొడిగింపు

### మూడు దశలుగా తెలంగాణలో డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ

తెలంగాణలో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ‘డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్-తెలంగాణ’ (దోస్త్) మూడో విడత రిజిస్ట్రేషన్ల గడువును పొడిగిస్తూ రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర?యం తీసుకుంది. విద్యార్థులు మరియు డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్ల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు ఈ నిర?యం తీసుకున్నట్లు మండలి గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. పొడిగించిన గడువు ప్రకారం, అభ్యర్థులు ఈ నెల 25వ తేదీ వరకు మూడో విడత దోస్త్ రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు. అదేవిధంగా, ఆన్‌లైన్‌లో వెబ్ ఆప్షన్లను నమోదు చేసుకునేందుకు కూడా జూన్ 25వ తేదీ వరకు అవకాశం కల్పించారు. ఈ మేరకు ఉన్నత విద్యామండలి సంబంధిత ఉత్తర్వులను జారీ చేసింది. రాష్ట్రంలో డిగ్రీ ప్రవేశాల ప్రక్రియను దోస్త్ ద్వారా మూడు విడతలుగా చేపడుతున్న విషయం తెలిసిందే. తాజా నిర?యంతో, ఇంకా దరఖాస్తు చేసుకోని విద్యార్థులకు మరో అవకాశం లభించినట్లయింది. గడువు పొడిగింపు నిర?యం పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల ఆర్థిక దోపిడీని అరికట్టాలి

**విద్యను సామాన్య మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉంచాలి -యూనిఫామ్, బుక్స్, షూ, టై, బెల్టు, లను స్కూల్లో విక్రయించే విద్యా సంస్థలను సీజ్ చేసి గుర్తింపు రద్దు చేయాలి.**

**ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్**

బేతంచెర్ల జూన్ 19 పల్లె వెలుగు ).

బేతంచర్ల లో సామాన్య మధ్యతరగతి విద్యార్థులకు విద్యను అందని ద్రాక్షగా మారుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహములలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌ.కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి గారికి వినతి పత్రం సమర్పించి అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ మాట్లాడుతూ కేవలం ధనార్జనే ధ్యేయంగా విచ్చలవిడిగా అడ్మిషన్, స్కూల్ ఫీజు మేము నిర?యించిందే ఫీజు అని లక్షల రూపాయలను తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తున్నారని విద్య సంస్థ లో యూనిఫామ్, బుక్స్, షూ, టై, బెల్టు, విద్యాసంస్థలను అంగళ్లుగా మార్చి వ్యాపారం నిర్వహిస్తుంటే విద్యాశాఖ అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో నిద్రపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కనీస మౌలిక వసతులు, అర్హులైన ఉపాధ్యాయులు లేకుండానే నిర్వహిస్తుంటే అధికారులలో కనీస స్పందన కరువైందని ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఆర్థిక దోపిడిని అరికట్టి యూనిఫామ్ బుక్స్ షూ టై బెల్టు లను విక్రయించే విద్యాసంస్థలను సీజ్ చేసి గుర్తింపు రద్దు చేయాలని కోరారు అనంతరం స్పందించిన శాసనసభ్యులు ఎంఈఓ సోమశేఖర్ గారిని పిలిచి విషయం తెలుసుకొని విద్యా వ్యాపారానికి అడ్డుకట్ట వెయ్యాలని ఆదేశించారు పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులు ఎల్లకృష?,మధు, విజయ్, సమీర్, ఖదీర్ తిరుపాలు, మున్నా, మధుకృష? తదితరులు పాల్గొన్నారు



## ఆళ్లగడ్డడిఎస్పి కె ప్రమోద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ సభ్యులు



ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 19 పల్లె వెలుగు ప్రజలు స్వేఛగా జీవించేలా వారి హక్కులను హరించే విధంగా ఉండరాదని స్వేఛగా, ప్రతి ఒక్కరూ వారి ప్రాథమిక హక్కులతో జీవించేలా చూడాలని కోరుతూ గురువారం ఆళ్లగడ్డ డి.ఎస్.పి.కె ప్రమోద్ ను మర్యాదపూర్వక కలిసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ కమిషన్ సభ్యులు ఈ సందరరేగా ఆయనను శాలువతో సన్మానించారు అలాగే చాగలమర్రి గ్రామానికి చెందిన హుస్సేనమ్మ అనే మహిళ నిప్పంటుకుని గాయాలతో బాధపడుతూ ఇక్కడ ఇక మీదట పని చేయలేను నాకు చావే శరణ్యమని ఒక సెల్ఫీ తీసిన విషయం తెలుసుకొని 48 గంటల్లో ఏజెంట్లతో మరియు సంబంధిత అధికారులతో మాట్లాడి మస్కట్ నుండి ఆ మహిళను రప్పించిన విధానం గొప్పదని కొనియాడుతూ డీఎస్పీ ప్రమోద్ కు అభినందనలు తెలిపారు.ఈ సందరరేగా ఆళ్లగడ్డ డీఎస్పీ కె ప్రమోద్ సానుకూలంగా స్పందిస్తూ నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ కమిషన్ తరుపున మంచి కార్యక్రమాలు చేపట్టి పోలీసుల్ని ఫ్రెండ్లీ పోలీస్ గా కలుపుకొని పోవాలని హ్యూమన్ రైట్స్ వారిని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్ధంరెడ్డి నాగేశ్వర రెడ్డి గారితో పాటు మెంబర్లు దోర్నిపాడు యువరాజు, చాగలమర్రి రామ భూపాల్ రెడ్డి, రుద్రవరం మోహన్, సిరివెళ్ల గుర్రప్ప పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి కాన్పుల విభాగంలో డాక్టర్ శిల్ప నిర్వాకం

**విధులు పట్ల నిర్లక్ష్యం మరో గర్భవతి మృతి**

**విధుల నుంచి తొలగించాలి బి ఎస్ పి డిమాండ్**

డోన్, జూన్ 19.( పల్లె వెలుగు : ప్రభుత్వ ఆసుపత్రికి కాన్పు కాన్పుల కోసం వివిధ గ్రామీణ ప్రాంత ప్రజలు డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి చాలామంది గరవేతులు బాలింతలు వివిధ ఆరోగ్య సమస్యల పై ప్రజలు నిత్యం వస్తూ ఉంటారు. అయితే కాన్పుల విభాగంలో పనిచేస్తున్నటువంటి డాక్టర్ శిల్ప నిర్లక్ష్యం కారణంగా ఒక మహిళ గురువారం కాన్పు చేసే క్రమంలో ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని బహుజన సమాజ్ పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట విజయభాస్కర్, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివన్న,బి ఎస్ పి రిపబ్లికల్ పార్ట్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు టి జయరాం, డోన్ మండల అధ్యక్షులు కోటకొండ సుదర్శన్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ డాక్టర్ శిల్ప డిప్యూటేషన్ పై డోన్ ప్రభుత్వ ఆసుపత్రి లో ఉంటూ పేషంట్లపై నిర్లక్ష్యం కారణంగానే ఒక మహిళ మరణించడం జరిగిందని, ఇలా జరిగిన సందరాల్లో ఏదో ఒక రూపంలో భాధితులను మేనేజ్ చేసుకుని వారు ఇలానే కొనసాగడం సర్వ సాధారణ అయిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో కూడా ఒక గరవేతికి ఆపరేషన్ చేసే సందరరేలో యూరిన్ పేగుని కట్ చేసి, చూడకుండా కుట్లు వేయడం వలన ఆ గరవేతి కడుపు ఉబ్బి మరణించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదేవిధంగా చాలామంది నిర్లక్ష్యం వహించడం జరుగుతుంది వివిధ ప్రైవేట్ హాస్పిటల్ పంపించడం కోసం గరవేతులు కాన్పుల కోసమని ప్రభుత్వ ఆసుపత్రి కి వస్తే వస్తే ఉమ్మినీరు తక్కువ ఉందని,బిపి డౌన్ అవుతుందని, బేబీ మెడకు పేగులు చుట్టుకున్నాయని, బేబీ అడ్డం తిరిగిందని, ఇలా ఎన్నో కారణాలు చెప్పి లోపాయికారిగా ముందస్తుగా ప్రయివేట్ ఆసుపత్రు లతో మాట్లాడుకుని రోగులను, గరవేతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, రోగులు, గరవేత్తులు చేసేదేమిలేక డాక్టర్లు చెప్పిందే వేదమని, భయభ్రాంతులకు గురై తప్పనిసరి పరిస్థితుల్లో వారు రెఫర్ చేసిన ఆసుపత్రికి పోయే పరిస్థితి ఏర్పడుతోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ మధ్యకాలంలోనే ఒకామెకు నెలలు కాకముందే సిజరింగ్ చేయాలని చెప్పగా,మహిళ ఒకే అన్నాక జిల్లా ఆఫీసర్ వచ్చి మరి విచారిచేసిన సందరరేలో ఇప్పుడే నెలలు నిండలేదని, అందుకు ఇంకా చాలా సమయం ఉందని, సహజం గా ప్రసవం కావాల్సిన మహిళకు మీరు ఎందుకు ఇంత ముందుగానే సిజరిన్ చేయడానికి కోరుకుంటున్నారు అని చెప్పగా, వాళ్లు మరికొన్ని రోజులు ఇంటి దగ్గర వేచిచూసి



ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే తర్వాత కర్నూల్ కి రిఫర్ చేయడం జరిగిందని, ఇలా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినటువంటి గరవేతులను అక్కడ ఉన్నటువంటి డాక్టర్ శిల్ప మరియు మిగతా డాక్టర్లు అందరి నిర్లక్ష్యం కారణంగా ఇలా చాలా జరుగుతున్నాయని, పేషెంట్లు ప్రాణాలు పోతున్నా ఉన్నతాధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తున్నదని, ఇప్పటికైనా ఆసుపత్రిలో జరుగుతున్న అరాచకాలపై విచారణ చేసి డాక్టర్ శిల్పపై చట్టపరమైన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలా జరగకుండా,మరో ప్రాణం బలవకుండా విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నామని, లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్తామని సందరరేగా వారు హెచ్చరించారు.

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంకు చందా

బనగానపల్లె జూన్ 19 పల్లె వెలుగు నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం ఆలయ అభివృద్ధి కొరకు హైదరాబాద్ వాస్తవ్యులు పిట్టల కిషోర్ కుమార్ %ఌ% లక్ష్మీ అన్నదానమునకు 10,116/- రూ చందాను మరియు వారి కుమారుడు పిట్టల రజనీష్ కుమార్ వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు 1,00,016/- రూ చందాను గురువారం డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి సమక్షం లో ఆలయ అర్చక వేదపండితులకు అందచేశారు.



## నందికొట్కూరు సబ్ ట్రెజరీ ఆఫీసర్ కు సన్మానం

**- శాలువ కప్పి సన్మానించిన ఉపాధ్యాయులు**



నందికొట్కూరు జూన్ 19( పల్లె వెలుగు ) ఎమ్మిగనూరు సబ్ ట్రెజరీ ఆఫీస్ నుంచి ఇటీవల సబ్ ట్రెజరీ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం .రాజును ఉపాధ్యాయులు సన్మానించారు. గురువారం పట్టణంలో ని స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయంలో వడ్డేమాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సైన్సు ఉపాధ్యాయుడు అల్లీ హుస్సేన్ మరియు ల్యాబ్ అసిస్టెంట్ రమేష్, నందికొట్కూరు కోట బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు డి .ఈశ్వరయ్య లు కలిసి పూలమాలవేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు అందరికీ అందుబాటులో ఉంటూ తమకు సహాయ సహకారాలు అందించాలని ఉపాధ్యాయులు ఆయనను కోరారు.

# ధన్నవాడలో జాతీయ

## కీటక జనిత వ్యాధుల నివారణ కార్యక్రమం

**దోమలు పుట్టకుండా కుట్టకుండా చేద్దాం**

మైలవరం పల్లె వెలుగు జూన్ 19 దోమలు పుట్టకుండా, కు ట్టకుండా చర్యలు తీసుకుందామని హెల్త్ అసిస్టెంట్ ( ఆరోగ్య కార్యకర్త కిరణ్ కుమార్ ) పిలుపునిచ్చారు. గురువారం నాడు మలేరియా వ్యతిరేక మాసో త్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సం దరరేగా హెల్త్ అసిస్టెంట్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్లాస్మోడియం పరాన్న జీవి గల ఆడనాఫిలిస్ దోమ కాటు ద్వారా మలేరియా ఒకరి నుంచి మరొకరికి వ్యాపి స్తుందని తెలియజేశారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా చేయడంలో ప్రజలు తమ సహకారం అందించాలనిఅయన కోరారు. ప్రజలు తమ వంతుగా ప్రతి శుక్రవారము డ్రైడే (పొడి దినం) స్వఛరేదంగా నిర్వహించాలని తెలియజేశారు. నీరు నిలవ ఉంచిన ప్లాస్టిక్ డ్రమ్ములు, నీటి తొట్టెల లో వారానికి ఒకసారి నీటిని తొలగించి, కొబ్బరి పీచుతో శుభ్రంగా రుద్ది కడిగి, 30 నిమి షాలు ఆరబెట్టడం ద్వారాదోమల వృద్ధిని అరికట్టవచ్చని దోమలు లేకుండా చేసుకోవాలని ఇంటింటికి తిరిగి లార్వా సర్వే చేశారు. మరియు ప్రజలు తమ ఇంటి ఆవరణలో పనికిరాని ప్లాస్టిక్ డబ్బాలు, సీసాలు, కొబ్బరి బోండాలు, కొబ్బరి చిప్పలు లేకుండా చేసుకోవాలి. తమ ఇంటి లోకి దోమలు దూరకుండా కిటికీలకు తలుపులకు జాలి బిగించుకో “వాలని దోమతెరలు వాడడం ద్వారా దోమ కాటు వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు వ్యాధుల వ్యాప్తిని నియంత్రించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు పాల్గొన్నారు.



# ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయండి

**శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయంలో ప్లీనరీ కరపత్రాల ఆవిష్కరణ..**

**కడప వేదిక గా ఆగష్టు 23,24 తేదీలలో ప్లీనరీ.**

**ప్రభుత్వ విద్య పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు...**

**కార్పొరేట్, ప్రయివేట్ విద్యకు వ్యతిరేఖంగా ప్రత్యేక ఉద్యమం....**

**ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్**



కడప పల్లె వెలుగు జూన్ 19 రెవల్యూషనరీ స్టూడెంట్ ఫోరమ్( ఆర్ ఎస్ ఎఫ్ ) రాష్ట్ర ప్లినరీ సమావేశాలు కడప వేదిక గా,ఆగష్టు 23,24తేదీలలో జరుగుతున్నాయని, జయప్రదం చేయాలనీ ఆర్ ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి ఎం ఓబులేసు యాదవ్ కోరారు.

గురువారం ఎస్కెయు లో ఆర్ఎస్ఎఫ్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలని ఏమాత్రం పాటించకుండా కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజులు, డొనేషన్ లు, అడ్మిషన్స్ ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్ అంటూ కొట్లాది రూపాయల వ్యాపారం శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలు చేస్తున్నాయని, విద్యార్థుల తల్లిదండ్రులకు ఫీజుల పేరుతో భారీ దోపిడీ చేస్తున్నాయానారు. దీనిపై ఆర్ ఎస్ ఎఫ్ పోరాటబాట పెట్టానుందన్నారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల కు, జూనియర్ కాలేజీ లు, పోలిటెక్నిక్, డిగ్రీ కాలేజీ లకు నిధులు కేటాయించాలని, ఖాళీగా వున్నా పోస్టులని భర్తీ చేయాలనీ, సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కటించాలని, ప్రధానంగా యూనివర్సిటీ లల్లో అధ్యాపక పోస్టులను భర్తీ చేసి వర్సిటీ లల్లో పరిశోధనలను పెంచే విధంగా రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీ లకు నిధులు కేటాయించాలి ఆర్ఎస్ఎఫ్ డిమాండ్ చేస్తుందన్నారు... రాష్ట్రంలోని ప్రభుత్వ విద్య పరిరక్షణ ధ్యేయంగా ఆర్ఎస్ఎఫ్ కీలకంగా ఉద్యమించేందుకు ఆగష్టు 23,24 వ తేదీలో జరగబోయే రాష్ట్ర ప్లీనరీ సమావేశాలలో కార్యక్రమాల సమీక్షించుకొని భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దళిత మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కైపు రామాంజనేయులు, రాష్ట్ర అధ్యక్షులు మండ్ల రమేష్, నాయకులు మంద విజయ్, బంగారు తిరుపత్తయ్య, కే. ఓబులేసు, ఆర్ఎస్ఎఫ్ ఎస్ కే యు నాయకులు శివ, వీర, సురేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# నల్లమల లోగిళ్లలో యోగ ఆసనాలు

**యోగ వల్ల విద్యార్థులకు జ్ఞాపకశక్తి**




సిరివెళ్ల( పల్లె వెలుగు సిరివెళ్ల మండల పరిధిలోని నల్లమల అడవిలో గల పచ్చర్ల గ్రామంలో జిల్లా మరియు మండల గ్రామ స్థాయి అధికారులు విద్యార్థినీ విద్యార్థులు యోగ ఆసనాలు ఈ సందరరేగా పలువురు యోగా మాస్టర్లు మాట్లాడుతూ బాల బాలికలకు యోగ ఆసనాలు అవలంబించడం వల్ల జ్ఞాపకశక్తి వృద్ధి చెంది మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యతోపాటు ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలన్నారు. నేటి ఆధునిక యుగంలో విద్యలో పోటీ తత్వం పెరిగి విద్యార్థులలో ఒత్తిడి పెరుగుతుందన్నారు. యోగ సాధన వలన మానసిక ఒత్తిడి తగ్గడంతోపాటు జ్ఞాపక శక్తి పెరుగుతుందన్నారు. విద్యార్థులు చదివిన పాఠ్యాంశాలు బాగా గుర్తుండి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధిస్తారన్నారు. యోగ సాధన వలన కండరాలు బలోపేతం అవడం, రక్తపోటు నియంత్రణ, గుండె ఆరోగ్యం మెరుగుపరచడం, నియంత్రిత శ్వాస వ్యాయామాలు ద్వారా ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుందన్నారు. మునులు, ఎళీలీషులు అందించిన యోగ పై ప్రతి ఒక్కరు ఆసక్తిని పెంచుకొని, యోగ సాధన చేయడం అలవర్చుకోవాలన్నారు. జిల్లాస్థాయి అధికారులతో పాటు ఎంపీడీవో సి. శివ మల్లేశ్వరప్ప, తాసిల్దార్ విజయ శ్రీ, డిప్యూటీ తాసిల్దార్ కిషోర్ కుమార్, ఆర్ ఐ రాఘవేంద్ర కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ త్రిలింగేశ్వర రెడ్డి, ఏపీవో రామసుబ్బయ్య, వెలుగు ఏపీఎం రాజశేఖర్రెడ్డి, గృహ నిర్మాణ శాఖ ఏఈ భాష ఇతర మండల గ్రామస్థాయి స్థాయి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించని . జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పై చర్యలు తీసుకోవాలని

**స్కూల్ ఆవరణంలో పుస్తకాలు యూనిఫాం అమ్మకాలను అరికట్టాలని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో మైదుకూరు ఎంఈఓ పద్మాలత గారికి వినతి పత్రం అందజేత**

మైదుకూరు పల్లె వెలుగు జూన్ 19 మైదుకూరు పట్టణంలోని బద్వేల్ రోడ్డు నందు గల ఎస్టి జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అక్కడ పాఠశాల ఆవరణ నందు ఒక స్టాక్ మార్కెట్ ఏర్పాటు చేసి పుస్తకాలు యూనిఫామ్ బెల్టు వివిధ సామాగ్రిని విద్యార్థుల తల్లిదండ్రులకు అమ్మడం జరుగుతోంది విద్యను వ్యాపార సంస్థగా మార్చిన స్కూల్ పైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి యువజన సంఘాలుగా టిఆర్ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయరాజ్, పి ఎస్ వై ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఓబులేష్ కత్తి, ఎండిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ లు సందరరేగా ఎంఈఓ 2 అధిక ఫీజులు రాబడుతున్న పాఠశాలలపై కనీస సదుపాయాలు పాటించని పాఠశాలలపై వెంటిలేషన్ లేని నోటీస్ బోర్డ్ నందు ఫీజుల స్ట్రక్చర్ను ఏర్పాటు చేయని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఒకటవ తరగతికి పాఠ్యపుస్తకాలకు 7000 రూపాయలు నుండి పదివేల రూపాయల వరకు రాబట్టడం జరుగుతోంది అడ్మిషన్లకు డొనేషన్ల రూపంలో అడ్మిషన్ ఫీజు రావటం జరుగుతోంది అలాగే రాష్ట్ర సిలబస్కు బదులు సెంట్రల్ సిబిఎస్ సిలబస్ను కారికులము చెబుతున్నామని విద్యార్థుల తల్లిదండ్రు లను మోసలకు గురిచేస్తూ వీటన్నిటిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజుల ఒత్తిడికి గురి చేయకుండా చూడాలని విద్య హక్కు చట్టం జీవో నెంబర్ 1, 42,21 లను ఇంప్లిమెంట్ చేయాలని ఈ సందరరేగా మండలవిద్యాశాఖ అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన నాయకులు బయన్న,ప్రవీణ్,కన్నా,చంద్ర, ఎంఈఓ గారు తదితరులు పాల్గొన్నారు



# ఆర్డిటి సేవలను ను కొనసాగించాలి,,

## ఆర్డిటి సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధించాలి

గురువారం ఆర్డిటి సంస్థ చేస్తున్న సేవలను కొనసాగించాలని ఈరోజు వాల్మీకి సర్కిల్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా చేసి జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు కి వినతి పత్రం అందజేశారు,ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ,నాయకులు,ఏఐఎస్ఎఫ్,నాయకులు, సంపూర? మద్దతు తెలియజేసి శాంతి యుత్త ర్యాలీలో పాల్గొన్నారు ఈ కార్యక్రమం ఉద్దేశించి ప్రకాష్ నరసింహులు,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్.ఈరేష్, , మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అభ్యున్నత సాధించాలని ఉద్దేశంతో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ %=ఌ% సంస్థ డాక్టర్ విన్సెంట్ ఫెర్రర్ ఒక లక్ష్యంతో ఏర్పాటు చేశారు ఆర్డిటి సంస్థ ద్వారా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ,సామాజిక వర్గాల ప్రజలకు,విద్యార్థులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు, ఎనలేని సేవలు అందిస్తున్నటు వంటి ఏకైక సంస్థ ఆర్డిటి సంస్థ అన్నారు దాదాపు మంత్రాలయం నియోజకవర్గం లో 556 ఇల్లు నిర్మించారని అలాగే నాణ్యమైన విద్య వైద్యం ప్రతి విద్యార్థికి అందాలని 26 పాఠశాలలకు అడిషనల్ రూమ్స్ ఏర్పాటు చేశారని అన్నారు అంతే కాకుండా కళాశాలలకు పాఠశాలలకు ఆర్ఓ మిషనరీ డ్రింకింగ్ వాటర్ సప్లై ఏర్పాటు చేశారని అలాగే ఆర్డిటి సెట్ ద్వారా 26 మంది విద్యార్థులకు అన్ని విధాలుగా ఫీజులు చెల్లిస్తోందన్నారు వారిలో ముగ్గురు విద్యార్థులు %ఎఎఎం%,చదువుతున్నారని తెలిపారు త్రాగునీరు లేని గ్రామాల ప్రజలకు ప్రాజెక్టుల ద్వారా స్వఛరేదంగా పైప్ లైన్ ద్వారా ప్రజాలకు త్రాగునీరు అందించిన ఘనత ఆర్డిటి సంస్థదని అన్నారు అలాంటి స్వఛరేద సంస్థకు వస్తున్నటువంటి నిధులను కేంద్ర ప్రభుత్వం నిలిపివేయడం బాధాకరమని అన్నారు వెంటనే ఆర్డిటి సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేసి యధావిధి నిధులు వచ్చేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ఆర్డిటి సమస్త యొక్క సేవలను కొనసాగించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కోసిగి మండలం వివిధ 26 గ్రామాల ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు



- దేశం గర్వించే నాయకుడు రాహులు గాంధీ
- దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం రాహుల్ గాంధీ గారి కుటుంబం
- రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందరరేగా ములుగు గట్టమ్మ వద్ద కార్యకర్తలతో కలిసి పూజలు నిర్వహించిన మంత్రి సీతక్క - పూజల అనంతరం పెద్ద ఎత్తున గట్టమ్మ అమ్మవారి దగ్గర నుండి ఇంచెర్ల వరకు సాగిన బైక్ ర్యాలీ
- ఇంచెర్ల ఎంఆర్ గార్డెన్ రాహులు గాంధీ పుట్టిన రోజు సందరరేగా కార్యకర్తల మధ్య లో కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు



## సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క.

ములుగు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు జూన్ 19: శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు భావి భారత ప్రధాని ప్రస్తుత ఎంపి శ్రీ రాహుల్ గాంధీ గారు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క హాజరైనారు

ముందుగా ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ తల్లి దేవాలయం లో ప్రత్యేకం పూజలు నిర్వహించి అనంతరం సుమారు 3 వేల బైక్ లతో ర్యాలీ గా ఇంచర్ల ఎం ఆర్ గార్డెన్ వరకు చేరుకోవడం జరిగింది అనంతరం కార్యకర్తలు నడుమ రాహులు గాంధీ పుట్టిన రోజు సందరరేగా కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క ఈ సందరరేగా మాట్లాడుతూ దేశం కోసం ప్రాణం ఇచ్చిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం అని భారత దేశ ప్రజలను ఏకం చెయ్యడం కోసం భారత్ జోడో యాత్ర రాహులు గాంధీ పాదయాత్ర చెయ్యడం జరిగిందని మంత్రి





సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సూర్య రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేన రెడ్డి సోషల్ మీడియా ఇంచార్జి సామ రామ్మోహన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి రాష్ట్ర ఇంచార్జి యూత్ కాంగ్రెస్ జలీల్ నేత కైలాష్ నేత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లాడి రాం రెడ్డి తో పాటు యువజన కాంగ్రెస్ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ములుగు జిల్లా కేంద్రంలో ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

## రాహుల్ గాంధీ జన్మదినోత్సవం సందరరేగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ములుగు మండల మహిళా అధ్యక్షురాలు- గుంటోజు.పావని

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూన్ 19 ములుగు జిల్లా కేంద్రం. ఈరోజు తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ–శిశు సంక్షేమశాఖ మంత్రివర్యులు–(శ్రీమతి.ధనసరి.అనసూయ(సీతక్క) ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షులు–పైడాకుల.అశోక్ జిల్లా మహిళాఅధ్యక్షురాలు–రేగ.కల్యాణి సూచనలమేరకు,,,ములుగు జిల్లా కేంద్రంలో బావిభారత ప్రధాని, ఏఐసిసి అగ్రనేత,ప్రధాన ప్రతిపక్షనేత–శ్రీ రాహుల్ గాంధీ జన్మదినోత్సవం సందరరేగా మహిళా కాంగ్రెస్ ములుగు మండల అధ్యక్షురాలు–గుంటోజు.పావని ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,అంగరంగ వైభవంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా,,జిల్లా నాయకులు,యూత్ నాయకులు,పట్టణ నాయకులు,ములుగు పట్టణ అధ్యక్షురాలు పిట్టల రాధిక పట్టణ ఉపాధ్యక్షురాలు సయ్యద్ ఆసియా పట్టణ కార్యదర్శి అల్లూరి సంధ్య పట్టణ అధికార ప్రతినిధి కొయ్యడ లక్ష్మి పట్టణ కోశాధికారి గుగులోతు జ్యోతి,జయ,ప్రవంతి,ఎం.డి.మున్ని మరియు తదితర నాయకులు, నాయకురాళ్లు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తమ కుటుంబానికి న్యాయం చేయాలి..



బాధితురాలు కమతం విజయలక్ష్మి ఆవేదన

ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 19 పల్లె వెలుగు తమ ఆస్తుల వివాదంలో తమను , తమ కుటుంబీకులను ఎంతో ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రత్యర్థుల బారి నుండి తమను కాపాడి న్యాయం చేయాలని కడప జిల్లా ప్రొద్దుటూరు కు చెందిన కమతం సుబ్బారెడ్డి సతీమణి కమతం విజయలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆళ్లగడ్డలో మీడియా సమావేశంలో బాధితురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ తమ తల్లిదండ్రులైన సారెడ్డి చిన్ననాగిరెడ్డి,సారెడ్డి చంద్రావతి లకు మేము ముగ్గురం సంతానం అని పేర్కొన్నారు. మగ పిల్లలు సారెడ్డి నాగేశ్వరరెడ్డి, సారెడ్డి చెన్న కేశవరెడ్డి, మరియు నేను సంతానం అని మా అందరికీ వివాహాలు కూడా అయ్యాయన్నారు. మాకు వరుసకు అబ్బ అయిన వేంపల్లి మోపూరు సుబ్బారెడ్డి ఉరఫ్ వి. సుబ్బారెడ్డికి సంతానం లేనందున మా తండ్రి అయిన సారెడ్డి నాగిరెడ్డి ఆయనను పోషించిన కారణంగా, మా అబ్బ తనకున్న యావదాస్తిని ఆయన తదనంతరం మా తండ్రి అనుభవించుకోనే విధంగా ఒక వీలునామాను 1989 సం..లో వ్రాయడం జరిగిందన్నారు. మా అబ్బ 1990 సం..లో మరణించగా, ఆ ఆస్తి వీలునామా ప్రకారం మా తండ్రి అనుభవములో ఉండేదన్నారు.మా తండ్రి కూడా 1993 సం..లో మరణించగా అప్పటినుండి మా అబ్బ వ్రాసిన వీలునామా ప్రకారం మా తండ్రి సంతానమైన సారెడ్డి నాగేశ్వరెడ్డి,సారెడ్డి చెన్న కేశవరెడ్డి మరియు కమతం విజయలక్ష్మి అను మా ముగ్గురి అనుభవములో ఉన్నదని తెలిపారు. ఈ వీలునామా ప్రకారం మాకు ఒక్కొక్కరికి 1/3 వంతు అనగా 30.33 సెంట్లు ప్రకారం భాగ పరిష్కారం కూడా చేసుకోవడం జరిగిందన్నారు. అందులో నా వాటాకు వచ్చిన 30.33 సెంట్ల స్థలంలో తమ మొదటి కుమార్తె కమతం ప్రేమ కు మొదటగా రెండు సెంట్లు స్థలమును 09.09.2020 వ తేదీన %ణశీ%. 5607/2020 మేరకు కడప రిజిస్టర్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వడం జరిగిందన్నారు. ఆ తరువాత మరల ఇంకా ఆరు సెంట్లు స్థలమును ఆమెకే రిజిస్ట్రేషన్ జరుపుటకు ప్రొద్దుటూరు రిజిస్టర్ ఆఫీసుకు వెళ్లగా అక్కడ ప్రొద్దుటూరుకు చెందిన మా అబ్బ వేంపల్లి మోపూరు సుబ్బారెడ్డి ఉరఫ్ వి. సుబ్బారెడ్డి కి బంధువు అయిన సర్వోత్తమరెడ్డి అబ్జెక్షన్ చేయగా ఆ సమయంలో రిజిస్ట్రేషన్ నిలిచిపోయిందని బాధితురాలు విజయలక్ష్మి తెలిపారు. అనంతరం ఈ విషయంలో మేము రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించగా జరిగినది. కోర్టు వారు 13658/2021 మేరకు, గౌరవ హైకోర్టు వారు సర్వహక్కులు తమకే చెందుతాయని 16.03.2023 వ తేదీన ఆర్డర్ ఇవ్వగా, తర్వాత 6 సెంట్లు స్థలమును 28.03.2023 వ తేదీన ప్రొద్దుటూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు మా పెద్ద కూతురు కమతం ప్రేమ పేర%ఞ ణశీ, ఛీ%. 4060/2023 మేరకు రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందన్నారు. ఆ తరువాత సర్వోత్తమ రెడ్డి మరియు వారి వారసులు కొందరు మాపైన మా రిట్ పైన అప్పీల్ కు వెళ్ళగా, గౌరవ %ాణ% హైకోర్టు రిట్ అప్పీల్ %ఛీశీ%. 368/2023 మేరకు 14.08.2023 వ తేదీన స్టే ఆర్డర్ ఇవ్వడం జరిగిందని అన్నారు. స్టే ఆర్డర్ హైకోర్టు నందు పెండింగ్ లో ఉండగా, ప్రొద్దుటూరు సబ్ రిజిస్ట్రార్ అయిన రామలక్ష్మమ్మ, ఆళ్లగడ్డ సబ్ రిజిస్ట్రార్ సత్తార్ మరియు నంద్యాల జిల్లా రిజిస్ట్రార్ అయిన చెన్నకేశవరెడ్డి లు హైకోర్టు ఉత్తర్వులు ఉల్లంఘించి సర్వోత్తమ రెడ్డి, హరికృష్ణ?రెడ్డి, రాజేశ్వరి %జె/ా% హరికృష్ణ? రెడ్డి,రత్నాలు %జె/శీ% సర్వోత్తమ రెడ్డి, సుధారాణి %ఞ/శీ% సర్వోత్తమ రెడ్డి లతో కుమ్మక్కై మా స్థలాన్ని కాజేయాలని, అంతా కలిసి ఫోర్జరీ సంతకాలతో నకిలీ పత్రాలు సృష్టించి, నకిలీ ఆధారాలను చూపించి, ఆళ్లగడ్డ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయములో అధికారులను తప్పుదారి పట్టించి మా అబ్బ బంధువు అయిన సర్వోత్తమ రెడ్డి తన భార్యా పిల్లలకు రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం సదరు 91 సెంట్ల స్థలాన్ని సర్వోత్తంమ రెడ్డి మరియు వారి బంధువులు కబ్జాచేసి, సదరు స్థలం లో అక్రమంగా ప్రవేశించి, తాత్కాలిక రేకుల షెడ్డువేయుచుండగా, మేము అడ్డుపోగా మమ్ములను చంపుతామని బెదిరించినట్లు బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు సుప్రీంకోర్టులకు వెళ్లిన తమకు న్యాయం జరగకపోతే తమకు ఎవరు న్యాయం చేస్తారంటూ బాధితురాలు విజయలక్ష్మి ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఈ విషయంలో వెంటనే జోక్యం చేసుకొని తమ కుటుంబానికి న్యాయం చేయాలని బాధితురాలు మతం విజయలక్ష్మి మీడియా ముఖంగా విజ్ఞప్తి చేశారు.

# ఇన్నర్ విల్ ఆధ్వర్యంలో యోగా గురువులకు సన్మానం

జూన్ 19పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలోని రోటరీ భవన్లో గురువారం సాయంత్రం ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగా గురువులను ఘనంగా సత్కరించారు. ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ ఉషారాణి ఆధ్వర్యంలో ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు యోగాసనాలను వేశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ ఉషారాణి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యోగా యొక్క ప్రాముఖ్యతను అందరికీ తెలియజేసి ఆరోగ్య భారతావనిని ఏర్పాటు చేసేందుకు యోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా తాము కూడా ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ వద్ద ఈ రోజు యోగాలో శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. తమ ఆహ్వానాన్ని మన్నించి ఈ కార్యక్రమానికి విచ్చేసిన యోగా గురువులు వెంకటాద్రి, చలు చలమల రామకృష్ణ? లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారిని శాలువా వాళ్ళు పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ సభ్యులు గాయత్రీ దేవి, విజయ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు పల్లె వెలుగు జూన్ 19 ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసి ఆసుపత్రిలోని సౌకర్యాలను,శానిటేషన్ సౌకర్యాలు,వార్డుల యందు పర్యటించి అందిస్తున్న చికిత్సను రోగులను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ,జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి ,ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన చికిత్స అందించాలని,రోగులకు అందించే ఆహారంలో నాణ్యత పాటించాలని,ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ఎవరైన అసభ్యకరంగా ప్రవర్తించిన,రోగుల దగ్గర డబ్బులు డిమాండ్ చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ శ్రీ వాణి ,ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

## టిడిపి గోనెగండ్ల గ్రామ కమిటీ ఎన్నిక,



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 19 తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలో కుర్ని కళ్యాణ మండపం నందు గోనెగండ్ల గ్రామ కమిటీ గురువారం ఎన్నిక నిర్వహించారు. గోనెగండ్ల గ్రామ టిడిపి అధ్యక్షులుగా హోటల్ రహంతుల్లాను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కలిసికట్టుగా పనిచేయాలని పార్టీని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.అనంతరం గోనెగండ్ల గ్రామానికి తెదేపా గ్రామ అధ్యక్షులుగా ఎన్నికైన హోటల్ రహంతుల్లా మాట్లాడుతూ గ్రామ తెదేపా కమిటీ ఎంపికలో తనను ఎంపిక చేసినందుకు ఎమ్మెల్యే బీవీ కి,గ్రామంలో పార్టీ నేతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.నాకు అప్పచెప్పిన బాధ్యతను పార్టీలో అందరిని కలుపుకొని,సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్,ఎమ్మెల్యే బీవీ ఆశయాలను గ్రామంలో తెదేపా నాయకులతో కలిసి ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని వారు తెలిపారు.

## డయల్ యువర్ ఆర్టీసీ డిఎం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

## వరంగల్ 2 డిపో డి.యం శ్రీమతి వి. జ్యోత్స్న



.ములుగు జూన్ 19( పల్లె వెలుగు ములుగు జిల్లా పరిధిలో శుక్రవారం (నేడు)ఉరిగే డయల్ యువర్ డి.యం. టి జి ఆర్ టి సి డయల్ యువర్ ఆర్టీసీ కార్యక్రమం నేడే దిగ్విజయం చేయాలని వరంగల్ 2 డిపో ఆర్టీసీ డిఎం శ్రీమతి వి. జ్యోత్స్న కోరారు మధ్యాహ్నం 12:00 గంటల నుండి 01:00 గంట వరకు టి జి ఆర్ టి సి వరంగల్ 2 డిపో నందు డయల్ యువర్ ఆర్. టి. సి. డి.యం. కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని .ములుగు జిల్లా పరిధిలో ని ప్రయాణికులు 99592 26048 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యల ను టి జి ఆర్ టి సి, వరంగల్ 2 డిపో డీఎం కు సలహాలు సూచనలు సమస్యలను తెలియజేయవచ్చును. కావున ఈ అవకాశం సద్వినియోగం చేసుకొనగలరని డిపో మేనేజర్ .శ్రీమతి వి. జ్యోత్స్న తెలియజేశారు

## మస్కట్‌లో చిక్కుకుపోయిన మహిళ సురక్షితంగా సొంత ఊరికి

## డి ఎస్ పి కె ప్రమోద్

## శక్తి టీం ద్వారా మహిళలకు మరింత భద్రత: డీఎస్పీకే ప్రమోద్

ఆళ్లగడ్డ ప్రతినిధిజూన్ 19, పల్లె వెలుగు మస్కట్‌లో వున్న చాగలమర్రి గ్రామానికి చెందిన హుసేనమ్మ ఆమె బాధలలో బతకలేని స్థితిలో వున్నట్లు, ఆమెను కాపాడాలని సెల్ఫీవీడియో ద్వారా తెలుసుకున్న జిల్లా ఎస్పీ ఆళ్లగడ్డ పోలీసులను అలర్ట్ చేసి ఆమె సిరక్షితం గా సొంత ఊరికి చేరుటకు జిల్లా ఎస్పీ చొరవ చూపారని ఆళ్లగడ్డ డిఎస్పీ కె ప్రమోద్ తెలిపారు. గురువారం స్థానిక తమ కార్యాలయం లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం మస్కట్ లో వున్నా హుస్సేనమ్మ జిల్లా ఎస్ పి అదిరాజ్ సింగ్ కి తీవ్రమైన మనస్తపం తో బతకలేని స్థితిలో వున్నా ఆమెను కాపాడాలని ఒక సెల్ఫీవీడియోను ఎస్పీ కీ పంపడం జరిగిందనారు. ఆ వీడియో చూసి స్పందించిన ఎస్ పి ఆమె వివరాలకోసం ఆళ్లగడ్డ పోలీసులకు ఆదేశాలు యిచ్చారని, సమాచారం అందిన 48 గంటల్లోనే ఆమెను గుర్తించి సంబంధిత ఏజెంట్ ద్వారా తిరుగు ప్రయాణం ఏర్పాట్లు చేసి సురక్షితంగా సొంతఊరు కి చేర్చడం జరిగిందని అన్నారు. ఈ ఘటనపై నంద్యాల ఎస్పీ అధిరాజ్ సింగ్ రానా మార్గనిర్దేశంలో ఆళ్లగడ్డ పోలీసులు చూపిన చక్కటి నిర్వహణ మహిళల రక్షణ పట్ల నంద్యాల జిల్లా పోలీసుల కమిట్మెంట్ స్పష్టంగా చాటుతోందని ఆయన తెలిపారు. అలాగే మహిళల భద్రత కోసం నంద్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక దృష్టి పెట్టామని శక్తి టీం ఏర్పాటు చేశామని కాలేజ్, స్కూలు సమయాలలో యూజ్ టీజింగ్ జరగకుండా ప్రత్యేక నిఘా ఉంటుందని, స్కూల్ కాలేజ్‌ల్లో గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సెల్ఫీడిఫెన్స్ ఏర్పాటు చేసినట్లు ప్రత్యేకమైన యాప్ ఉంటుందని. ఈ యాప్ ద్వారా మహిళలకు మరింత భద్రత ఉంటుందని, ఈ యాప్ లో పోలీస్ స్టేషన్ పోలీస్ స్టేషన్ పేర్లు తదితరు వివరాలు అందులో పొందుపరిచి ఉంటాయన్నారు రాబోయే రోజుల్లో అన్ని స్కూలు అన్నీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవేర్నెస్ చేస్తామన్నారు. ఈ ఆళ్లగడ్డ రూరల్ సిఐ మురళీధర్ రెడ్డి, చాగలమర్రి ఎస్సై సురేష్ పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com